
ఆంధ్రపత్రిక
ANDHRA PATRIKA
ILLUSTRATED WEEKLY


చూడండి!
సన్‌లైట్
సగంబిళ్ల మాత్రమే
ఈ బట్టలన్నిటిని ఉతికింది!
అట్లు చేసినట్టేది దాని అధికమైన మరగ!
SUNLIGHT SOAP
సన్‌లైట్
సబ్బు
బట్టలను తెల్లగాను, కాంతివంతముగాను ఉతుకును
S 242-X52 TL
భారతదేశంలో
తయారుచేయబడినది



నీలాటిరేవు

చిత్రకారుడు : జె. శశిభూషణ్.

సంవత్సర చందా
రు. 12-0-0
విడిపత్రిక 4 అ.

ఆంధ్రపత్రిక


సచిత్రవారపత్రిక

Founder : K. NAGESWARA RAO

సంపుటము 51
సంచిక 12
21-11-56


దుర్ముఖ కార్తీక బహుళ చతుర్థీ బుధవారం

★ విషయానుక్రమణిక ★



ఆంధ్రప్రదేశ్ ప్రారంభోత్సవం చేయడానికి ప్రధాని నెహ్రూ హైదరాబాదు వచ్చినప్పుడు
హైదరాబాదు, సికిందరాబాదు కార్పొరేషన్లు ఏర్పాటుచేసిన విందులో శ్రీ నెహ్రూ.

★ హిట్లర్లున్నారు జాగ్రత! ★



పదవీభ్రష్టుడై ప్రస్తుతం
ఖైదీగావున్న హంగరీ ప్రధాని
ఇమ్రీ నాజ్

ఇటీవల జరిగిన అంతర్జాతీయ సంఘటనలను తలుచుకుంటే, 1939 నాటి పరిస్థితులు జ్ఞప్తికి వస్తున్నవి. ప్రపంచానికి మరో మహా సంగ్రామ ప్రమాదం సన్నిహితమైందనే భావించవలసి వస్తున్నది. చిన్న రాజ్యాల పైకి పెద్ద రాజ్యాలు ఏదో ఒక సాకుతో ఒంటికాలిమీద లేవడం జరుగుతున్నది. అపార సైనిక సంపదగల పెద్ద రాజ్యాల సరసన వుండడమే వీటికి మహోపద్రవంగా పరిణమిస్తున్నది.

నేటి ప్రపంచంలో ఎవరు దొంగలో, ఎవరు దొరలో చెప్పడం అతి కష్టసాధ్యమయిన పనిగా తయారయింది. సొంత సమస్యలు కొంతవరకూ అందరూ శ్రీరంగనీతులు చెప్పేవారే. శాంతి స్థాపించాలనే ధర్మపన్నాలు చదివేవారే. స్వీయ విషయాలు వచ్చేసరికి హిట్లర్ ముసోలినీలను తలదన్నినట్లుగా వ్యవహరిస్తున్నారు. అందుచేత 'దొంగలున్నారు జాగ్రత!' అని చెప్పి వెళ్లే, "సమితిలోనే హిట్లర్లున్నారు జాగ్రత" అని ఎవరో వారు హెచ్చరిక చేసుకోవలసి వస్తున్నది.

ఈజిప్టుపై ఇజ్రేల్ సేనలు ప్రారంభించిన దండయాత్రను సాకుగా తీసుకొని బ్రిటన్, ఫ్రాన్సులు సాగించిన ఆకస్మిక దురాగతానికీ, హంగరీలో ప్రజా విప్లవాన్ని అణచివేయడంలో సోవియట్ రష్యా హఠాత్తుగా సాగించిన సైనిక బలప్రయోగానికీ ఈ విధముగా కాకపోతే, మరేవిధంగా సంజాయిషీ చెప్పగలము?

గత మహా సంగ్రామంలో నాజీ నియంతను ఓడించడానికి తన సర్వబల సంపదనూ సమీకరించిన ప్రభుత్వం సూయజ్ సమస్య



ఇటీవలి సంక్షోభంలో
హతుడైన పార్టీ కార్యదర్శి
ఎర్నో గిరో

ఉత్పన్నమయేసరికి, తాము చేస్తున్న పనిని సమస్త సభ్యతా ప్రపంచం ఖండిస్తుందని తెలిసి కూడా ఈజిప్టుపై మెరుపు యుద్ధానికి తలపడడం విపరీతం కాదా? పంచశీల పవిత్రాదర్శాలకు కట్టుబడి వ్యవహరిస్తామనీ, వివిధ దేశాలతోనూ తమకు కావలసింది శాంతి స్నేహాలేననీ, ఇతర రాజ్యాల అంతరంగిక వ్యవహారాలలో ప్రమేయం పెట్టుకోబోమనీ ప్రకటిస్తున్న సోవియెట్ రష్యా హంగరీలో ప్రజ్వలించిన స్వాతంత్ర్య విప్లవాన్ని తమ సైనిక విమానబలాల ప్రయోగం ద్వారా అణచివేసి బీభత్స కాండ కొనసాగించడం దారుణకృత్యం కాదా?

ఈజిప్టులోని బ్రిటిష్, ఫ్రెంచి, ఇజ్రేలీ సేనలు తక్షణమే వైదొలగాలని ఒకవైపు వాదిస్తూనే, రష్యా హంగరీమీద తన సైనిక బలం ప్రయోగించి కార్యం సాధించడానికి వెనుకాడలేదు. బ్రిటను ఫ్రాన్సుల వైఖరికీ, రష్యా వైఖరికీ వ్యత్యాసం లేదనే స్పష్టపడుతున్నది.

హంగరీలో చెలరేగిన విప్లవాన్ని విద్రోహచర్యగా వర్ణించి, ప్రధాని ఇమ్రీ నాజ్ ను, అతడి అనుచరులనూ నిర్బంధించి, రక్తపుటేరులు ప్రవహింపజేయడంద్వారా అణచివేసినంత మాత్రాన అక్కడ ప్రారంభమైన జాతీయ అశాంతి సమసిపోదు. స్వాతంత్ర్య భావాలు ఒకసారి విజృంభించినవంటే, వాటిని శాశ్వతంగా అరికట్టడంగాని, అణచివేయడంగాని ఎవరికీ శక్యం కాదు. ఇది చారిత్రిక సత్యం. బ్రిటన్‌కు అనుభవవేద్యమైనట్లు ఇది రష్యాకుకూడా త్వరలో అయితీరుతుంది.




కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి
హంగరీ కొత్త ప్రధాని
జానోస్ కదర్

★ హిట్లర్లున్నారు జాగ్రత! ★

హంగరీసమస్య చర్చకురాకుండా చేయాలని మొదట రష్యా భద్రతా మండలిలో ప్రయత్నించిందిగాని, ప్రయోజనం లేకపోయింది అక్కడినుంచి రష్యా తనసేనలను తక్షణమే ఉపసంహరించాలని ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశం ఆదేశించింది ఇంతేగాక, ప్రత్యేక పరిశీలక బృందాన్ని ఒకదాన్ని హంగరీ ప్రస్తుత పరిస్థితుల పరిశీలనకు పంపాలనికూడా నిర్ణయించింది మొన్న నవంబరు 9వ తేదీన జరిగిన సర్వసభ్య సమావేశంలో, ఐక్యరాజ్యసమితియాజమాన్యాన హంగరీలో స్వేచ్ఛగా ఎన్నికలు జరిపే అవకాశాన్ని కలిగించాలని తీర్మానించింది ఇటలీ ప్రతిపాదించిన ఈ తీర్మానాన్ని క్యూబా, ఐరెండు, పెరూ పాకిస్తాన్ మొదలైన 48 రాజ్యాలు బలపరచగా, కమ్యూనిస్టు రాజ్యాలతో పాటు భారతదేశం ప్రతిఘటించింది సమితి ఉన్నత లక్ష్యాలపట్ల భక్తి ప్రపత్తులు కలిగి వ్యవహరించాలనీ, దాని నిర్ణయాలను ధిక్కరించకూడదనీ ఆదేశించడం సబబనిపించుతుంటుందిగాని, స్వాతంత్ర్య ప్రతిపత్తిని అనుభవించే ఏదేశాన్నైనా సమితి యాజమాన్యాన ఎన్నికలు జరిపించుకోవాలని ఆదేశించడం భావ్యమనిపించుకోదు ఇతరదేశాల మెప్పుకోసం పాకిస్తాన్ తీర్మానాన్ని బలపరిచిందేగాని, తమకే అలాంటి తీర్మానాన్ని వర్తింపజేస్తే అందుకు పాకిస్తానీలు ఇష్టపడతారా! అందుచేత ఈ తీర్మానాచరణను సమితి ఏవిధంగా సాధిస్తుందో ముందు ముందుగాని స్పష్టపడదు

మిగతా విషయాలమాట ఎలా వున్నప్పటికీ, సోవియట్ రష్యా సమితి ఆదేశాన్ని పాటించి హంగరీనుంచి తక్షణమే తనసేనలను ఉపసంహరించవలసివుంటుంది. అలా ఉపసంహరించనిపక్షంలో ప్రపంచ పరిస్థితులు తిరిగి ఏక్షణంలోనైనా విషమించవచ్చు.

ఏవిధంగా చూసినప్పటికీ, ఒకదేశంలో మరొకదేశపు సైనికబలాలు వుండడానికి వీల్లేదు. వాటి ఉనికిని సహించే ఏప్రభుత్వమూ స్వతంత్ర ప్రతిపత్తికలిగిన ప్రభుత్వమనిపించుకోదు. అందుచేత, రష్యా సాధ్యమైనంత త్వరలో హంగరీనుంచి తనసైనిక బలాలను ఉపసంహరించి, ప్రపంచ శాంతికి దోహదం చేయవలసి వుంటుంది లేనిపక్షంలో పంచశీల విషయమై రష్యాచెప్పే మాటలు, నీటితో కట్టే మూటలలాంటివే అవుతవి ★



ఆదిలాబాదు జిల్లాలో గోదావరినదిపై కడేంవద్ద నిర్మిస్తున్న

ప్రాజెక్టు.

* శాంతి దేవత కన్నీరు *

"అది కూడని పని"

"అని నువ్వా చెప్పేది" అంది ఇంకో పులి

"కాయ్ కాయ్" అంది మరోటి తన ప్రతిబింబాన్ని చూచి

"—అని నేను కాదు, జంతు సంతు అంతా అంటోంది"

"అందుకని ?—"

"నేనూ అంటాను మనం అందాము"

"అంటే—?"

"కంట్రకం పడకుండా, పని గడుపుకో వచ్చు"

"ఆ రోజులు పోయాయి" అంది మరోటి

"ఐతే విను నీకూ నాకూ పోట్లాట ఎందుకు? తప్పించుకున్న ఆ ఎద్దుని తీసుకురా దాని మెడ నా నోట్లోనూ, నా కోరలు దాని మెడలోనూ ఉండేటట్లు ఒప్పందం కుదుర్చు అదీ పారిపోలేదు నేనూ పోను అలా చేస్తే సబబుగా ఉంటుంది కావాలంటే నేను కరవనని హామీ ఇస్తాను"

"అచ్చుమనుషుల ఉపన్యాసాలలో ఎంగిలిపీచు ముక్కలలా ఉన్నాయనీ మాటలు ఎవరూ నమ్మరు ఇది కలియుగం"

"కాదు క్రీస్తుశకం అందుచేత నమ్ముతారు"

"అయినాసరే, బొత్తిగా పత్తుడబ్బులు చెల్లవు"

క్రీస్తు శకంలో ..

ఇది బొత్తిగా జంతువు అభిప్రాయం కాబట్టి సరిపోయింది నవనాగరిక ప్రపంచంలో సభ్యత తెలిసినవాడెవడేనా ఆ మాట అంటే, నవ్వులపాలైపోతాడు సత్తువలేకలే ఈవాడు ఖచ్చితంగా చెల్లేవి వాటిని చెల్లించేవారికి సత్తా ఉన్న రాజకీయవేత్తలు చెల్లించగలిగేవారికి గొప్పవాళ్లుగా చెలామణీ అవుతారు. అవకపోయినా, అవుతున్నామనుకుంటారు, అంటారు. కొందరు వాళ్ల మాట వింటారు.

కావుసుమీ అని ఎవరన్నా అంటే వాళ్లకి అమోఘంగా బోలెడు కోపం వస్తుంది. "ఇందులో ధర్మసూక్ష్మం నీకు బోధపడలేదు. పో" అంటారు. ఇంకా మాట్లాడితే శాంతి గురించిన ఉపన్యాసాలు బోలెడు శాంతి చేసుకుంటారు.

మాటవరసకి, భూగోళం అంతా వ్యాపించేటట్టున్న, సూయజ్ గందరగోళం గురించి మాట్లాడుతూ, జవహర్‌లాల్ నెహ్రూగారు తోడేలు-గొర్రెపిల్ల కథని ప్రస్తావించగానే గుమ్మడికాయలు దొంగిలించినవారంతా భుజాలు తడుముకున్నారు నిజంగా, తోడేలుకి రావలసినంత కోపమూ వచ్చేసింది

అది సహజం

ఎంత కోపం వచ్చినా శాంతిని ఘాటుగా ప్రేమిస్తున్నది కాబట్టి, అవి శాంతియుతంగానే సంగ్రామం తలపెట్టాయి

చేసేది చెడ్డపనిఅయినా, దానికిమహత్తర లక్ష్యాలు-సుస్థిరశాంతిని స్థాపించెయ్యడం, ఆటంబాంబులు లేనిదేశాల స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను ఇంకెవళ్లూ అపహరించకుండా, స్వయంగా తమ దగ్గరనే దాచిపెట్టడం లాంటి గొప్ప ఆశయాలు చూపించడం, ఏడుపు కోపం, ఉక్రోషం ఉవ్వెత్తున లోపల పొంగుతున్నా కాస్త గాంభీర్యం, ఒక్కరవ్వ పవిత్రత, చేతనైతే, చిన్నసైజు మందహాసం, మిళాయించి మొహాన పులుముకోవడం ఈ ఘనులు అలవరచుకొన్నారు అహోరాత్రాలు వీరు శాంతిదేవత కులాసాగా ఉందా లేదా అనే బెంగెట్టుకుంటారు ఆవిడని కాపాడడమే వారివైకైక లక్ష్యం.

ఆవిడ సూర్యకాంతిలా, గాలిలా, యుద్ధభీతిలా, అణ్వస్త్ర ధూళిలా, బలాబలాల గురించిన పుకార్లలా, సామ్రాజ్యవాదుల ఆశలా దశదిశలా వ్యాపించిపోకుండా చూడడం వారి పరమావధి

ఐదు ప్రశ్నలు

ఇంతకీ, శాంతి అంటే ఏమిటి? అది ఎక్కడ ఉంది? దాన్ని ఎలా కాపాడడం? ఎవరు కాపాడేది? ఎప్పుడు?

సూయజ్ కథ చదువుతునే వాళ్ళకి ఈ ప్రశ్నలకు జవాబులు సులువుగా బోధపడతాయి.

శాంతికి అర్థ నిర్వచనం, ఒకాయన ఇది వరకే చెప్పాడు—రెండు యుద్ధాల మధ్య కాలం అని

నిజానికిప్పుడు అర్థానికి "కాలదోషం" పట్టింది. ఎందుకంటే, రెండో ప్రపంచ యుద్ధం ఒక ఘట్టం అనుకుంటే, దానికి ఇంతవరకూ ముగింపు అనేది కాలేదు సినిమాలో ఒక దృశ్యం క్రమంగా ఫేడౌట్ ఐతే ఇంకో దృశ్యం ఫేడిన్ అయిన బాపతుగా కొరియా యుద్ధం వచ్చింది. కొరియాలో కొట్టుకోవడం ఆగినట్టు కనబడినా, యుద్ధం అనేది చల్లారనే లేదు ఎటొచ్చి కొరియాలో కొట్టుకోవడం జరిగింది కాబట్టి, శాంతిదేవత, ఒకవేళ అప్పట్లో అక్కడ ఉంటే, దరిమిలా మకాం మార్చి ఉండాలి

మొత్తంమీద ప్రపంచం అంతటా యుద్ధం అనేది బొత్తిగా అయిపోలేదు కాబట్టి, శాంతికూడా బొత్తిగా అచ్చే లేదనుకోవాలి.

★ శాంతి దేవతకన్నీరు ★

ఇపుడున్న ధోరణి చూస్తే, రేపు మాపట్లో వచ్చే సూచనలూ లేవు

'శాంతి' చిరునామా

ఇల్లపూసకి మళ్లె యుద్ధపు రేచీకటి కళ్ళకి, ఆనకుండా ఉన్న శాంతి అసలు ఎక్కడ ఉన్నట్టు? చిరునామా, లేక పై విలాసం ఏది?

అంతర్జాతీయ శాంతి ప్రస్తుతం సూయజ్ కాలవ ఒడ్డున ఉంది, హంగరీలో ఉంది గోవా, సైప్రస్, సింగపూర్, మలయా, ప్రభృతి ప్రదేశాలలో ఉంది. ఇంకా ఇలాగే, వివాదాస్పదమైన సరిహద్దు ప్రాంతాలలోనూ, "మా బతుకు మేం బతుకుతాం, మా నెత్తిన నాట్యమాడకండి" అనే వెనకబడ్డ దేశాలలోనూ ఉంది "శాంతి కాముక దేశాలు" సైనిక స్థావరాలు నెలకొల్పుకొనడానికి ఏరుకున్న చోట్లలో ఉంది. యుద్ధంలో చచ్చిపోయిన వారిని పాతిపెట్టిన చోట ఉంది

అంగరక్షకులు

అగ్రరాజ్యాలని కొన్ని ఉన్నాయి వీళ్లే ప్రస్తుతం శాంతికి రక్షకులు వీళ్ళ లెక్క ప్రకారం, ప్రపంచం అంతటినీ ధ్వంసం చేసే తాహతు ఉన్న వాళ్ళకే శాంతిని గురించి మాట్లాడే అధికారం ఉందనిపిస్తుంది శాంతి సాధనకోసం యుద్ధానికేనా సిద్ధమే నంటూ వాళ్లు చేసే ప్రయత్నాలలోనే శాంతి గర్భితమై ఉన్నదికాబోలనిపిస్తుంది. ఈ అంగరక్షకులు స్వయంగా పెట్టుకున్న బిరుదు ఇంటర్నేషనల్ పోలీస్ మన్. వాళ్లు చేసే పని పోలీసుచర్య.

యుద్ధమే చేస్తున్నప్పటికీ దాన్ని యుద్ధం అనకూడదు. అంటే శాంతి వింటుంది వింటే పారిపోతుంది ఎక్కడైనా ఇద్దరు గట్టిగా వాదించుకుంటే అక్కడ శాంతికి హానిజరుగుతుందని వీళ్లే భయం అందుకని, వాళ్లు కలగచేసుకుని, చేతులు కలుపుతారు ఆ తగాయిదా దేన్ని గురించేనా కావచ్చు రేపొద్దున్న, 'నెహ్రూ సైన్యం మామీదికి దండెత్తేటట్టుంది బాబోయ్' అని పాకిస్తాన్ గావుకేక పెట్టవచ్చు. అక్కడ శాంతిని కాపాడవలసిన భారం ఈ శాంతి పోలీసుల భుజస్కంధాలమీద వేసుకుంటారు గోవాలో ప్రజలు, పోర్చుగీసు సైనికుల మాటవినక అల్లరి పెడుతున్నారని సాలజారు బేజారు నభినయించవచ్చు అప్పుడు పోర్చుగల్ ప్రజల సార్వభౌమత్వానికి భంగం వాటిల్లే ప్రమాదం వస్తుంది ఎల్లుండి తెల్లారేసరికి, పుదుచ్చేరిలో ఫ్రెంచి సంస్కృతి సూర్యుడితో పాటు మామూలుగా పొద్దునే ఉదయించలేదని మోలేకి అనుమానం కలగవచ్చు అది తీరేవరకూ బ్రిటన్ "పోలీసులు" పుదుచ్చేరిలో మకాం చేస్తామని ముందు అనుమతి అడుగుతారు, తరవాత వాళ్ళే అనుమతి తీసుకోబోతారు

ఎలాగ!

ఈ శాంతిని రక్షించడం ఎలాగ?

దీనికి వెయ్యినొక్క విధానాలున్నాయి

వీటిలో వెయ్యొన్నొక్కటోది తాజా విధానం.

ఇది బ్రిటిష్ మాజీ ప్రధాని "విన్నీ" అల్లుడు "టోనీ" కనిపెట్టాడు

టోనీ, ఆయన పక్షీయులైన టోరీలూ, ఏం చేసినా ముందు సిద్ధాంతం లేవదీస్తారు. వెనకటికి ఒక గొర్రె పిల్లని ఫలహారం చెయ్యడానికి ఒక తోడేలూ ఇలాగే చేసింది నిష్కారణంగా అమాంతం వెళ్లి మీద పడితే గొర్రెపిల్లతో యుద్ధం చేసినట్టవుతుంది శాంతికి భంగం

* * *

అందుకని ఈడెన్ ఏమన్నాడు?

"ఓ నాసరూ, నువ్వు సూయజ్ ని తీసుకుంటే, మా ఓడల రాకపోకలకు ఇబ్బందీ, నువ్వు చేస్తున్న పని తప్పు సుమీ" అన్నాడు

"నీ ఓడల్ని నేను ఆపనేలేదూ, మీ వాళ్లు డబ్బు ఇక్కడ కట్టకుండా పారిస్ కే చేరవేస్తున్నా నేను ఓడల్ని పోనిస్తున్నానే" అన్నాడు నాసర్

'అత్తెరీ నావికాపోతే నాతాత ఇజ్రేలు ఓడల్ని సరిగ్గాపో నివ్వటం లేదుట వాళు చెప్తునే ఉన్నారు. ఎంతఘోరం ఉండునీ పని చెప్తా" అన్నాడు ఈడెన్.

* * *

ఆ తరవాత తోడేలు గొర్రె మీదికి ఉరికింది శాంతియుతంగా

ఎప్పుడు

కాబట్టి ఇప్పటికి శాంతిఅంటె ఏమిటి? దాన్ని రక్షించేవాళ్లెవరు? ఆపనికి ఎలా పనిగడతారు? అన్నది స్థూలంగా తేలాయి

శాంతిరక్షణకి సిద్ధపడడం ఎప్పుడు జరగాలి? అన్న ప్రశ్న మిగిలింది.

ఎప్పుడు?

నాసర్ సూయజ్ ని తీసుకున్నపుడు ★

చిన్న విన్నపం

వకీలువాదన ఎంతకీ తెమలక పోయేసరికి, అతన్ని కుదుర్చుకున్న ముద్దాయికే ప్రాణం విసుగెత్తింది ఆశ కూడా పోయింది

ఒక చిన్న చీటీమీద చిట్టి విన్నపం వ్రాసి న్యాయమూర్తికి పంపుకొన్నాడు.

"అయ్యా! మీరు నాకు ఖైదుశిక్ష వేసేపక్షంలో, ఇప్పుడు నా తరఫున వాదించడానికి మా వకీలుగారు దండుగ చేస్తున్న కాలాన్ని, సదరు ఖైదుకాలం నుండి తగ్గించగలరని ప్రార్థన" అని వ్రాశాడు

* *

నేరవిచారణ జరుగుతోంది.

"నేనేపాపం ఎరుగను" అని స్పష్టంగా చెప్పాడు నిందితుడు.

వెంటనే జూరీలలో ఒకాయన లేచి బయటకు వెళ్లిపోసాగాడు. "అదేవిటి విచారణ పూర్తికాకుండా వెళ్ళిపోతున్నారు?" అన్నాడు న్యాయమూర్తి

వెళ్ళిపోతున్న పెద్దమనిషి వెనక్కి తిరిగాడు ఆశ్చర్యంతో.

"ఇంకా విచారణేమిటి? నేరం తను చెయ్యలేదని, అతనే ఒప్పుకుంటున్నాడు గా?" అన్నాడు.

మాటలెరుగని మమత

గొళ్ళమూడి గోపాలకృష్ణమూర్తి

ఆ రోజు శివరాత్రి. పర్వదినం. విశాలక్షమ్మగారు ప్రాతఃకాలానే స్నానాదికాలు ముగించి అప్పుడే కోవెలకువెళ్ళి తిరిగికూడా వచ్చింది. వచ్చిరావటంతోనే "కమలా" అని కేక వేసింది. "ఎందుకే అమ్మా" అంటూ అప్పుడే సింగారింపు పూర్తయి 'కూటికురా' పౌడర్ మందంగా పూసుకుని అందంగా తుడుచుకుంటూ విశాలక్షమ్మగారి పుత్రికవచ్చింది.

"చూశావా, నిన్న గుడికిరమ్మంటే నాతోకూడా వచ్చావుగాదు. ఇవాళ అమ్మవారిని రత్నకిరీటంతో అలంకరించారు ఎంతబాగుందనుకున్నావు" అంది. "అయితే నేను ఇప్పుడు పోయివస్తాలేవే" అని కూతురు అనేటప్పటికి "ఒంటరిగా ఎట్లా పోతావే! తోడిచ్చి పంపుదామంటే ఆ రాముడు కోటాయి అయినా ఇంకావచ్చాడు కాదు" అని తను మేజస్ట్రేటుగారి భార్య అనే హుందా కనపరిచింది.

"సర్లేవే. నీదొకగొడవ. గుడికిపోతూ కూడా కోటాయివెంట దేనికి. నే నేం పోలేనా! మారుపడతానా?" అని తన ముస్తాబును పూర్తిచేసుకొని శివాలయానికి బయలుదేరింది ఒంటరిగానే. దేవాలయానికి పోయేవాళ్ళు ఏ కొబ్బరికాయో, పండో ఫలమో తీసుకొనిపోవాలా. అదేం లేదు. ఆ అమ్మాయి కూటికూరా పౌడర్ అద్దిన రుమాలామాత్రమే చేత్తోతీసుకుపోయింది.

ఆ అమ్మాయిని వెనుకగానీ ముందుగానీ ఎవరూ అనుసరించి పోవటంలేదు. కానీ అమ్మాయిముందు ఒకముప్పదిమంది, వెనుక ఒకముప్పదిమందీ ఎవరి దోవనవాళ్లు పోతున్నారు. ముందుపోతున్న ముప్పదిమందికీ వెనుక కళ్ళు లేవుగాబట్టి ఈ అమ్మాయిని చూడలేదు కానీ వెనుకనడుస్తున్న ముప్పగిమందికళ్ళూ ఆ అమ్మాయిమీద పడ్డాయి పడక ఏంచేస్తాయి, ఆ అమ్మాయి అట్లాంటి డ్రస్ వేసింది.

ఆ పిలకట్టిన క్రీంకలర్ శాటిన్ లంగా పైన రోజ్ కలర్డ్ క్రేప్‌సిల్కుచీర ఆమె నిమ్మపండు శరీరచ్ఛాయకు ఎంతో శోభ తెచ్చింది. ఆచీరకి మాచ్ అయే జాకెట్, దాని మీద ఎంబ్రాసయిన వెల్వెట్ సీతాకోక చిలుకలు, రెండుజడలనుంచీ రెండురిబ్బన్లూ మొల్లెకూరా ఘుమఘుమలూ, మీదు మిక్కిలి ఆ అమ్మాయి యవ్వనం అందరినీ ఆకర్షించేటట్లు చేసినవి

మరీ చోద్యంగానీ, లేకపోతే దేవాలయానికి పోతూ ఈ వేషం దేనికి చెప్పండి మీరే ఏమయితేం అది ఆ అమ్మాయి అంతరంగిక విషయం అని వూరుకోకుండా "అమ్మాయీ ఇది దేవాలయానికి పోయే వేషంకాదు. ఏ బీచికో, పెళ్ళయింతరువాత మొగడితో షికారుకో పోయే వేషం అని వాళ్ళ పెద్దవాళ్లు చెప్పి ఉండాల్సింది" కానీ విశాలక్షమ్మగారు అట్లా చెప్పేరకం కాదు తాము మేజస్ట్రేటుగారి తాలూకు మనుషులుగాబట్టి అందరికంటే 'గొప్పవారిమనే ఆధిక్యం కనపరచాలనే మనిషి ఆమె. అసలు ఇక్కడే వచ్చింది పెద్ద చిక్కంతా.

ఆ అమ్మాయి పోయిపోయి దేవాలయావరణలో ప్రవేశించింది పెద్ద ధీమాతో. అక్కడయినా నలుగురూ నడిచే విధంగా నడవక వ్యతిరేకంగా ప్రవర్తించింది.

నలుగురితోపాటు ముఖద్వారం నుంచి దేవాలయ ప్రవేశానికి ఇష్టపడక స్పెషల్‌గా అర్చకులు, ట్రస్టీలు తిరిగే ద్వారంగుండా ప్రవేశిద్దామనుకుంది, అనుకుంటే అనుకుంది ఈ స్పెషల్ దర్శనం అంటూ శివరాత్రినాడు పావలా వసూలు చేసి మరీ పంపిస్తున్నారు. కానీ మేజస్ట్రేటుగారి పుత్రిక టిక్కెట్టు కొనకుండానే ప్రవేశించదలచింది.

ఖర్మకొద్దీ అప్పుడు ఆ ద్వారం దగ్గర స్పెషల్ డ్యూటీగా ఒక నవయౌవన సుందరాకారుడు ద్వారపాలకుడుగా వెంచేసి ఉన్నాడు. పాంట్సుస్నో నలుగు పిండిలాగా రాసుకొని

పూర్వకాలంలో అయితే ద్వారపాలకులకు జీతభత్యాలివ్వాల్సి వస్తుందని, రెండు రాతిబొమ్మలను ద్వారానికిరువైపులా నిలబెట్టేవారు. దేవాలయాలు ఎండోమెంటు వారి పరమయిన తరువాత నోరూ వాయి లేని దేముడిని రాతిబొమ్మగా ఉంచేసి, ద్వారపాలకులకు ప్రాణప్రతిష్ఠ చేశారు.

ఈ అమ్మాయిని చూసీ చూడగానే ట్వీడ్ పాంటు వేసుకున్న ద్వారపాలకుడికి ఒక ఆలోచన కలిగింది

ఈ చిలుక ముక్కులాంటి అమ్మాయి జాకెట్టుమీద సీతాకోక చిలుకలను కుట్టించింది. ఆమె కంఠంలోనుంచి చిలుక పలుకులే వస్తవో, కోకిలగానమే పెల్లుబుకుతుందో అని అతనికి సందేహం కలిగింది. సందేహం కలిగితే కలిగింది. ఊరుకోకుండా సందేహ నివృత్తికోసం ఆ అమ్మాయిని మాట్లాడిద్దామనుకున్న వాడయి "ఓ! నవయౌవన సుకుమార కోమల సుందరాంగీ! స్పెషల్ దర్శనానికి టిక్కెట్టు కొన్నావా? టిక్కెట్టు లేనిదే ఈశ్వరుడిని కూడా రానీయొద్దని పార్వతీదేవి ఆజ్ఞ" అని అపర గణపతిలాగా అన్నాడు.

ఇతని సంబోధనలకు ఆ అమ్మాయికి కోపం వచ్చింది. అయినా ఉలకలేదు పలకలేదు. కానీ ముఖం ముటముటలాడించింది.

ముఖకళవళికలద్వారా అమ్మాయి మనసెరింగి ఆ ట్వీడ్ పాంటులోని నలుగుపిండి ద్వారపాలకుడు "టిక్కెట్టు లేనిదే పోనివ్వను టిక్కెట్టుకొను" అని సవ్యంగానే అన్నాడు

అప్పటికి ఆ అమ్మాయి దగ్గరనుంచి ఏ సమాధానం రాకపోయేటప్పటికి ఆసరికొత్తద్వారపాలకుడికి ఓ అనుమానంవేసి "బహుశా ఇవాళ టిక్కెట్టు కొనాలని తెలిసి ఉండదు. అందుకని డబ్బులు తేలేదల్లేఉంది. ఏదో ఒక మాటమాట్లాడి తేనేగాని పోనివ్వను" అని తన ఆజ్ఞకు ఒకచిన్న ఎమెండ్‌మెంటు పెట్టాడు.

ఈ వేళాకోళానికి ఆ అమ్మాయి ముక్కుమీద అంతవరకూ తాండవం చేస్తున్న కోపం కాస్తా ఒడీదప్పుడుకాకుండా పుటుక్కున కిందకు జారింది. కోపంవస్తే పోట్లాడవచ్చు అదేంలేకుండా సడెన్‌గా రైట్ ఎబౌట్ టరన్ కొట్టింది

ఈసంగతి గ్రహించిన బుష్‌కోటులోని ద్వారపాలకుడికి మతిపోయినట్లయి మాట జారాడు అప్రయత్నంగా. ఏమన్నాడో ఏమోగాని ఆ మాటలు ఆ అమ్మాయి ఒక్కదానికే వినిపించినవి.

ఈ వ్యవహారం ఇంతటితో ఆగవచ్చా.

★ మాటలెరుగని మమత ★

ఆగలేదు. ఇట్లా జరిగిందని ఆ అమ్మాయి వాళ్ళ అమ్మకు చెప్పింది. నేనేంతక్కువ తిన్నానా అని వాళ్ళ నాన్నకూ చెప్పాడు ద్వారపాలకుడు.

ఎట్లా గయినా మగ పిల్లవాడి తండ్రికదూ సంతోషించి మంద స్మిత వదనారవిందుడయి మామూలు వ్యవహారమే గదా అని ఆ సంగతి వెంటనే మరిచిపోదామని, వేరే ప్రయత్నం చేయకుండానే మరిచేపోయాడు.

ఇక పోతే ఆడపిల్ల సంగతి. చెప్పక చెప్పక తల్లికి చెప్పింది. "ఆ! నిన్ను గుళ్ళోకిపోనీయక పోగా ఇంత మాట అన్నాడా" అని గుడ్లు ఉరిమేటప్పటికి ఎదురుగా ఉన్న మేజస్ట్రేటు గారు తన హోదాగూడా మరిచిపోయి గడగడలాడాడు. "మాశారా! మాశారా! మన అమ్మాయిని గుళ్ళోకి పోనీయకుండా పైగా 'మూగిపిలవా? నీకు మాటలు రావా;' అని ఆ వెధవెవడో అన్నాట్టండి. నా పిల్లనే నానా మాటలంటే ఇంకా మీ మేజస్ట్రేటుగిరెందుకు, మీ రావు బహద్దర్ బిరుదెందుకు." అని కస్సుబుస్సుమనేటప్పటికి మేజస్ట్రేటు గారికిగూడా ఎక్కడలేని కోపంవచ్చింది. "నీకు కేనికి నీ వూరుకో. దుష్టశిక్షణ, శిష్ట రక్షణా చేసేభారం నాది" అని భార్యను శాంతపరిచేటప్పటికి తల ప్రాణం తోకకి వచ్చింది.

"ఔరా! ఎంత చెడుకాలం వచ్చింది," అని అనుకున్నాడు మేజస్ట్రేటుగారు, ఈ వ్యవహారం అంతు ఎట్లా తేల్చాలా అని ఆలోచించుకుంటూ. ఏమీతోచక దిక్కులు చూచుకుంటుంటే ఎదురుగా గాంధీమహాత్ముని పటం నవ్వుతూ కనిపించింది.

ఇంకేం మహాత్ముని వదనారవిందం తిలకించేటప్పటికి తనేం చేయాలో తెలిసిపోయిందిఇట్టే దానిని వెంటనే అమలుపరిచేశాడు. "మహాత్మా! నీ" సహాయ నిరాకరణం, "సత్యాగ్రహం" ఎటువంటి అస్త్రాలయ్యా అని అనుకున్నాడు మనస్సులోనే.

పర్వదినమయిన శివరాత్రినాడు ఎంతో మంది భక్తులు దేవాలయానికి వచ్చిపోతున్నారు. కానీ రోజూ తప్పనిసరిగా దేవాలయానికి వేంచేసే మేజస్ట్రేటు గారు ఎందుకు రాలేదా అని ధర్మకర్త స్వరూపంలో ఉన్న ప్లీడరు గారు అనుకున్న వాడయి ఏం అపచారం జరిగిందో కనుక్కోవాలని బయలుదేరాడు. బయలుదేరొద్దూ, ఈయన ప్లీడరాయె ఆయన మేజస్ట్రేటు గారాయె.

వెళ్ళి వెళ్ళి తన అంబుల పొదిలోంచి తీసి ఒకేఒక్క బాణం, అదే నమస్కార బాణం, వదిలాడు గురిమాసి అది వెళ్ళి సూటిగా మేజస్ట్రేటుగారి రెండు కళ్ళు పొడిచింది. వెంటనే మేజస్ట్రేటు గారు మూతి అదోకలా పెట్టి ముఖం కందగడ్డలాగా చేశారు.

పెళ్ళాంమీద అలిగాడేమో, రవ్వల నెక్లెసు చేయించమందని, అనుకొని "దైవ దర్శనానికి దయచేశారు గారు పరవశిపూట" అని అడగదలచుకున్నది సూటిగా అడిగేసి, తనపని ముగించుకొని కూర్చున్నాడు ధర్మకర్త స్వరూపుడయిన అడ్వకేటు.

ఈ ప్రశ్న ఎప్పుడు అడుగుతాడా అని కాచుకు కూర్చున్న మేజిస్ట్రేటు గారు వెంటనే తాను అనుకున్నదంతా నెమరువేసుకొని "దీనికిగూడా టిక్కెట్టు పెట్టారేమో అని రాలేదు" అని అనేసి ఊరుకున్నాడు.

దీనికి ధర్మకర్తగారు ఏమనాలో తోచక "మీ హాస్యం నాకేం బోధపడలేదు," అని అనేసి నిశ్చింతగా ఊరుకున్నాడు మిగిలినదంతా ఆయన వంతే అన్నట్లుగా.

"మా అమ్మాయి కమల రాక రాక గుడికి వస్తే నానామాటలుఅని పంపారుట. ఇదేనా మీ మర్యాద." అని మేజస్ట్రేటుగారు తన హోదా ఒలకబోశారు.

ఎదురుగావున్న లాయరుగారు దీనికి "అబ్జక్షన్ మైలార్డు" అంటూ "అయ్యా! మీ అమ్మాయి వెంబడి ప్యూన్ని ఎవరినయినా పంపి ఉండాల్సింది. ఆ అమ్మాయి ఫలానావారి పిల్ల అని తెలిసి ఉండనందువ అట్లా జరిగి ఉంటుంది. రూల్సు ప్రకారమే జరిగిన దానికి క్షమించి తీర్థ ప్రసాదాలు సేవించటానికి, దేవాలయానికి దయ చేయండి" అని అన్నారు.

దీనికి మేజస్ట్రేటు గారు "అయినా దేవాలయంలో వృద్ధుల్ని కాక కుర్రకుంకలని ఎందుకు నియమించారు" అని కౌంటర్ ఆర్గ్యుమెంటు వేశారు,

"ఏదో అయిన దానికి మన్నించమన్నాగా. ఇకనయినా దయచేయండి" అని ఎంత బతిమాలినా ససేమిరా ఆయనవింటేనా! ఈయన రానంటే ఆయనేం చేస్తాడు. "రోజూ ప్రసాదం పేర ఆయన తీసుకుపోయే సవాశేరు కలకండయినా మిగిలిం" దనుకుంటూ తిరిగి వెళ్ళిపోయాడు ధర్మకర్త గారు.

గుళ్ళో కలకండ అయితే మిగిలింది గాని మనస్సులో శాంతి హరించింది హారతి కర్పూరంలా. రేపు రథోత్సవం. దానికి మేజస్ట్రేటు గారి అనుమతి కావాలి. కానీ ఇవాళ సత్యాగ్రహం చేసినవాడు రేపు సహాయనిరాకరణ చేయకపోడు అనుకొని ఎడ్వకేటు స్వరూపుడయిన ధర్మకర్త గారు లాపుస్తకాలు తిరగేయకుండానే ఒక చిన్న ప్లాను వేశారు.

* * *

రథోత్సవం ఇంకా అయిదు నిమిషాలలో మొదలు పెట్టబోతున్నారు. ఊరేగదామని దేముడికి సరదా ఉందో లేదో గాని చుట్టూ ఉన్న ఉత్సవిగ్రహాలు నానా హంగామా చేస్తున్నాయి. దేముడి పెళ్ళికి అందరూ పెద్దలేగా మరి.

"అరే! నా ఆజ్ఞలేకుండా రథోత్సవం ఎట్లా జరుగుతుంది. వీల్లేదు. ఏమనుకున్నాడో నా తడాఖా" అనుకుంటూ రోడ్డు మీదనే గుండీలుసర్దుకుంటూ నానా హడావిడిగా జనాన్ని వెంటబెట్టుకునిష్ట్రేటు లోనికి బయలుదేరారు మేజస్ట్రేటు గారు.

రథం ముందు కుంభం పోసి ఉంది. అక్కడకు పోయేటప్పటికి తనపని కుంభంలోని అంథం అయింది. అక్కడికి ఎంత దర్పంతో వెళ్ళాడో అంత కళా విహీనుడయి నిశ్చేష్టుడయి పోయాడు.

దేముడెదురొచ్చినా భయపడే వాడిని కాదంటూ బయలుదేరిన మేజస్ట్రేటు గారు గడగడ వణకటం మొదలు పెట్టారు. ఎదురుగా జిల్లాకలెక్టరు గారు కనపడేటప్పటికి తన నరాలన్నీ ఒక్కమారే సడలినాయి. మామూలుగా కర్రపెత్తనం చెలాయించే హోదా అంతా ఎక్కడికో ఎగిరిపోగా పెద్ద నేరస్థుడిలాగా శ్రీవారి ఎదుట నిలబడ్డారు సబ్ మేజ

(55 వ పేజీ చూడండి)

సైకాలజీ

"ఏమండీ? ఇంకా పడుకోరేం? చాలా పొద్దుపోయింది."

"…………"

"ఏమండీ? మిమ్మల్నే!…"

"ఆ… ఏమిటే అన్నావ్?"

"అయ్యో, మీ పరధ్యాన్నం బంగారం గానూ? ఆ రాసేదేమిటో కొంచెం కట్టిపెట్టండి. రేపు పొద్దున్నే లేచి సావకాశంగా రాసుకోవచ్చు"

"అబ్బా! నన్ను విసిగించకు జానకీ;"

"అబ్బో! దొరగారికి క్షణం తీరికలేదు; దమ్మిడీ ఆదాయంలేదు పైగా ఈయనగార్ని విసిగించకూడదట!!"

"అంత తేలిగ్గా తీసేస్తున్నావు కాని, నే నిప్పుడు రాస్తున్న దేమిటో నీకు తెలుసా?"

"తెలియదు!… తెలుసుకోవలసిన అవసరమూ కనిపించడం లేదు."

"అలా వీల్లేదు. తెలుసుకోవలసిందే. ఇదో పెద్ద గ్రంథం దీనిపేరు, "అన్యోన్య దాంపత్య సూత్రాలు" ఈ గ్రంథాన్ని రాసే భారాన్ని ఆలిండియా సైకలాజికల్ సొసైటీవారు నాపై వేశారు. ఈ గ్రంథం పూర్తయిన తర్వాత సైకలాజికల్ సొసైటీ వారు నాకు పదివేల రూపాయలు బహుమతి ఇస్తారు. నే నీవారంలోనే దీన్ని కంప్లీట్ చేస్తున్నాను."

"మీకు పదివేలు వస్తే, నాకొక గొలుసు చేయించిపెడతారా?"

"ఓ! దానికేం భాగ్యం! నాలుగు జతల బంగారు గాజులు కూడా చేయిస్తాను. కాని ఈ గ్రంథం పూర్తి అవాలంటే నీ అవసరం కూడా వుంది."

"నా అవసరమా? నేను కవయిత్రినికాని, గ్రంథకర్తనుకాని కాదే!"

"నేనుమాత్రం కవినా? ఈ గ్రంథానికి కవిత్వంతో సంబంధంలేదు. నేను సంవత్సరాల తరబడి హ్యూమన్ సైకాలజీ స్టడీ చేస్తున్నాను. కొత్త కొత్త సిద్ధాంతాలను కనిపెడుతున్నాను. దంపతులు సుఖదాంపత్యాన్ని గడపటానికి ప్రథమ సూత్రం పరస్పర విశ్వాసం."

"అంటే?"

"అంటే ఒకరి మనస్తత్వం మరొకరు అర్థం చేసుకోవాలి. ఒకరిపై మరొకరికి విశ్వాసం కుదరాలి."

"లేకపోతే?"

"ఒకరి మనస్తత్వం మరొకరు అర్థంచేసుకోలేని పక్షంలో ఇరువురూ సుఖదాంపత్యాన్ని గడపలేరు. అంతేకాదు. ప్రతి పురుషునిలోనూ, ప్రతిస్త్రీలోనూ పొరపాటు అనేవి ఉంటూనే వుంటాయి. ఒకరు చేసిన పొరపాటు మరొకరితో చెప్పుకోవాలి!"

"చాలా బాగుంది! ఇవ్వాళ కింక పడుకోండి. రేపు మాట్లాడుకోవచ్చును."

"వేళాకోళం కాదు. జానకీ! నేను నిజంగానే చెబుతున్నాను. ఎంతో రిసెర్చి చేసిన మీదట, కనిపెట్టిన దేమిటంటే అన్యోన్యదాంపత్య జీవితం దంపతుల పరస్పర విశ్వాసాలపై ఆధారపడివుంది. భార్య చేసిన పొరపాట్లను భయంచేతా, సిగ్గుచేతా

"పవన్"

భర్తతో చెప్పకుండా రహస్యంగా దాచటం, భర్తకూడా తన పొరపాటనూ, తన మనస్తత్వాన్ని భార్య ఎదుట విప్పిచెప్ప లేకపోవడంవల్ల భార్యాభర్తల మధ్య అనుమానాలూ, వైమనస్యబీజాలూ మొలకలెత్తి వారి హృదయాలలో చిచ్చు పెడుతున్నాయి."

"ఇంతకీ మీరు చెప్పేది ఏమిటి?"

"ఈ గ్రంథం పూర్తిచెయ్యటానికి, నీ అవసరం ఎంతైనా వుంది. నీ మనస్తత్వం పూర్తిగా తెలుసుకోవాలి. నీకేమీ భయం లేదు. భార్యాభర్తలమైనందువల్ల ఒకరి మనస్తత్వం మరొకరు తెలిసి కోవవలసిన బాధ్యతా, హక్కూ మనిద్దరికీ ఉన్నాయి. అలా తెలుసుకొన్నప్పుడే మనం పరస్పరం విశ్వాసపాత్రులమై ఒకరిపై మరొకరికి అనుమానాలు లేకుండా జీవితం అమృతప్రాయం చేసుకుంటాం."

"మీరు నన్ను అడుగుతున్న దేమిటో నాకు అర్థం కావటం లేదు."

"ఇదిగో విను! మన వివాహం కాక పూర్వం నీ మనస్తత్వాన్ని గురించి విస్పష్టంగా చెబుతావా?"

"అంటే"?

> **"స్వప్న వాస్తవవిత్త"**
>
> రామనాథం:—అదేం చిత్రమోగాని, మా ఆవిడకి ప్రతిరాత్రి తను లక్షాధికారి భార్య అయినట్లు కలలోస్తాయట."
>
> సోమనాథం:—"నే నెవరితో చెప్పకోను మా ఆవిడికి పట్టపగలే అలాంటికలలొస్తున్నాయి.

"మన వివాహానికి పూర్వపు సంగతులు. అప్పుడు నీ హృదయంలో కోర్కెలుండేవా? నీ హృదయం దేనికోసమైనా బాధపడేదా? నీ హృదయంలో ఎవరికైనా చోటిచ్చావా? నీ చరిత్రంతా చెప్పాలి."

"……………"

"సంకోచించకు! భయంలేదు. నేను నీవు సానుభూతి పరుడ్ని. నీ పొరపాట్లను నేను క్షమించాలి, నా పొరపాట్లను నువ్వు!"

"అయితే ముందు మీగురించి చెప్పండి. తర్వాత నా విషయం చెబుతాను."

"అయితే బాగానే ఉంది. విను! నేను కాలేజీలో చదువుతున్న రోజులవి. కాంత అనే అమ్మాయి మాక్లాస్ మేట్. ఎందుకోగాని నాకళ్ళుఆమెను ఆకలిగొన్న సింగంలా చూసేవి. నాలోని వేడిరక్తం కట్టలుతెగి ప్రవహించేది కొంతకాలం గడిచింది. ఆమె అడిగింది, "మీనోట్సు ఒకసారియిస్తారా?" అని. సరేనని ఇచ్చాను. ఒకవారం గడిచింది. నేను విశ్వప్రయత్నం మీద అనేశాను "మిమ్మల్ని ప్రేమిస్తున్నా." అని. ఆమె నిర్ఘాంతపోయింది. ముఖమంతా కందగడ్డలా అయింది. నాకు ముచ్చెమటలు పోశాయి. కాంత చటుక్కున తిరిగివెళ్ళిపోయింది. నేను చేసిన తెలివితక్కువ పనికి చాలా నొచ్చుకున్నాను. కొంపతీసి, కాంత ఏం చేస్తుందో అని భయపడ్డాను. తర్వాత రోజున క్లాసు వదిలినతర్వాత బయటికి వచ్చాను. కొంచెందూరంలో కాంతా,

★ సైకాలజీ ★

(క)మలా వాదులాడుకుంటున్నారు. కమల, "చెబుతానుండు," అని శాంతని బెదిరిస్తోంది. శాంతి, "వద్దు, వద్దు"ని ప్రతిమాలుకుంటోంది. నాకేమీ అర్థంకాలేదు. కమల నాదగ్గిరికి వచ్చింది. శాంతిసిగ్గుతో తలవంచుకుని పారిపోయింది కమల ఏమని చెప్పిందో తెలుసా? "శాంతి విషయమంతా నాతో చెప్పిందిలెండి ప్రభాకరంగారూ! మీరంటే దానిమనస్సు అదోలా ఉందట! నిన్న రాత్రి అసలు నిద్రపట్టనే లేదట! ఆసంగతి మీతో చెప్పడానికి సిగ్గుపడుతోంది," అని చెప్పింది. ఆ రోజు నాకుకూడా నిద్రపట్టలేదు. రోజులూ, నెలలూ గడిచాయి. సిగ్గుఎంతకాలం ఉంటుంది. చిలకా గోరింకల్లా తిరిగాం. శాంతను తప్ప మరెవ్వర్నీ పెండ్లి చేసుకోనని మాటిచ్చాను. శాంత డాక్టరు చదువుకని విశాఖపట్టణం వెళ్ళింది. సంవత్సరం తిరగకముందే నన్నూ, నా ప్రేమని తృణీకరించి, నన్నూ, ఈ లోకాన్నీ మరచి శాశ్వత నిద్రపోయింది. ఈ సంగతి నీతో చెప్పి, నా హృదయంలోని భారాన్ని తగ్గించుకుందామని మన వివాహం అయిన దగ్గరనించీ అనుకుంటున్నాను. ఆ సమయం ఇప్పుడు దొరికింది. ఇక నీ చరిత్ర చెప్పు జానకీ! సంకోచపడకు. నా దగ్గర ఏమీ దాచకుండా చెప్పు! ఒకళ్ళ మనస్సుని మరొకళ్ళు అర్థంచేసుకున్నప్పుడుకదా అన్యోన్య దాంపత్యం!!"

"అవును! నా చరిత్ర అంతా చెబుతున్నాను ఆనాటి మధురస్మృతులు నేడు తుడిచివేద్దామన్నా చెరగనివి. నాకింకా కళ్ళకు కట్టినట్లున్నాయ్! అప్పటికింకా మన వివాహం కాలేదు. అతను..."

"సంకోచపడకు జానకీ! నీవు చెబుతున్నది నీ సానుభూతిపరుడైన నీ భర్త దగ్గరనే!"

"అతను నన్నెంతగానో ప్రేమించాడు."

"........................"

"బజారునించీ రోజూ సాయంత్రం పువ్వులు తీసుకొచ్చేవాడు."

ప్రభాకరం ముఖం ఎందుకో అదోలా అయిపోతోంది. ఈ విషయం జానకి గమనించకపోలేదు. కాని తన నిజవృత్తాంతము అపదలుచుకోలేదు. చెప్పుకుపోతూనేవుంది.

"నేనూ అతనిని ప్రేమించాను. అతని దర్శనంకోసం తహతహలాడేదాన్ని. అతను దగ్గరలేనప్పుడు ఎప్పుడు వస్తాడా? ఎప్పుడు వస్తాడా? అని తపించేదాన్ని"

ప్రభాకరానికిదంతా కర్ణకఠోరంగా వుంది. జానకిమాత్రం చెప్పుకు పోతోంది.

"అతడే నా సర్వస్వమనుకునే దాన్ని. అతను తన కౌగిలిలోకి తీసుకుని నా బుగ్గలు ముద్దు పెట్టుకునేవాడు. నా శరీరం పులకరించేది. తన ఒడిలో పడుకోబెట్టుకుని చక్కిలిగింతలతో నన్ను నవ్వించేవాడు. నాకు చాలాఆనందంగా వుండేది. ఎప్పుడూ ఇలాగే వుంటే బాగుండు ననుకునే దాన్ని..."

ఇంకా ఏదేదో చెప్పుకుపోతోంది. అతనిలో అసూయ, ద్వేషం పెనుతుఫానులాగ విరుచుకు పడుతున్నాయ్! అతని కళ్లు నిప్పుల్లా మెరుస్తున్నాయ్! అతని కళ్ల ముందు జానకి నాగుపాములా కనిపిస్తోంది. అతనిలో సహనం పూర్తిగా నశించింది.

ఆవేశంతో అన్నాడు, "ఛీ! కులటా!"

"శాంతించండి! మీరు ఆదర్శపురుషులనీ, నా నిజవృత్తాంతం నిస్సంకోచంగా చెప్పమన్నారు కాబట్టి, నేను చెబుతున్నాను"

"ఇక చాలు! ఈ సంగతి మన వివాహం కాకముందు చెప్పక పోయావా?"

ప్రభాకరంలో క్రోధాగ్ని పిశాచమై పరవళ్లు తొక్కింది. లేచాడు. వంటింట్లోకి వెళ్ళాడు కత్తిపీట తీసుకు వచ్చాడు. జానకిలో ఇప్పుడు భయము, సిగ్గు, సంకోచమూ మచ్చుకైనా లేవు. ఆమె మరింత గంభీరంగా వుంది. ఈ గంభీరత ప్రభాకరానికి తలకొట్టినట్లుంది ఇంతకు ముందు ప్రభాకరం చెప్పిన మాటలన్నీ జానకికి జ్ఞాపకం ఉన్నాయ్! కాని ప్రభాకరం మాత్రం అసూయా ద్వేషాల వెనుక తన వాగ్దానాలన్నీ మరచిపోయాడు. ప్రభాకరం అన్నాడు. "జానకీ! ఛీఛీ నిన్ను పేరుపెట్టి పిలవకూడదు...కులటా! తెలిసింది నీ సంగతి. ఇంకా సిగ్గులేక చెబుతున్నావ్! నీ పాపం పండింది."

ప్రభాకరం విస్మయానికి తిరుగలేదని తెలుసు! కొద్ది క్షణాలలో తన నీచాకాన్నించి విముక్తి చేస్తాడని తెలుసు!! కాని జానకి చలించలేదు. మృత్యువంటే భయపడలేదు. జానకిలోని ఈ గంభీరత చూసినకొద్దీ ప్రభాకరం మరీ రౌద్రమూర్తి అవుతున్నాడు. కత్తిపీట పైకి ఎత్తాడు.

అడిగాడు ఆఖరి ప్రశ్న చాలా కర్కశంగా, "ఎవడే వాడు?"


జానకి చలించలేదు నెమ్మదిగా చెప్పింది "అతని పేరు గోపాలం"

"గోపాలం??"

"అవును! గోపాలం"

"ఎవడువాడు?" అన్నాడు మరింత కర్కశంగా.

"గోపాలం మా నౌకరు. అతని వయస్సు 60 సంవత్సరాలు. అప్పుడు నా వయస్సు నాలుగు సంవత్సరాలు. అతని ఒడిలో విశ్వాన్ని మరచి ఆడుకునేదాన్ని." ★



పటాపంచలైన 'పంచశీల'

శ్రీ కృష్ణ

[ఆంధ్రపత్రిక విలేఖరి]

యుద్ధమనేది పెద్ద అగాధమైతే, అగాధం ఒడ్డున ఒంటికాలిమీద ప్రపంచం నుంచున్న రోజు లివి.

రష్యన్లు కొరడా ఝళిపించారు. రష్యన్లు ముందుకు దూకితే మేమేనా తీసిపోయిందీ అని అమెరికనుకూడా ముందుకు తూగారు. ఆ మర్నాడు పొదుటికి సంగ్రామ ధూమం కొద్దికొద్దిగా విచ్చుకోసాగింది.

పాత అభిమానాలు కూకటివేళ్లతో కూలిపోగా అంతర్శోధన చేసుకునే అవసరం కూడా కలిగిన రోజులివి. హంగరీలోను, ఈజిప్టులోను మానవునికి, మానవస్వేచ్ఛకు మానభంగం జరిగిందని, స్వేచ్ఛను ఆధునిక ఆయుధాలబలంతో జీవచ్ఛవంగా చేస్తున్నారని భారత ప్రధాని ఆవేదన వెలిబుచ్చారు. కొన్ని దేశాలకు 'పంచశీల' సూత్రాలు అర్థంలేని మాటలుగా పరిణమించాయని అన్నారు.

'పంచశీల'ను అధికారరీత్యా రష్యా ఆమోదించింది. అంటే ఇతరదేశాల ఆంతరంగిక విషయాల్లో జోక్యం చేసుకోనని వాగ్దానం చేసినట్టన్నమాట.

పంచశీలా లివి :-

1. ఒకరి దేశంపై ఒకరు కన్ను వేయకుండా, ఒకరి స్వాతంత్ర్యాన్ని మరొకరు గౌరవించాలి.

2. దౌర్జన్య విసర్జన.

3. ఒకరి ఆంతరంగిక విషయాల్లో ఒకరు జోక్యం చేసుకోరాదు.

4. పరస్పర సమానత్వం, పరస్పర సహకారం.

5. శాంతియుత సహజీవనం.

హంగరీకి సంబంధించినంత వరకూ తన తప్పులేదని రష్యా చెప్పేసింది. 'పంచశీల' ఒడంబడిక తనకూ, ఒడంబడికపై సంతకం చేసిన దేశానికీ తప్ప ఇంకో దేశానికి వర్తించదని రష్యా వాదించే వీలున్నది. 'పంచశీల'ను సర్వత్రా వర్తింపజేస్తానని రష్యా మాట ఇచ్చిందాకి లేదు.

శాన్‌ఫ్రాన్సిస్కోలో పదకొండేళ్ల క్రితం సర్ ఆంథొనీ ఈడెన్ యుద్ధాన్ని నిషేధించే ఒకానొక పవిత్రపత్రంపై చేవ్రాలుచేశారు. కాని ఈరోజున జరిగినదేమిటి?—బ్రిటిషుప్రజల్లోనే అధిక సంఖ్యాకులు దౌర్జన్యమని ఖండించిన దుశ్చర్యను ఆనాటి ఈడెన్ ఆధిపత్యాన ఉన్న ఈనాటి బ్రిటిషు ప్రభుత్వమే తలపెట్టింది. ఇలాంటపని పామర్‌స్టన్ రోజుల్లో జరిగితే సహజమని అనుకోడానికైనా వీలుంది. కాని ఇది పామర్‌స్టన్ శకం కాకపోవడమే, వచ్చిన చిరకాసంతా. ఇది ఐక్యరాజ్యసమితి శకం, పంచశీల శకం.

ఒక సుగుణం ఉన్నది. హంగరీలో రష్యా దురాక్రమణను, ఈజిప్టులో బ్రిటను, ఫ్రాన్సుల దురాక్రమణను నిరసించడానికి వీలుగా సంఘటనలు జరిగినవి. ముఖ్యంగా ఈజిప్టు తగాదా పరిష్కారం కావడం ఆలస్యమైతే పెట్రోలు సరఫరాలు దెబ్బతినడం, చాలా యూరపియన్ దేశాల ఆర్థికజీవితం భగ్నమైపోవడం జరుగుతుంది. మరొక విశేషం: ఆరబ్ రాజ్యాలలో జాతీయ చైతన్యం, ఏక

(54-పేజీ చూడండి)

విక్టోరియా రాణికి స్నేహితుడైన ఒకానొక యూరపియన్ రాజుగారికి ప్రధాని పామర్‌స్టన్ ఒక ఉత్తరం వ్రాశాడు. ఉత్తరంలో భాష మరీ ఘాటుగా ఉందనిపించి రాణిగారు పామర్‌స్టన్‌ను పిలిపించి "ఫలానా రాజుగారు మనకి స్నేహితుడని తెలుసుగదా! ఎందు కిలాంటి ఉత్తరం రాశా"వని చివాట్లు పెట్టబోయింది పామర్‌స్టన్ సవినయంగా "రాణిగారూ! ఇంగ్లండుకు స్నేహితులూ లేరు, శత్రువులూ లేరు. ఇంగ్లండుకు వున్నదల్లా స్వలాభం మాత్రమే" అని విన్నవించుకున్నాడు.

దీన్ని వివరించవలసిన పనేముంది వేరే!

పెద్దమనిషి

రంగము·1

[బస్సులో భాగం—జనతా కంపార్టుమెంటులా ఉంటుంది లోన — ముందు రెండు సీట్లకీ డన్‌లప్ పరుపులున్నాయి. వెనుకనున్నవాటి కన్నింటికీ పీచువి. మొదట, ఒక డ్రయివరు, మరో ఆయన కూర్చోవేందుకూ ఉంది జాగా—బస్సు వివిధరకాల మనుష్యులతో నిండిఉంది. బస్సు ఆగి ఉంది, కాని ఇంజను పని చేస్తున్నది—శబ్దం తగ్గింది, డబడబమంది—హెచ్చింది - తగ్గింది — గుర్రుగుర్రుమంది ప్రాణంపోయే పులిలా. డ్రయివర్ ఏవో కర్రలు నొక్కుతున్నాడు, లాగుతున్నాడు.]

(వెనుకనుంచి క్లీనర్ గొంతు)

'చోక్' ఇయ్యగురూ.

[డ్రయివర్ ఏవో మరలు లాగేడు. ఇంజను శబ్దం హెచ్చింది. గుర్రుగుర్రుమంది. ఆఖరుసారిగా డబడబలాగి ఆగిపోయింది.]

అంగదా......అడ్డుకడ్డెయ్యిమా......ఎయ్యిమా...

(క్లీనర్ తలుపుతీసుక దిగి దభీమని వేస్తాడు తలుపు) యేసేవా?

క్లీనర్ కేక: యేసేనుగురూ...

డ్రయివర్ (పక్కనున్న కండక్టర్: ఫ్యూయల్ పంప్ ట్రబులిస్తోందేటి మళ్ళా—

డ్రయివర్: (సీరియస్‌గా ఆలోచిస్తూ) ఏటో...

(తలుపుతీసుక దిగి దభీమని తలుపు వేసాడు. ముందుకువెళ్ళి బానెట్ ఎత్తి మర పరిచేస్తూ ఉంటాడు. కండక్టర్ కూడా దిగుతాడు.

నాల్గవసీటులో కూర్చున్నారు—సన్నగా గీసిన తలతో పండిట్‌లాకొనవస్తూ ఒకాయన—ఆయన పిలకలోని వెంట్రుకలు కొన్ని నెరిశాయికాని వయస్సు అట్టే ఉండదు. అతని ప్రక్కని ఒక ముసలావిడ ఉంది, తలమీద సైనుపంచతో—ఆమె ప్రక్కని ముప్ఫయియేళ్ల ఒకావిడ—ఆమె ఒడిలో ఆరేళ్ల కుర్రాడు. ఆ ప్రక్కని పదేళ్ళ అమ్మాయి—పదిహేనేళ్ల అబ్బాయి)

ఆరేళ్ల అబ్బాయి: (బస్సులోని అక్షరాలను చూస్తూ) అమ్మ...ఒసే...అవి చదివేదా?

పండిట్: ఒరే యెగ్గన్నా...మళ్ళా పెంకితనం చేసేవ్....జాగర్త.

ముసలి: ఆఁవరొకే ప్రతిదానికీ...గుంట వెధవానా?

పండిట్: ఊఁ (చిరాకుగా ముఖం చిట్లించి తిప్పుకుంటాడు)

10 ఏళ్ల అమ్మాయి: ఏది, చదూచూద్దాం.

అబ్బాయి: (కూడి పలుక్కుంటూ) దే...ముని...ధ్యా...నిం...పు...ము...

అమ్మాయి: ఆ పక్కది?

కుర్రాడు: బ...స్సు...బస్సు ఆగనిదే దిగరాదు...ఆయి హోయి......అమ్మ ఒసే దిగుతానే...

పండిట్ భార్య: అల్లరిచెయ్యకు నానీ...నాన్నారికి కోపమొస్తుంది.

అమ్మాయి: ఇంగ్లీషులోది చదువమ్మ చూదాం?

అబ్బాయి: నువ్వు చదివేమా చూదాం?

అమ్మాయి: ఓస్...ఇంతేనా నీ చదువు (కూడ పలుక్కుంటూ) ఎల్...ఎ...డి ఐ...యి...స్ లేడీస్—జి...యి...ఎన్...టి...ఎస్...జెంట్స్—

15 ఏళ్ల కుర్రాడు: గొప్పకి చదివేగానే అయిపోలేదమ్మ - తమ్ముడ్ని దబాయించి దానికి-అర్థం చెప్పమ్మ చూదాం?

అమ్మాయి: అర్థం ఎందుకు...చదివేనా లేదా?

అబ్బాయి: (చప్పట్లు చరుస్తాడు నవ్వుతూ)

కుర్రాడు: చదివేగానే అయిపోలేదమ్మ....

అమ్మాయి: నీకు తెలిసినట్టు మహా— (సవాలు చేస్తున్నట్టు చూస్తుంది.)

కుర్రాడు: చెప్పేదా?....చెప్పేదా? జెంట్స్...అంటే (ముందున మంచి దుస్తులలోని వ్యక్తులని చూపుతూ) వాళ్లు-అంటే తగు మనుషులు—లేడీస్...అంటే...లేడీస్ (బస్సు ముందు సీట్లో ఎవరూ కనుపించరు లేడీస్ అనేందుకు) లేడీస్...అంటే...

అమ్మాయి: అయిందా...అయిందా... (చప్పటు చరుస్తుంది.)

పండిట్: ఒసే సులో...అల్లర మానావా దరువు పేల్చేసిదా...వెధవముండా....

(ఇద్దరూ గప్పున ఊరుకుంటారు)

ముసలమ్మ: మారాడితే అదొకటి ధాత నానురా బుల్లిగా-పెట్టిపోసిందేం లేదుకాని—ఆడముండానా - ఇప్పుడే ఏసరదాఅన్నా—రేపు మూడు ముళ్ళూ పడ్డాక అది నోరెత్తుతుందా ఎత్తనిస్తారా?

పండిట్: ఊరుకో ఒసే...బడ బడ బడ...నీ ముసలివాగుడూ నువ్వూనూ-అబ్బ! నీ నోరె ఎక్కువై పోతున్నాది... నేజేసిందేం లేదు కాని—

ముసలమ్మ: (బుగ్గలు నొక్కుకుని) అ...వ్వ!...ఏమిత్రా వాయనా ఆహోయిత్యం—నాది వాగుడంటావ్రా—గుంటముండని అదలించినట్టు అదలిస్తున్నాడమ్మ...తండ్రిలా దొరగను—మొగుడునా దొరగను—ఈకాలానికి కొడుకులచాత చెప్పుదెబ్బలు తినే ఖర్మమ్రటా నాకు—

భార్య: ఊరుకోండత్తయ్యా...వింటే బావుండదు...(భర్తని) మీరు మరీనండి...ఇంత ఉంటే అంత చేస్తారు...

ముసలమ్మ: ఓయమ్మ....నా మొక్కీకేటే....వాడనగాలేంది నేనంతే నే నీకొచ్చిందిలే... అయ్యోతల్లీ... నేపోతే అందరూ సుఖపడుదురుగానుండి. నేనుపోయేను

★ మంథా వెంకటరమణారావు ★

★ పెద్దమనిషి ★

కాదనిమీ అందరికీ...

పండిట్ : (కోపంతో గట్టిగా) అమ్మా ఇంక ఊరుకుంటావా ? జంజాలు తెంపుక పొమ్మన్నావా ?

(కిసుక్కుమనక అందరూ ఊరుకుం టారు)

అబ్బాయి : (మెల్లగా) అమ్మా...దిగు తానే...

(ఆమె కోపంగా చూస్తుంది)

అబ్బాయి : (చిటికిన వ్రేలు చూపుతూ) ఒకటి కొస్తున్నానే...

భార్య (తల్లి) : ఇస్...బస్సు వెళిపో తుంది అనక వెదుదుగాని—

(వెనుక సీటులో తలపాగా, చేతికర్రతో, చుట్ట కాలుస్తున్న ఒక నాయుడు-ఎర్ర టోపీ కానిస్టేబులు-అతని ప్రక్కని మరొక పండుమీసాల నాయుడు.)

పాగానాయుడు : (కానిస్టేబులు వేపు చాలాసేపునుండి చూస్తూఆఖరికి) బాబుగారెక్కడికి కెళ్తున్నారేటి?

కానిస్టేబులు : (ముఖం మరింతసీరియస్‌గా పెట్టి కూర్చుంటాడు).

ముసలినాయుడు : యెక్కడికో యెళ్తారు నీకేల? బాబుగారికి బోల్డు పన్లుంటాయి. యెక్కడెక్కడికో యెడుతూ ఉంటారు.

(డ్రయివర్ ధబాల్న బానెట్ వేసివచ్చి సీట్లో కూచొని, తలుపు మళ్ళా ధబాల్న వేసి ఏవో మరలు లాగుతాడు—కండక్టర్ కూడా కూచుంటాడు.)

(డ్రయివర్ : అంగదా...యాం డిల్ కొట్టు.

(క్లీనర్ హాండిల్ కొడతాడు. ఏమీ కాదు—ఇంకోసారి కొడతాడు—గుర్ గుర్ మని ఊరుకుంటుంది)

కండక్టర్ : (తాటిల్ పెట్టుగుర్రూకొంచం (క్లీనర్ మరోసారి హాండిల్ కొడతాడు.. తిరిగి అదే జరుగుతుంది

(ముందునున్న రెండు సీట్లలోనూ-ఒక సీటులో వరుసలుఅమెరికన్ జాకెట్టు,హవాయి ఫాంటు వేసుకుని గాగుల్సు పెట్టుకున్న 30 ఏళ్ళ యువకుడు అతని ప్రక్కని తెలటి ఖద్దరుబట్టలలోని వ్యక్తి, పేపరు చదువుతూ-అతని ముఖం కానరాదు-ఆయన ప్రక్కని ఆ పేపరేచూస్తూ, తెలటి చేనేత లాల్చీ, పంచ, జరీకండువాలో, నల్లటి వ్యక్తి-మధ్య వయస్కుడు-ఆ ప్రక్కని ఖరీదైన సూటు, లెదర్ హ్యాండ్ బ్యాగ్‌తోనూ పాతికేళ్ళ అందగాడు, ఏజెంటులా కాన వస్తూ—

వారికెదురుగానున్న సీటులో: జీవితాన్ని బాగా అనుభవించినట్టగపడే ఏభై ఏళ్ల వ్యక్తి ఆయన ప్రక్కని-ఉంగరాల జుత్తు, చేతికి బంగారపు గొలుసు గడియారం, లోబాడీకాన వస్తూ కళ్ళీలాల్చీ, షెరాయితో వ్యాపారస్తునిలా కానవస్తున్న ఒకాయన—

ఆయన ప్రక్కని అందరికన్నా ఆకర్షణీయుడయిన 30 ఏళ్లు దగ్గరదగ్గరుండే వ్యక్తి కూర్చున్నాడు.-జీవితాన్ని చాలా చూసినట్టుండే ముఖం. న్యాయం ఆముఖంలో తాండవిస్తున్నట్టు ఉంటుంది. కళ్లకి గోల్డు ఫ్రేము కళ్ళద్దాలు-చేతికి ఖరీదైన వాచీ-మంచి పంచా, లాల్చీ వేసుకున్నాడాయన కాళ్ళకి సింపిల్‌గా, (బాటా చెప్పులు) ఆయనని 'మూర్తి' అనుకుంటే సరిపోతుంది-

గాగుల్సు యువకుడు: There you find the specimen of an orthodox, ill-bred and unsophisticated Indian family—

(పేపరు చదివేఆయన అది దించి ప్రక్కనున్న ఆయన్ని చూస్తాడు-అతడు రాజకీయవేత్తలా ఉన్నాడు ఖద్దరు టోపీతో. మళ్ళీ పేపర్ చదవడంలో మునిగిపోతాడు. అతని ప్రక్కనున్న ఆయన, ముఖం ముందుకు తెచ్చి ఎవరూ, అని చూస్తాడు)

గాగుల్సు : (కళ్లతో పండిట్ వైపు చూపుతూ) They...

(తెలుగులోకి మారి) అటువంటి సం

పారాలెన్నో ఇండియాలో-ఒక సరైన ప్లాన్? పిల్లలకి ఒక క్రమ శిక్షణా? వాళ్ళ మన స్తత్వాల నర్థంచేసుకోడమా? వాళ్ళ పొరపాట్లకు సానుభూతి చూపడమా? ఏమీ—ఏమీ.... లేదు-తండ్రి ముఖంమీద ఎప్పుడూ చిరాకు, చీదర...తల్లి ముఖంలో ఎప్పుడూ దుఃఖం, దైన్యం. తండ్రి నోరువిప్పితే తగని తిట్లు, చీవాట్లు తల్లి నోరువిప్పితే తండ్రిమీద ఫిర్యాదులు-ఇవీ, ఈరోజు తెలుగుబాలుడు, తెలుగు బాలుడేం భారతీయ బాలుడు, అనుభవించేది ప్రతిరోజు...తన భావి శిక్షణా కేంద్రం అనబడే ఇంట్లో - ఇంక చూడండి-భావిభారతవీరు లెలా ఉంటారో! ఏమంటారు మాస్టారూ?

జరీకండువా ఆయన: (పెదవులు విరిచి "ప్చ్" అని ఎటో చూస్తూ ఒక చిరునవ్వు వదిలి. మన కెందుకన్నట్టు వెనుకకు చేరబడి, రాజకీయ వేత్త చూస్తున్న పేపరులోకి చూస్తూ) రివిన్యూమంత్రి గారికి ఆనాలుగు ముక్కలూ చెప్పేయ లేకపోయేరూ?

పేపర్ ఆయన: వరసయ్యకి చెప్పవల్సిందంతా చెప్పడం కాలేదు-చూసేరుకదూ... ఆరోజు...ఏవిఁటి...ఆరోజు తనయింటికి డిన్నర్ కి పిలిచేడు—నేను కాస్త ముందే వెళ్ళేను—అప్పుడే ముఖ్యమంత్రి దగ్గరనుండి వచ్చేడు—ఇద్దరం 'గోల్డుఫ్లేకు' సిగరెటు కాలుస్తూ పిచ్చాపాటీ మాటాడేం—ఇక అసలు సంగతి చెప్దాం అనుకుంటూఉంటే వెనవడి, వర్క్సుమంత్రి లేదూ ఆ వెంకట రెడ్డి, అతగాడూ, ఆ విఠల్ రావూ వచ్చి కూర్చున్నారు. డిన్నరయ్యేక కూడా వదు లేనా? (కొద్దిగా ఊరుకొని) ఇక్కడ లాభం లేదూ అంటే ప్రధాని వరకూ వెడతాం కొని ఊరుకోమండోయి—

(ఏజెంటు విస్తుపోతూ ప్రక్కకి చూస్తాడు—ఎదురుగానున్న ముసలాయన, గోల్డుఫేయినాయన, పేపర్ ఆయన్ని చూడాలనే ఉద్దేశమైనా, పేపర్ అడ్డుగా ఉండడం వలన దానికేసి చూస్తూ ఉంటారు)

జ: కం: మీరుమాత్రం వదిలకూడదు—

పేపరు: అంతవరకూ అక్కర్లే. వరసయ్య చేసేస్తాడు—

(మౌనం)

జ. కం: ఏం ఎండ? ఏం ఎండ! ఈ ప్రాంతాలలో మనుషులకి నీళ్ల సదుపాయమన్నా చేయిస్తే!

పేపరు: ఇదే వచ్చేసారి అతగాడ్ని కల్సినప్పుడు చెపదాం అనుకుంటున్నాను—ఏం మంత్రులో...ఏం మనుష్యులో—నే చెప్పేవరకు చిన్న మీరు జెప్పినవిషయం అతడికి తెలీదట...

జ. కం: నిజం!?

పేపర్: అయినా వాళ్ళకీ ఊపిరిసలపని పనులాయె—స్వయంగా ప్రతి చిన్న సంగతీ తెల్సుకోడమూ కష్టమే — ఉన్న మాట అనాలికదూ—

జ. కం: అదీ నిజమేలెండి...మరి మీలాటివారుకూడా పూనుకోనిదే—

పేపర్: ఆఁ...ఏదో—(ఒక్కసారిగా) ఎవరిదీబొమ్మ... జయప్రకాష్ కదూ! పోల్చుకోలేకపోయేనెస! ఎంతచిక్కిపోయేడయ్యా మనిషి? ఉఁ?

జ: కం: అలా నేవుంది—

పేపర్: ఉండడమేమిటి—ఆ మధ్య నిజేనతడ్ని కలిసినప్పుడెలా ఉండేవాడని—ఈ బొమ్మచూసి నేనే పోల్చుకోలేకపోయేనంటేనమ్మ!

ఏజెంటు: వాటర్ బాటిలుంటే ఎవరన్నా ఇస్తారా?

(అందరి ముఖాలలోకి చూస్తాడు—ఎవరూ మాటాడరు)

గాగిల్సు: (చిరునవ్వుతో) It seems all are sailing in the same boat.

ఏజెంటు: (నిరాశగా చేరబడి దూరంగా చూస్తూ) అక్కడేవో చిన్న పాకలు కానొస్తున్నాయి—అక్కడకాని...



దసరా ఉత్సవసందర్భంలో మద్రాసు తిరువళ్ళిక్కేణి కళామండపంలో నృత్యప్రదర్శన లిచ్చిన దేవీరాధ, కుమారి కమల.

గోల్డు. ఫే: ఇదంతా ఎడారిలాటిదే గా అండి...ఏసాయంత్రానికో ఆ ఊరునుండి లారీ నీళ్ళు తెచ్చి వీళ్ళకి సర్దుతారు—ఎలా బతుకుతారో పైనున్నవాడికి తెలియాలి—

గాగిల్సు: My! ఈ వేల వేల ఎకరాల భూమి నీటిస్పర్శలేక బీటలువారి ఇలా పడి ఉండడమే! నీరులేక మనుష్యులు ప్రాణాలు పోగొట్టుగోడమే—ఇంత దుఃఖాన్నిచ్చే సంగతి వేరే ఉందా?

(ఎవరూ మాటాడారు)

డ్రయివర్: ఎందుకుబాబూ - అయిపోయింది-ఈ డబ్బెమైళ్లు రెండు గంటలలో దుల్లగొటేనా? ఆ పాటి ఓపిక సెయ్యండి—అంగదో - ఈ రెంచీ పట్టుకెళ్ళమీ - ఆవట్టు బూజుసెయ్య కొంచం- ప్లగ్ వొయిరు సరిగున్నాయో లేనో సూసి-

(క్లీనర్ రెంచితీసుకుని బానెట్ ఎత్తుతాడు)

కండక్టర్: ఏటి గురూ...మూడు రోజులయి ఇదే ట్రబులు బండి-మా సెట్టి సికాకయిపోతున్నాది—బాబు లెవరూ బోం చెయ్య లేదు—

డ్రయివర్: ఏం బల్లో! ఏం వానర్లో! వానర్ (Owner) గారికి సెప్తే యింటేనా? నిన్న నాకు మా సెట్టి సిరెత్తుకొచ్చింది—బండి కండీషన్లో ఉంచరు-డబ్బొళ్లి పోరా వాల-'ఓవరాలింగ్' సెయించమంటే యింటేనా? కొత్తరింగులు పడాల-బండీ మనం సెప్పినట్టివాల—ఏం? అంగదా? అయిందా? కొట్టు మీ యాంపిల్!

(క్లీనర్ హేండిల్ కొడతాడు—వరసగా నాలుగయిదుసార్లు కొడతాడు-ఏమీ లాభం ఉండదు)

గోల్డు॥ ఫే॥: (ఆప్యాయంగా) ఏమండి డ్రయివర్ గారూ-ఏం ట్రబు లిస్తోందేంటి?

డ్రయివర్: ఏటో బాబూ-

గో॥ ఫే॥: 'ప్యూయల్ పంపా?'

డ్రయివర్: యిప్పుతే కొని తెల్దు-

(దూరంనుండి మరోబస్సు వస్తున్నశబ్దం)

క్లీనర్: 'మారిస్' ఒస్తోందా ఏఁవిటి గురూ....

డ్రయివర్ అఖ్కరేదస్-

జ॥ కం॥ ఏమండీ-మనం ఆ బండిలో పోతే? డ్రయివర్-ఆపవయ్యా ఆ బండిని-

డ్రయివర్: ఎందుకుబాబూ — ఒక్క నిమిషంపని-ఆ బండిని తోసేస్తాను సూడండి-

జ॥ కం॥ ఏం చూడ్డమా అది దాటిపోతే సాయంత్రంవరకు మరోబండి లేదు-ఆపవయ్యా బాబూ-

డ్రయివర్: అఖరేదు-ఒంటి గంటేసరికి తమ నక్కడ దించేనా?

(బస్సుదగ్గరవుతుంది-దాటిపోతుంది)

గాగుల్సు: Now we are in a state of exile-How thrilling!

★ పెద్దమనిషి ★

(డ్రయివర్ దిగుతాడు-
మళ్ళా బానెట్ ఎత్తుతాడు)

50 ఏళ్ళ వ్యక్తి: పేపర్ కొంచెం ఇప్పిస్తారా ?

పేపర్ || క్షమించాలి...ఒక్క నిమిషం ..

జ|| కం|| మరి మన ప్రాజక్టుగురించి ఏం జేసింది మంత్రివర్గం ?

పేపర్ || ఏం జేస్తుంది! చూస్తున్నాం. దర్యాప్తుచేస్తున్నాం అంటుంది-

జ|| కం|| అలా అంటూనే నెలలూ, ఏళ్ళూ దాటిపోతున్నాయి. చూడగా మన ప్రాంతం వేపు చిరికన్ను వేసినట్టుంది-

పేపర్ || అది ఈ సంవత్సరంలోగా ఫైసలు అయిపోతుందిలెండి-అదే నరసయ్యగారికి గట్టిగా చెప్పేను-

జ|| కం|| ఏమో మరి-

పేపర్ || కాదూ అంటే వచ్చే ఎలక్షనకి చూడమూ ... వీళ్ళ సంగతంతా...మళ్లా అక్కడెలా కాలు పెడతారో...

జ|| కం|| అది నిజమే లెండి—కాని మీరి విషయంలో గట్టిపట్టు పట్టారా మళ్ళా వాళ్ళేదో ఈమాటా, ఆమాటా చెప్తే లొంగిపోకూడదు.

పేపర్ : వారు చెప్పాలయ్యా-('మూర్తి' అని సాంకేతికంగా అనుకుంటున్నాయన బస్సునుండి బయటికిచూస్తూకూర్చున్నాడు. మధ్యమధ్యని ఓసారి లోపలికి దృష్టిసారించి ఓసారి అందరినీ తల తిప్పుచుండానే కళ్ళతో చూసి మళ్ళా బయటకుచూసి ఆలోచనలలో మునిగిపోతున్నాడాయన. ఆయన ముఖం గంభీరంగా ఉంది.)

ఏజెంట్: కండక్టరు గారూ మీదగ్గిర 'వాటర్' ఉందాకొంచం.

కండక్టర్: లేవు బాబూ రేడియేటర్లోకి రెండుగేలాల (gallons) నీళ్లున్నాయి. నిండా తొక్కు.

(క్లీనర్, కండక్టరుకేసి అనుమానంగా చూసి, ముందుసీట్లోని నీటిడబ్బాని తీసుకపోయి, నీరు రేడియేటర్లో ఒంపుతూ ఉంటాడు.)

క్లీనర్: ఇంజన్ సానా బాయిలయిపోయిందిగురూ. యెంత దాహం. రెండు గేలాలూ తాగేస్తాదిగావాల.

గాగిల్సు: (చిరునవ్వుతో) Man! A creature of circumstances (సిగరెట్ కేస్ తీసి) కాల్చుకోవచ్చా? (సిగరెట్ పెట్టె నాలుగువేపులా తిప్పుతాడు. అనుజ్ఞకోసం. ఎవ్వరూ జవాబివ్వరు. అతడు కాల్చినా కాల్చకపోయినా తమకేనన్నట్టు -కాని 'మూర్తి' ఇటుచూసి 'సరే' అన్నట్టు తల కొద్దిగా ఊచుతాడు) అందరికీథాంక్స్! (మూర్తికి సిగరెట్ ఇవ్వబోతాడు.)

మూర్తి: క్షమించండి-కాల్చను.

గాగుల్సు: సిగరెట్టు కాలుస్తే దాహం వెయ్యదు. అయినా మీఇష్టం.

గోల్డు|| ఫ్రె: (ఆప్యాయంగా) కండక్టరుగారూ ఏం ట్రబులిస్తోంది?

కండక్టర్: యేటోబాబూ నిన్నసుకూడా ఇలాగే అయింది. కాని వెంటనే స్టార్టయిపోయింది.

గో. ఫ్రె : ఫ్యూయల్ పంపా?

కండక్టర్ : ఇప్పుడేకాని తెలీదు.

గో. ఫ్రె. : బేరింగు ట్రబులేమీ కాదు కద?

కండక్టర్: ఏటోబాబు...

గో. ఫ్రె : అరగంటలోఅయిపోతుందా?

కండక్టరు: అయిపోవాల నాయంగా.

గో. ఫ్రె. : రెండుకన్నా వెళ్ళిపోతామా?

కండక్టరు: (చిరాకెత్తి) ఏమో తెలీదు బాబూ...

గో. ఫ్రె : అయిపోతుంది-చిన్నట్రబులే-ఏం?

కండక్టర్: (బాగా చిరాకెత్తి) తెలీదు బాబూ-అబ్బబ్బ! (తలుపు తీసుక క్రిందికి దిగిపోతాడు-తలుపు దభీమని వేస్తాడు చిరాకు దానిమీద చూపిస్తూ.)

గాగుల్సు: ఆపాకలేవో కనుపిస్తున్నాయి ఊరుకామోసు-నీరు దొరుకుతుందేమో

గో. ఫ్రె : కాందిశీకులకని ఇళ్లు కట్టేరు. ఊరుకాదు. వాళ్లు ఆరునెలలన్నా నిండా ఉండకుండాపోయేరు.

గాగుల్సు: waste of public funds! ఇదండీ మనసంగతి! నీటవాసనలేని ఈ ఎడారిలో, ఉత్తర దేశంలో ఎక్కడో ఉండే మనుష్యుల్ని తెచ్చిపడేసి బతకండిరా నాయనా అంటే దేనిమీద బతుకుతారు? ఈ భూములు సాగుజేసేవే? ఈఇళ్లకి ఎంతడబ్బు దండగయిందని?

గో ఫ్రె : అక్కడికి మూడు నాలుగు మైళ్లలో చిన్న పట్నం ఉందండి. అక్కడి ముషిసరుకంతా ఇక్కడికి దిగుమతి అయింది లెండి.

గాగిల్సు : ఓహో! అయితే కొంతనయం (వెంటనే, తప్పుచేసినవాడిలా అయి) ఏమిటో ముష్టివాళ్ళు! (నొక్కి) I hate them! (మూర్తి చిరునవ్వు నవ్వుతాడు) మన సంఘం తాలూకు కుళ్లండీ-అది-ఏమంటారు మిష్టర్ ...

మూర్తి: మూర్తి...

గాగుల్సు : మూర్తి గారూ? (మూర్తి చిరునవ్వునవ్వి తలతిప్పుకుని ముఖం గంభీరం చేసుకుంటాడు.)

గో ఫ్రె : అదుగో...ఒస్తున్నారు బస్సుని చూసి...

గాగుల్సు: My! I feel like... I feel like...

(పిడికిలి బిగిస్తాడు-డ్రయివర్ సీట్లో కూచొని, కొన్నిమగలు లాగి)

డ్రయివర్ : కొట్టమో...

గో ఫ్రె : డ్రయివర్ గారూ అంతా సరైనట్టేనా?

పుత్రోత్సాహం

ఒక లక్షాధికారికి లేక లేక, ఎనమండుగురు ఆడపిల్లల తరువాత, ఒక కొడుకు కలిగాడు. అక్కడితో ఆ గృహస్థు, ఆయన కుటుంబం పట్టరాని ఉత్సాహంతో, ఆనందంతో వరస పెట్టి మూడురోజులు ఉత్సవం జరిపినట్టు విందులూ వినోదాలూ ఆర్భాటంగా జరిపించారు.

"అయితే బాబూ, కులదీపకుడు నీ పోలికా, మనవరాలి పోలికా? చెప్పావు కాదు" అన్నాడొక పండు ముసలి.

"ఏదీ ఈ పార్టీల గొడవలో పడి యింకా వాడి ముఖం చూడందే!" అన్నాడు గృహస్థు.

డ్రయివర్ : అంగడా-కొట్టు కొట్టు యోగం.

గో ఛై : ఏఁవండీ-మరింక ట్రబుల్ లేదా?

(క్లీనర్ హేండిల్ కొడతాడు-లాభం ఉండదు.)

గో ఛై : రెండుకల్లా వెళిపోగలమా?

డ్రయివర్ : బాబూ...

(క్లీనర్ మళ్లా కొడతాడు హేండిల్-లాభం ఉండదు)

గో ఛై : మళ్లీ ఏవొచ్చిందే? ఫ్యూయల్ పంపువిప్పి చూసేరా?

డ్రయివర్ : మీకో దండంబాబూ ... కసింత ఎల్లకుంటారా?

(క్రిందకి దిగి తలుపు దభీమని వేస్తాడు. గోల్డు ఛైయిర్మనాయన ముఖం చిన్నది చేసుకుని చేరబడతాడు)

డ్రయివర్ : కాసింతబండిని ఆ సెట్టు కిందికి తోయ్యాల... వోయి నాయుడూ... కొంచెం దిగు...వోయి మీరిద్దరూ దిగండి కాసింత-

నాయుడు : యేటే తోయ్యాల్నా డబ్బిచ్చుకుని ఇదేటయ్యా?

డ్రయివర్ : నువ్వు యిలాగంటే ఎలా సెప్పు నాయుడూ-కసింత సాయం చెయ్యాల గాని-బేగి అయిపోతే బేగిపోతాం-

ము॥ నాయుడు : పెందిలకాడ ఓడిమొగం సూసినామో...కరమ.

(వెనుకనున్న 'సీను' కదుల్తుంది-బస్సు కదిలినట్టు సూచనగా)

జె॥ కం : ఈ హిందీ ప్రవేశ పెట్టడం ఎంత వరకు వచ్చినట్టు?

పేపర్ : (మౌనం)

జె. కం : ఇంక ఇదికూడా ఒస్తే చెప్పక్కర్లా...

పేపర్ : ఇంగ్లీషువాడే మంచివాడు-నేర్చుగో అంటే వచ్చినట్టు నేర్చుకున్నాం వాడు పోయినా అది పోలేదు. అదంటే ఇలా పడి ఛస్తూఉంటే నే ఖర్మ! ఇంక మనదీ అనేసరికి ఒస్తుంది ఎక్కడలేని ఇదీనీ...

గాకుల్సు : మాష్టారూ! మీరలా అంటే నే నొప్పుకోను ఆ భాష నేర్చుకోడంవలన మనకి కలిగిన లాభంతో పోల్చి చూసుకుంటే నష్టం కనిపించకుండా పోతుంది. షేక్స్పియర్ని మన భాషలోకి అనువదించండి. ఒరిజనల్లోని మాధుర్యం, అర్థగాంభీర్యం మీకు ఎక్కడి నుంచి ఒస్తుందండి? ఇంక మహాకవులు మధురకవులు అయిన మిల్టన్, షెలీ, కీట్సు, వీరిని చదివి ఆనందించే భాగ్యం ఎలాకలిగిందండీ మనకి-మనకల్చర్, మనవిజ్ఞానం, మన వేదాంతం ఉన్నా, మరింత విశాలదృక్పథం ఎలాకలిగిందండీ మనకి? ఏమంటారు?

పేపర్ : (పేపర్ దించి, ఆయనముఖం లోకి అనోరఖంగా చూసి మాటాడక, మళ్లా పేపర్లో మునిగిపోతాడు)

గాకుల్సు: మీరేమంటారు మూర్తిగారూ మీరు న్యాయమైన మాట చెప్తారు-

మూర్తి: (చూసీ, చిరునవ్వునవ్వి, ముఖం తిప్పుకుంటాడు)

50 ఏళ్లావ్యక్తి: (పేపర్ ఆయనతో) ఆ మధ్య పేజీకొంచెం ఇప్పిస్తారా?

పేపర్: క్షమించాలి-ఒక్క నిముషం-

గాకుల్సు: (50 ఏ॥ వ్యక్తితో) మీరేమంటారు సార్ ?

50 ఏ॥ వ్యక్తి: (కొద్దిగా మౌనం వహించి) అనడానికేముందీ-హిందీ నేర్చుకుంటున్నామని ఇంగ్లీషు మానేయడం నాకేమీ సబబుగా కనుపించలేదు.

గాకుల్సు: There you are...

50 ఏ॥ వ్యక్తి: ఇంగ్లీషులో ఒకదర్జా ఉంది-ఆభాషలో తిట్టినా ఇంపుగా ఉంటుందంటే ఇంక చూసుకోండి-

గాకుల్సు: (ఆమోదంగా పకపకనవ్వుతాడు)

50॥ ఏ: వ్యక్తి అయినా, మా కాలం నాటికీ ఇప్పటికీ సహస్రాంతం తేడాఉంది. ఇప్పుడా స్టాండర్డ్ ఏది? యిప్పటి బి. ఏ. కి మానాటి మట్రిక్యులేషన్ స్టాండర్డ్ కూడా లేదు-ఒకచిన్న అప్లికేషన్ రాస్తే అందులో లక్షా తొంభై తప్పులు చూస్తాం ఈనాడు పడిపోయింది...పోయింది-స్టాండర్డ్ పోయింది...(విరాగిలాకళ్లు పెట్టి, పెదవులు విరుస్తాడు)

ఏజెంటు: ముఖం జాలిగా పెటి పెద్ద గొంతుతో) ఏవండీ - ఇక్కడెక్కడున్నా తాగేందుకు నీరు దొరుకుతుందా?

(ఎవ్వరూ అతనికి జవాబివ్వరు-అంతా మౌనం)

గాకుల్సు: Terrible heat !! (రుమాలు తీసి విసురుకుంటాడు)

గో॥ ఛై: ఇంక ఒంటిగంట కానీయండి, చూదురు...

గాకుల్సు: My!...My!!...

మూర్తి: (ఓసారి అందరి వేపూ చూసి, రుమాలుతీసి తనూ విసురుకుంటాడు)

ముసలమ్మ: ఒరేబుల్లిగా! ఎన్నిగంతలు కొట్టేరొరే...

పండిట్: కొట్టడమేమిటే. నీ మొహం? మనూరనుకున్నావుటే?

ముసలమ్మ: ముసలి ముండాకూతుర్ని... అడుగుతే అంత నోరెందుకొరే...ఊరూ వాడానూ...

భార్య: ఒంటిగంట దగ్గరవుతుందత్తయ్యా

ముసలమ్మ! అపాతిదానికి కొట్టొచ్చినట్టు చెప్పేదు....అయితే బారాదాటి పోయిందికే ఇవేం పాడుబస్సు లొచ్చెయి...వీటిశ్రాద్ధం పెట్ట...మన ప్రాలుద్దానికి ... పిల్లలు సొమ్మసిల్లిపోథారు ... ఆదిబ్బరొట్టి తీసి వాళ్లకి పెట్టి, బుల్లిగాడూ నువ్వూకూడా తినండి——

భార్య: మీరు తినండత్తయ్యా...పొద్దున్నించి పచ్చి మంచినీరు ముట్టలేదు...

ముసలమ్మ: పిల్లలకి ముందు తగలెయ్యే...నాఖర్మ నేనేదో ఏడుస్తాను——

10 ఏ. పిల్ల: ఛీ! దిబ్బరొట్టె నాకొద్దు.

ముసలమ్మ: (బుగ్గలు నొక్కుకుని) ఔరా!

15 ఏ. కుర్రాడు: నేను బస్సులో తినను మామ్మ...

ముసలమ్మ: ఇవేమి రోకే...ఆహోయిత్యపు మాతలు-ఆ తిండికి పిల్లలొదుకే...

భార్య : (దిబ్బరొట్టె మూట తీస్తూ) ఏమిటర్రా ఆ మాటలు-మరీ పెచ్చుపెరిగిపోతున్నారు...

పండిట్: వెధ వ్యాధవ మాదిగ వెధవలు-ఇంక నోరెత్తుతే దరువు పేల్చేస్తాను...

భార్య: ఎవరన్నా వింటే నవ్విపోతారండీ-ఇంతమందిలో ఆ తిట్లేమిటండీ?

పండిట్ : నువ్వు నోరు ముయ్యి ముందు. ఆడముండలు-ఆడముండలు (ఆమె కంట తడి పెట్టుకుంటుంది-పిల్లలు బిత్తరపోయి చూస్తూ

పెద్దమనిషి

ఉంటారు-ఇంతలో ముష్టివాళ్లు బస్సు చుట్టవేస్తారు-వాళ్ళ కేకలు.)

హిందీ: థోడా ధరమ్ కరో బాబా...ఏక్ పైసా కేవ్ బాబా...

తెలుగు: గుడ్డివానికొక కాని ధర్మం చెయ్యి దరమదాతా...దరమతల్లీ...

ఒరియా: మా ... గొ టె పా యి పా దియెమా..మా ప్రూతు మొకంభొలొ కొరిబొ..

(ఒక పైసా ఇవ్వండి. దేవుడు మీకు మేలు చేస్తాడు—)

గాగిల్స్: My! ... ఒక బెటాలియన్ బెటాలియనూ ఒచ్చినట్టుంది...నాకు అసహ్యం...

ఒక ముష్టివాడు: నోటి యేసుకున్న బాబులు.. ఒక అణా యివ్వరా..కళ్లజోడు బాబులు ఓ బేడ యిప్పించరా?

ఇద్దరు ముగ్గురు: నాయిన్నాయినా ... బాబు...బాబు..నాయిన్నాయినా...బాబు ...బాబు...

గో. ఛా: (చెవులు మూసుకుని) అబ్బబ్బ! ఫోండి...ఫోండి....

గాగిల్స్: ఒక్క దమ్మిడీ అన్నా ఇవ్వకండి ఎవ్వరూ ... అసహ్యం... నా కసహ్యం ఇలాటివి!

మూర్తి: (తనకళ్ళు గాగిల్స్ాయన కళ్లతో కల్సుకోగా చిరునవ్వు నవ్వి ముఖం తిప్పుకుంటాడు.)

గాగిల్స్: మూర్తిగారు నాతో ఒప్పుకుంటారనుకుంటాను - సంఘం తాలూకు చీడండీ ఇది...చీడ...కుళ్లు...అబ్బ!...నాకసహ్యం...

మూర్తి: (ఇటు చూడడు ... దూరపు పొలాలకేసి చూస్తూ ఉంటాడు- రుమాలుతో విసురుకుంటూ).

గాగిల్స్: ఒక్క దమ్మిడీ యిచ్చినా ప్రోత్సహించినట్టే వీళ్ళని -

ఒక ముష్టిది: నల్లకళ్ళజోడు బాబూ... ఒక అణా యివ్వనా..నీ తల్లికడుపు సల్లగా.. మారాజువి తండ్రీ....

గాగిల్స్: (చెయ్యి విసురుతాడు పొమ్మన్నట్టు).

జె. కం: ఏమండీ...ఈ ముష్టివృత్తిని నిషేధిస్తూ చట్టం ఏదన్నా ప్రవేశపెట్టరాదూ?

పేపర్: ఆఁ ... అదీ ఏదో అన్నారామధ్య...మళ్ళా అంతా చప్పగా ఊరుకున్నారు.

జె॥కం: అది ఒస్తేనే కాని...అబ్బబ్బ... ఏంగోల...ఒకళ్లిద్దర్ని కూచోపెడితే అంతా కట్టిపోతుంది.

(మిగతాది వచ్చేవారం)

భీషణ ప్రతీకారం

ప్రాచీన గాథాలహరి

పి. గణపతిశాస్త్రి

౧

భీమసేనుడు అధర్మ యుద్ధం చేసి దుర్యోధన చక్రవర్తిని నేలకూల్చివేసిన విషయం స్మరించినకొద్దీ అశ్వత్థామ హృదయం దారుణక్రోధజ్వాలతో దహించుకుపోయింది. తన అప్రతిహతశాసనంతో ఆర్యావర్త రాజన్యులందరికీ రారాజై వెలిగిన దుర్యోధన చక్రవర్తి నిస్సహాయుడై కేవలం ఏకాకిగా యుద్ధభూమిలో ధూళిలో పడి పొరలాడుతున్నాడు! ఎంతటి దుర్దైవ దుర్విపాకం సంభవించింది! అని అశ్వత్థామ ఆ చక్రవర్తి దురదృష్టం తలుచుకొని తోక తొక్కిన తాచులా కస్సుమని బుసకొట్టి నాలుగు వైపులా పరకాయించి చూచాడు.

అంతటా గాఢాంధకారం! కురుక్షేత్ర రణరంగంలో క్షతగాత్రుల హాహాకారాలు భీకర జంబుకాక్రందనాలతో కలిసి మిన్నందుకొంటున్నాయి. కన్ను పొడుచుకొన్నా చూపులానని ఆ భయంకర నిశీథంలో అతనికొక వటవృక్షంమీద రెండు పెద్ద పెద్ద మిడుగురు పురుగులు కనిపించాయి. అశ్వత్థామ పరిశీలనగా వాటివైపు చూచాడు.

అవి మిణుగురులు కావు! భయంకరమైన గుడ్లగూబ మిడిగుడ్లు. ఆ గుడ్లగూబ మర్రిచెట్టు కొమ్మలమీద సుఖంగా నిద్రపోతున్న కాకుల నన్నిటినీ ఒకటొకటిగా సంహరించివేస్తోంది. ఆ భీషణ ప్రతీకారం చూడగానే అశ్వత్థామ హృదయంలో అన్యాయంగా భీష్మద్రోణకర్ణాది కౌరవులను సంహరించిన పాండవులందరినీ నిశ్శేషంగా చంపివెయ్యాలని ఒక భీకర సంకల్పం బయలుదేరింది. వెంటనే తన పార్శ్వంలో నిలబడిన కృపాచార్య కృతవర్మలిద్దరికీ ఆ సంకల్పం తెలియజేశాడు.

“ఎంతటి బద్ధశత్రువులైనా నిద్రలో మైమరచి ఉన్నవారిని సంహరించడం క్షాత్రధర్మం కాదని కృపాచార్యుడతనికి అనేక విధాల చెప్పిచూచాడు.

అశ్వత్థామ నేత్రాలు అంధకారంలో చింత నిప్పుల్లా మెరిశాయి:

“గురువరేణ్యుడనే గౌరవమైనా లేకుండా అస్త్రసన్యాసం చేసిన నా తండ్రిని ధృష్టద్యుమ్నుడావిధంగా తల నరికివెయ్యడం న్యాయమేనా? శిఖండిని ఎదటపెట్టుకొని అర్జునుడు భీష్మాచార్యుని ఆవిధంగా ఓడించివెయ్యడం ధర్మసమ్మతమేనా? పాండవు లేరీతో ధర్మయుద్ధం చేశారు? వారు చేసినవన్నీ అధర్మ యుద్ధాలే! నే నీరాత్రితో పాండవుల శిబిరం అంతా పీనుగుపెంటలతో నింపివేస్తాను! ఆ శుభవార్త రణరంగ ధూళిలో పొరలాడుతున్న దుర్యోధన చక్రవర్తి కెరిగించి నా ప్రభుఋణం తీర్చుకుంటాను. దీనికి నీవిక మారు చెప్పవద్దు!”

అది విని కృపాచార్య కృతవర్మలిద్దరు అతని రోషావేశధాటికి తాళలేక నిరుత్తరులై నిలబడ్డారు. మారుమాటాడక ఆగాఢాంధకారంలో అశ్వత్థామతో కలిసి పాండవ శిబిరంవైపు నడిచివెళ్ళిపోయారు.

దుర్యోధనుడు తొడలు విరిగి నేలపైపడి పోగానే పాండవ శిబిరంలోని వారందరు ఇక యుద్ధం సమాప్తమైపోయింది గదా! అని గుర్రుపెట్టి హాయిగా గుండెలమీద చేతులు వేసుకొని నిద్రపోతున్నారు. ఎక్కడా అలికిడిలేదు. అశ్వత్థామ కృపాచార్య కృతవర్మలతో కలిసి పాండవ శిబిరం సమీపించాడు.

కృతవర్మ కృపాచార్యులిద్దరు ఆ అంధకారంలో పాండవసేనా నివేశానికి కొంచెం సమీపంలో నిలుచున్నారు.

దుర్యోధనుడు నేలమీద పడిపోయి అశక్తుడైనా, హతశేషమై చెదరిపోయిన కౌరవ సేనావాహినికంతటికీ అశ్వత్థామనే సర్వసేనాధిపతిగా నియమించి స్వహస్తాలతో అతనికి సేనా పట్టాభిషేకం చేశాడు.

అశ్వత్థామ తండ్రిని చంపిన ధృష్టద్యుమ్నుని రక్తం కళ్ళారచూచి మరీ నిద్రపోవలెనని నిశ్చయించుకొన్నాడు. నెమ్మదిగా అడుగులు వేసుకుంటూ పాండవ శిబిరం లోపల ప్రవేశించాడు.

ఆ శిబిరంలో ధృష్టద్యుమ్నుడు, శిఖండి మొదలైనవారంతా శయనించే విడుదులన్నీ అతడింతకుపూర్వమే చూచాయగా తెలుసుకొన్నాడు. మెల్లిమెల్లిగా స్కంధావారం సింహద్వారం దాటి లోపల అడుగుపెట్టాడు. అంతలోనే అతని కళ్ళెదురుగా అత్యంత భయంకరమైన మహాభూతం ఒకటి గోచరించింది.

౨

ఆభూతం ఎవరో అశ్వత్థామకు తెలియలేదు. ఆ భూతం ధరించిన పెద్ద శార్దూల చర్మం అంచులనుండి రక్తధార లవిరతధారగా ప్రవహిస్తున్నాయి. హారాలన్నీ నాగుబాముల్లా బుసకొట్టాయి. ఆ భూతం నోరు తెరిచినప్పుడు కోరల కాంతులు నిప్పులు చెరిగిపోశాయి.

అశ్వత్థామకా భూతం ఆవిధంగా అక్కడ ప్రత్యక్షం కావడానికి హేతువేమో తెలియలేదు. క్రమక్రమంగా ఆభయంకర ప్రాణి నోటిలోనించీ నాసికాపుటాలనించీ భీషణాగ్నిజ్వాలలు లేచి నాలుగువైపులా వెలుగులు విరజిమ్మాయి.

అయినా అశ్వత్థామ చెక్కుచెదరకుండా దానిమీద పుంఖానుపుంఖాలుగా బాణపరంపరలు ప్రయోగించాడు. కాని ఎన్ని వాడిబాణాలు ప్రయోగించినా ఆ భూతం ఎక్కడా చెక్కుచెదరినట్లు కనబడలేదు.

అశ్వత్థామ ఒరలోని ఖడ్గం పైకిలాగి చేతికొద్దీ ఆ భూతంమీదికి విసిరివేశాడు. భూతానికి తాకిన ఆ ఖడ్గం కట్టెదూదిపింజలా నేలపై పడిపోయింది. అశ్వత్థామ అంతటితో నిరుత్సాహం చెందక తిరిగి ఒక గద ఆ భూతంమీదికి ప్రయోగించాడు. అదికూడా ఎందుకూ కొరగాకుండా నేలమీద పడిపోయింది.

ఆవిధంగా తాను ప్రయోగించిన ఆయుధాలన్నీ ఎందుకు పనికిరాకుండా పోయేసరికి అశ్వత్థామ ధైర్యోత్సాహాలు సన్నగిలిపోయాయి. లోలోపల పశ్చాత్తాపం ప్రారంభమైంది.

★ భీషణ ప్రతీకారం ★

"ధర్మమార్గం విడిచి ప్రవర్తించే వారిని అధర్మమే నాశ్తి అణిచివేస్తుంది. గోబ్రాహ్మణులను, పసివారిని, మత్తులను, ప్రమత్తులను, నిద్రపోయే వారిని సంహరించడం అధర్మమని ధర్మశాస్త్రవేత్తలాదేశించారు. నేను ధర్మమార్గం ఉల్లంఘించి అధర్మమార్గంలో ప్రవేశించాను. కనకనే నాకిలాంటి ఉత్పాతాలు కనిపిస్తున్నాయి. ఇక ఈ విషమసంధిలో నేనేమిచెయ్యగలను."

అని అశ్వత్థామ ఇక ఏమిచెయ్యడానికీ పాలుపోక అలాగే దిగాలుపడిపోయాడు.

కొంతసేపటికతనికా ఆపద గడిచి బయటపడడానికీశ్వరారాధనతప్ప మార్గాంతరంలేదని తోచింది. ఆత్మశరీరంతో ఆ దేవదేవునికి పూర్ణాహుతి సమర్పించి ఈశ్వరానుగ్రహం సంపాదించవలెనని నిశ్చయించుకొన్నాడు. తాను ఆపద గడిచి బయటపడితే ఈశ్వరుని కాత్మోపహారం సమర్పింపగలనని మొక్కుకొన్నాడు.

అంతలో అతని కెదురుగా ఒక బంగారు వేదిక ప్రత్యక్షమైంది. అది ఒక హోమకుండం. దానినిండా అగ్నిజ్వాలలు దగద్ధగాయమానంగా వెలిగిపోతూ కళ్ళకు మిరుమిట్లు కలిగించాయి.

ఆ వేదికచుట్టూ అరణ్యమృగాల ముఖాలతో భయంకరులయిన ప్రమథగణాలసంఖ్యాకంగా ప్రత్యక్షమైనారు. వారందరు భయంకరంగా సింహగర్జనలుచేస్తూ వికటాట్టహాసాలతో అశ్వత్థామ మీదిమీదికురికారు. అయినా అశ్వత్థామ చలించలేదు.

అతడు తన శస్త్రాస్త్రాలన్నీ ఆ హోమాగ్ని జ్వాలకాహుతిచేశాడు. "నాకు శత్రువులనందరినీ నిశ్శేషంగా సంహరించేశక్తి కలుగుగాక!" అని కళ్ళుమూసుకొని పరమేశ్వరుని ధ్యానిస్తూ ఆ అగ్ని జ్వాలలలో ఉరికి ఆత్మోపహారం సమర్పించాడు. అయినా అతని శరీరం ఎక్కడా కసుగందలేదు. అతడు తామరపూల సెజ్జపై నిలబడినట్టే ఉన్నాడు. అంతలో పరమేశ్వరుడు ప్రత్యక్షుడై అతనిచేతికొక ఖడ్గం అందిచ్చాడు:

"అశ్వత్థామా! శ్రీకృష్ణుడు నిత్యము నన్నారాధిస్తున్నాడు. అతడు నాకత్యంత ప్రీతిపాత్రుడు. అందుచేత అతనికి హితులైన పాండవులు కూడా నాకు సన్నిహితులే. వారికేవిధమైన అపకారము కలుగకుండా నిన్ననేకవిధాలుగా ప్రతిఘటించాను. నీఅస్త్రాలన్నీ ఎందుకు కొరకాకపోవడానికి హేతువిదే!

"అయితే పాంచాలురలో కొందరికీక్షణంతో కాలంతీరిపోయింది. నీవు నా అనుగ్రహం సంపాదించి ధన్యుడవైనావు. నీ అభీష్టం సిద్ధింపగలదు. ఈఖడ్గం నీకు సహాయకారి కాగలదు!"

అని మహేశ్వరుడక్కడే అదృశ్యుడైపోయాడు. కాని అశ్వత్థామకు తెలియకుండా అతని శరీరం ఆవేశించాడు.

వెనకనే నిలిచి ఉన్న కృపాచార్య కృతవర్మలిద్దరు కొంతదూరంనించి అశ్వత్థామ మహాసాహసం తిలకించారు. దగ్గరకువెళ్ళి అతని ననేక విధాల ప్రశంసించారు.

అశ్వత్థామ ఆ భూతంమీద ప్రయోగించిన ఆయుధాలు, హోమ జ్వాలలో ఆహుతి చేసిన ఆయుధాలు అన్నీ తిరిగి అతని రథం మీద ప్రత్యక్షమైనాయి. అశ్వత్థామ ఆ ఆయుధాలతో కొన్నింటిని మళ్ళీ స్వీకరించాడు. కృపాచార్య కృతవర్మలిద్దరూ అతన్ని అనుసరించి వెళ్ళబోయారుగాని అశ్వత్థామ దాని కంగీకరించలేదు. వారినిద్దరినీ సేనానివేశ ద్వారంలోనే తనకు రక్షకులుగా ఉండవలసిందని ప్రార్థించాడు. వారిద్దరు అతని ప్రార్థన ననుసరించి పాండవ సేనానివేశం ద్వారంలోనే నిలబడి పోయారు. గాఢాంధకారం ఇంకా నాలుగు వైపులా బాగా దట్టంగా అలుముకుపోయింది.

3

అశ్వత్థామ మెల్లమెల్లగా అడుగులు వేసుకుంటూ పాండవ శిబిరం లోలోపలికి వెళ్ళిపోయాడు.

ఆ శిబిరంలోని వారంతా గాఢనిద్రలో మునిగి నిశ్చేతనులై పడి ఉన్నారు. అశ్వత్థామ వారి ముఖాలన్నీ పరిశీలిస్తూ ఇంకా లోపలికి వెళ్ళిపోయాడు.

అలాగ కొంతసేపు జాగ్రత్తగా పరిశీలించిన కొంతసేపటికతనికంటి కెదురుగా ధృష్టద్యుమ్నుడు కనిపించాడు.

అతనొక హంసతూలికాశయ్యపై పవళించి హాయిగా నిద్రపోతున్నాడు అతని శయ్యచుట్టూ దీపకాంతులలో తళతళలాడే తెరలు వేలాడుతున్నాయి.

ధృష్టద్యుమ్నుని సుషుప్తి సుఖం చూడగానే అశ్వత్థామ హృదయంలో మళ్ళీ క్రోధాగ్ని జ్వాలలు చెలరేగాయి.

"కౌరవ పాండవులందరికీ అస్త్రవిద్యా గురువైన నాతండ్రి నేను మరణించానన్న దుఃఖంతో అస్త్రసన్యాసం చేసిన అదను కనిపెట్టి ఈ దుర్మార్గుడాయన శిరస్సు ఖండించివేశాడు. ఇలాంటి దురాత్ముడీనాడు హంసతూలికా తల్పంపై శయనించి విజయ గర్వంతో సుఖంగా నిద్రపోతు

న్నావే! కౌరవు లందరు పరాజితులైపో యారని కులుకుతున్నాడు కాబోలును!" అని అశ్వత్థామ అనుకొన్నాడు. ధృష్టద్యుమ్నుని దుష్టముఖం మరిచూడలేకపోయాడు.

కాలికొద్దీ అతని నొక్క తాపు తన్నాడు. ఆదెబ్బతో ధృష్టద్యుమ్నుడదిరిపడి నాలుగు వైపులా చూచాడు. ఎదురుగా అశ్వత్థామ రౌద్రాకారం కనిపించింది.

అశ్వత్థామ వెంటనే అతని కేశపాశం చేతబట్టి నేలమీది కీడ్చికొట్టాడు. ధృష్టద్యుమ్నుడు నేలమీద పడిపోయాడు.

అశ్వత్థామ అతని గుండెలమీద బలంగా మోకాలానించి కూర్చున్నాడు. పిడికిలితో అతని ముఖంమీద ముష్టిఘాతవర్షం కురిపించాడు. ఆ ఆఘాతాలతో ధృష్టద్యుమ్నుని కొక్కమారుగా బాగా మెలకువ రావటము, అంతలోనే స్పృహతప్పిపోవడము కూడా జరిగిపోయాయి. తరవాత కొంతసేపటికి ధృష్టద్యుమ్నునికి కొంచెం తెలివి వచ్చింది

అశ్వత్థామ దారుణాఘాతాలతో అతని శరీరంలో జవసత్త్వాలన్నీ ఉడిగిపోయాయి. అలాగే అలిసి సొలిసిపోయిన చూపుతో అశ్వత్థామవైపు చూచాడు.

అంతలో అశ్వత్థామ తన వింటినారి తీసి అతని కంఠాని కురిబిగించాడు. ధృష్టద్యుమ్నుని ఒక పశువును చంపి వేసినట్లుగా చంపి వేయబోయాడు.

ధృష్టద్యుమ్నునికి కొంతసేపటి వరకు ఎంత ప్రయత్నించినా నోటమాట పెగల్లేదు. కాని ఎలాగో అలాగ గొంతు సవరించుకొన్నాడు:

"గురుపుత్రా! నీవునన్నొకపశువును సంహరించినట్లెందుకు సంహరిస్తావు! నీ నిశిత ఖడ్గంతో నా శిరస్సు ఖండించివెయ్యి! ఆ విధంగాచేస్తే నాకు పుణ్యలోకాలకు పోయే భాగ్యం కలుగుతుంది! నాతుది ప్రార్థన తోసివెయ్యకు!" అని డగ్గుత్తికతో ఎంతో దీనంగా బతిమాలుకొన్నాడు

అలాగ డగ్గుత్తికతో అతిదీనంగా ప్రార్థించినా అశ్వత్థామ హృదయం కరగలేదు:

"గురుద్రోహీ! అంతటి గురుద్రోహం చేసినవానికి పుణ్యలోకప్రాప్తి కలుగుతుందనుకున్నావా? నీవెంతో నీచంగా నీగురువును సంహరించివేశావు! కనుక నీవూ నీచమరణం పొందవలసిందే!"

అని చెప్పి వింటిత్రాటతని కంఠం తెగిపోయేటట్టు గట్టిగా బిగించి మోకాలిపోటులతోను పిడికిలిపోటులతోను అతని శరీరం అంతా ఒక మాంసపుముద్దగా మార్చి వేశాడు

వెంటనే స్కంధావారం నించి తిరిగి వచ్చాడు. తనరథం ఎక్కి వింటినారి తిరిగి వింటసంధించాడు.



'జీవిత ప్రతిబింబం"
(చిత్రకారుడు : ఎ ఆర్. కృష్ణ. ఇటీవల మద్రాసు, మ్యూజియం హాలులో ప్రదర్శింపబడిన వీరి చిత్రములలో ఇదొకటి)

అంతలో ధృష్టద్యుమ్నుని సేనాగారంలోని వారంతా ఆసందడివిని మేల్కొని హాహాకారాలు చేస్తూ అటుఇటు పరుగెత్తుకుపోయారు. దూరం దూరంగా రథంలో వెళ్లిపోతున్న అశ్వత్థామను ఎవడో క్రూరరాక్షసుడై ఉండవచ్చునని ఊహించి వెంటనే అతని వెంటబడ్డారు.

అశ్వత్థామ అలాగే శిఖండి, ఉత్తమౌజుడు, యుధామన్యుడు మొదలైన ద్రుపద కుమారులనందరినీ సంహరించివేశాడు.

అయినా అతని భీషణప్రతీకారదాహం సమసిపోలేదు. అక్కడ కట్టిన వందలకొలది గుర్రాలను, ఏనుగులను నిశ్శేషంగా సంహరించి వేశాడు.

ద్రౌపదీ కుమారుల విడిది ప్రవేశించి ద్రౌపదీదేవి కుమారుల నయిదుగురినీ గాఢనిద్రలోనే కుత్తుకలు నరికి చంపి వేశాడు.

అతి డెంత వెదికినా పంచపాండవులు, కృష్ణుడు ద్రౌపది మొదలైయున్న ముఖ్యులు కొంతమంది కనిపించలేదు.

అతని క్రౌర్యం చవిచూచిన పాండవ స్కంధావారంలోని సైనికులంతా కట్టకట్టుకొని అతనిమీద విరుచుకుపడ్డారు కాని అశ్వత్థామ వారి నందరినీ తన బాణాగ్ని జ్వాలలలో భస్మం చేసి వేశాడు.

వారందరూ అతని తీవ్ర బాణ ధాటి కోర్వలేక పాండవ స్కంధావారాని కనతి దూరంలో నిలబడిన కృతవర్మ కృపాచార్యులకు శరణాగతులైనారు.

అయినా ఆ ఇద్దరికీకూడా ఆదౌర్భాగ్యులపై దయకలగలేదు. హతశేషులై మిగిలిన వారి నందరినీ కృపాచార్య కృతవర్మ లిద్దరు ఒక్కరు మిగలకుండా అందరినీ నిశ్శేషంగా సంహరించివేశారు.

౪

ఆ అర్ధరాత్రి సమయంలో దుర్యోధను డలాగే ఏకాకిగా పడిఉండి అసహ్య వేదనతో అటు ఇటు పొరలాడుతున్నాడు.

అశ్వత్థామ కృతవర్మ కృపాచార్యులతనిని సమీపించి సగౌరవంగా ఆ చక్రవర్తి పార్శ్వంలో కూర్చున్నారు.

★ భీషణ ప్రతీకారం ★

దుర్యోధన చక్రవర్తి దుర్దశచూడగానే ఆ ముగ్గురి హృదయాలు శోకభారంతో కుంగిపోయాయి.

అశ్వత్థామ హృదయం క్షోభితమయ్యిపోయింది:

"మహాప్రభూ! అనేక విధాలుగా నన్ను పోషించిన నీవీవిధంగా దుర్దశపాలై ధూళిలో పొరలాడుతూంటే నేనింకా జీవించి ఉన్నాను! నేను నీకొక సేవకుడ నేనా!"

"నీవు రణరంగంలో మరణించి వీరస్వర్గం చేపట బోతున్నావు. నేనంతటి పుణ్యానికి నోచుకోలేదు! కాని నీకు మనః ప్రియమైన కార్యం నెరవేర్చానని మాత్రం కొంచెం సంతోషంగా ఉంది.

"నీవీ శరీరం విడిచి స్వర్గలోకం చేరుకోగానే మాతండ్రి ద్రోణాచార్యులనుకలుసుకొని, ఆయనతో ద్రోహియైన ధృష్టద్యుమ్నుని శిరస్సు తుత్తునియలుగా ఖండించి వేశానని చెప్పి, నాకు బదులుగా ఆయనను గాఢంగా కౌగలించుకొని, సాష్టాంగ నమస్కారం చేయవలసిందని ప్రార్థిస్తున్నాను. రణరంగంలో మరణించిన మిగిలిన బంధుమిత్రుల నందరినీ వేరు వేరుగా అడిగినానని విన్నవించ వలసినది."

అని చెప్పి దుర్యోధనుని కర్ణాల కమృత సేచనం చేస్తూ పాండవ శిబిరంలో తాను సంహరించిన వారి పేరులన్నీ వరసగా ఏకరువు పెటాడు.

ఇంకా తన సాహసకృత్యాలన్నీ అతి వినయంగా ఆ చక్రవర్తి ప్రేమాలనివేదించాడు.

దుర్యోధనుని హృదయం ఆ భీషణప్రతీకారవృత్తాంతం వినగానే కొంచెం సేద దేరింది:

"గురుపుత్రా! నీవు చేసినట్లుగా భీష్మ ద్రోణ కర్ణ శల్యులలో ఎవరైనా చేయగలిగారా? నీవు నాకత్యంత ప్రియమయిన వార్త నివేదించి నిబుణం తీర్చుకొన్నావు. మిమ్మల్ని అందరినీ తిరిగి స్వర్గంలో కలుసుకొంటాను."

అని వికసిత నేత్రాలతో ఆ ముగ్గురి ముఖాలు మాస్తూ అలాగే ప్రాణత్యాగం చేశాడు.

తరవాత ఆ ముగ్గురు దుర్యోధన చక్రవర్తి మృతికెంతో విచారించారు. తిరిగి తమరథాలెక్కి వెళ్ళిపోయారు.

అశ్వత్థామ తాను సంకల్పించిన భీషణ ప్రతీకారం నిర్విఘ్నంగా నెరవేరింది గదా! అని సంతృప్తిసూచకంగా ఒక దీర్ఘ నిశ్వాసం విడిచిపెటాడు. ★

మారిన మనసు

సముద్రానికి దగ్గరగావున్న ఆ బంగళాలో ఆవేళ చాలా కోలాహలంగా వుంది. ప్రొద్దుటినుండి అతిథులకోసం ఎన్నో ఏర్పాటు చేస్తున్నారు. అరవిందకు ఆ రోజు కాలేజీ శెలవైనందున తానే స్వయంగా దగ్గరవుండి అన్నీ సక్రమంగా చేయిస్తున్నది. హాల్లో రంగుల ఎలక్ట్రిక్ బల్బులు పెట్టేందుకు బల్ల వేసుకు ఎక్కినా అవి చేతికి అందక అవస్థపడుతూంది.

అప్పుడే మెట్లెక్కి పైకివచ్చిన సుధాకర్ ఆమెను చూసి చిరునవ్వుతో అన్నాడు:

"అవి అందుకోడానిక నీ వింకా కొంచం పొడుగు ఎదగాలి అరవిందా."

గిరుక్కున వెనుదిరిగి అంది అరవింద:

"హమ్మయ్య! సమయానికే వచ్చావు. ఇందాకటినుండీ తిప్పలు పడుతున్నాను వీటితో. కాస్త బల్బులు వేసి పెడుదూ."

సుధాకర్ సంతోషంతో అంగీకరించాడు ఆ పని చేసేందుకు. ఆ ఇంట్లో స్వంతమనిషిలాగే మెలగుతాడు అతను. వారిలో ఒకడుగా కలసిపోవాలనే అతని కోరిక. అతనికి ఆ ఇంట్లో ఎప్పుడూ సుస్వాగతమే. సుధాకర్ "లా" చదువుతున్నాడు మంచి స్ఫురద్రూపి. అంతేకాకుండా చదువులోనూ, ఇతర విషయాల్లోనూ తెలివైన సుధాకర్ అంటే ఆ ఇంట్లో అందరికీ అభిమానం, అనురాగమూను. ముఖ్యంగా ఇంటి యజమాని అయిన ప్రొఫెసర్ గారు మాత్రం అతని మంచితనాన్ని, సద్గుణాలనీ చూసి చేరదీశారు. సుధాకర్ ఇంటరునుండీ ఆ ఊళ్లోనే చదువుతున్నాడు. అతను ఏ వూరివాడో! ఎక్కడినుండి వచ్చాడో, తల్లిదండ్రులెవరో ఎవరికీ తెలియదు. ప్రొఫెసర్ గారు ఆ విషయం అడిగినప్పుడు కూడా అతను సంకోచించాడు. అంతే. మళ్లీ ఆయన ఆ విషయం ప్రస్తావించలేదు. అతని మంచి మార్కులు చూసి స్కాలర్ షిప్ కూడ ఇప్పించారు.

ప్రొఫెసర్ గారమ్మాయి అరవింద, సుధాకర్ ఇంటర్ నుండి క్లాస్ మేట్సు. వారిద్దరూ చాలా స్నేహంగా వుంటారు. సుధాకర్ తీరిక సమయాల్లో వీరింట్లోనే కాలం గడుపుతాడు. అతనికి ఇక్కడ చాలా చనువు.

ఆవేళ ప్రొఫెసర్ గారింటో లక్ష్మీపూజ జరిగింది. ఆ సాయంత్రం అరవింద తన స్నేహితులను టీపార్టీకి ఆహ్వానించింది. అందుకే అంత కోలాహలం. సుధాకర్ ని ఏదేనా సహాయం చేయడానికి త్వరగా రమ్మని ముందురోజే చెప్పింది.

క్రమంగా సంధ్యచీకట్లు అలుముకుంటున్నాయి. పిల్లగాలులు మెల్లగా వీస్తూంటే కొంపౌండులోని పారిజాతపూవులు సొమ్మసిల్లి రాలిపోతున్నాయి. అతిథులు ఒక్కొక్కరే వస్తున్నారు. అరవింద మందహాసంతో ఎదురేగి వారిని ఆహ్వానించి సుఖాసీనులను చేస్తూంది.

సుధాకర్ ఇంకా ఆ కలర్ లైట్లు అమర్చడంలో సతమతమవుతున్నాడు. అంతలో అక్కడికొక మందహాస సుందర వదనారవిందం వచ్చింది. అతని కళ్లు తళుక్కున మెరిసి అటు చూశాడు. ఒక యువతి వయ్యారంగా నడుస్తూ వస్తూంది. ఆమెలో సామ్రాజ్ఞినుండే దర్పం, సౌందర్యం, గాంభీర్యం మూర్తీభవించినట్లున్నాయి. సుధాకర్

కుమారి
కోకా ఇందిరాదేవి

తాను చేస్తూవున్న పని మరచి, చుట్టూవున్న వాళ్లు ఏమైనా అనుకుంటారనైనా లేకుండా అటువేపే కొద్ది నిముషాలు చూస్తూవుండిపోయాడు.

లోపలనుండి వస్తున్న అరవింద ఆమెను చూసి చేతిలోని ట్రే బల్లపైనుంచి గబగబా వాకిట్లోకివచ్చి అంది "రా ప్రతిమా రా! బయటే నుంచునిపోయావేం? ఇక్కడెవరూ కొత్తవారులేరు సిగ్గుపడేందుకు." అని చేయిపుచ్చుకుని లోనికి తీసుకువెళ్ళి సోఫాలో కూర్చుండబెట్టింది.

పని పూర్తి చేసికూడా టేబుల్ పై బొమ్మలాచూస్తూ నుంచున్న సుధాకర్ ని చూసి అంది. "సుధాకర్! ఈవిడే నేను నీకు మొన్న చెప్పిన అమ్మాయి ప్రతిమ. కొత్తగా వచ్చిన తాసిల్దారుగారి అమ్మాయి. మన కాలేజీలోనే జాయినయింది." అని తిరిగీ ప్రతిమవైపు తిరిగి సుధాకర్ నికూడా పరిచయం చేసింది.

అతను మేలుకున్నట్లు బల్ల దిగివచ్చి "ఓహో! అలాగా" అంటూ ఆమెకు నమస్కరించాడు. ప్రతిమకూడా ప్రతినమస్కారం చేసింది చిరునవ్వుతో.

అక్కడి వారంతా కబుర్లు చెప్పుకుంటూ నవ్వుకుంటున్నారు. అరవిందా, ప్రతిమా కూడా ఏవో చెప్పుకుని కిలకిలా నవ్వుల్లో మునిగిపోయారు.

సుధాకర్ కి వేమీ తెలియడం లేదు అతను ఊహాప్రపంచంలో తేలిపోతున్నాడు. అబ్బా! ఈమె నిజంగా ప్రతిమలాగానే వుంది. ఎప్పుడో చిన్నతనంలో కథల్లో చదివిన దేవతాస్త్రీవలె ఎంతసుకుమారంగా వుంది ఆ నడకతీరు. నిజంగా ఆమె నవ్వుతూంటే నవరత్నాలు రాలినట్టే. ఆ నవ్వు గదిలో వెయి వజ్రాల కాంతి నింపినట్లయింది. ఇక ఆ సుందరి కన్నీరు నింపితే ఎలా వుంటుంది? ఎవరికోసం ఆమె కంటి ముత్యాలు రాలుస్తుందో, అతను మహా గొప్ప అదృష్టవంతుడవుతాడు.

అతని ఆలోచనల్ని చెదరగొడుతూ అంది అరవింద. "చూశావా ప్రతిమా? సుధాకర్ ఎక్కడున్నా అతని మనసుమాత్రం చదువుమీదే లగ్నమై ఉంటుంది. ఎప్పుడూ పాఠాల్ని గూర్చే ఆలోచిస్తూంటాడు. అందుకే పరీక్షల్లో ఫస్టుమార్కులు అతనివే."

"అవునే, మీ వద్దనుండి నేనూ నేర్చుకోవాలనుకుంటున్నాను." నవ్వుతూ అంది ప్రతిమ.

సుధాకర్ ఆడపిల్లలా సిగ్గుపడిపోయాడు. తను అన్యమనస్కంగా వుండడం వీళ్లు గ్రహించారని బెదరాడు. అయినా తనలో తెలియని ఆనందం, గర్వం పొందాడు. కొద్దిగా ముఖం పైకెత్తి వారికేసి చూపులు నిలిపి అన్నాడు. "అలా అనకండి. నేను అంతటి గౌరవం పొందడానికి తగనేమో" ప్రతిమా, అరవిందా అతనివైపు వింతగా చూసి, మళ్ళీ తెప్పరిల్లి ఏవో కబుర్లలోకి దించారు సుధాకర్ ని.

రాత్రి ఎనిమిది గంటలు దాటింది. అతిథులు చాలామటుకు వెళ్లిపోయారు. ప్రతిమకూడా వెళిపోయింది తను కారెక్కి. ప్రొఫెసరుగారు వచ్చేవరకు వుండి శెలవు తీసుకుని, తానూ తన గదికి బయలుదేరాడు సుధాకర్.

సూర్యుడు అస్తమించిన చాలాసేపటివరకూ ఆకాశంలో సంధ్యారాగం నిలచిపోయినట్లే, ప్రతిమనిష్క్రమణానంతరం

మారిన మనసు

కూడా సుధాకర్ హృదయంలో ఆమె సౌందర్యం నిండిపోయింది. ఆమె మూర్తి అతని హృదయంలో చెరగని ముద్రవేసింది. ఆ అందాల రాశిని, స్మృతిపథంనుండి ఎలా తొలగించుకోవాలో తెలియక ఆరాటపడుతున్నాడు.

ఆనాటినుండి తరుచూ అరవింద ఇంటికి వస్తూండేది ప్రతిమ. ఒక్కోసారి సుధాకర్ ఆసమయంలో అక్కడుండేవాడు. అతనితో ఎంతో ధారాళంగా, చనువుగా మాట్లాడేది ఆమె. వారు ముగ్గురూ తమ కాలేజీ, పాఠాలు, సినిమా ప్రపంచంనుంచి రాజకీయాల దాకా గంటలకొద్దీ తర్కించుకొనేవారు. ప్రతిమ సుధాకర్ తెలివి తేటలకు ఏమీ తీసిపోదు. పట్టుదల ఎక్కువ. ముఖంలో అదోమాదిరి గర్వం, అహంభావం తొణికిసలాడుతుంటుంది. ఏదేనా వాదించి తానే నెగ్గాలనే స్వభావం గలది. కొన్ని సమయాల్లో ఆమె మనసు నొచ్చుకుంటుందేమో అని ఆమె తీర్మానాలను ఆమోదించేవాడు సుధాకర్.

ఇంత తెలివైన సుధాకర్ ప్రతిమకు లొంగిపోవడం అరవిందకు బాధ కలిగించేది. కానీ ఏమీ అనలేక తన సలహా అడిగినప్పుడు మాత్రం ఉభయపక్షాలకు సంబంధించినట్లు, "అంతేనేమో" అనేది మెల్లగా. అరవింద సహజంగా, నెమ్మదైనది. చూపులకు ప్రతిములాగ విద్యుల్లతవలె మెరవకపోయినా, ఆమెలో చూడచక్కని అందం, ముగ్ధత్వం ఇమిడివుండి, సహజమైన ఆకర్షణవుంది ఆమె స్నేహమయి. ఓర్పు, సహనం ఆమె సొత్తు సుధాకర్ ప్రతిమతో చాలా సన్నిహితంగా మసలడం ఆమెను కలతపరిచేది. ఇదివరకు ప్రతినిత్యం తమ ఇంటికి వచ్చే సుధాకర్, ఇప్పుడు ప్రతిమ ఇంటికే దారి తీస్తున్నాడు. తనతో, ఆమెతో ఒక్కలాగే సంచరిస్తున్నాడు. అతని ప్రవర్తన అర్థం చేసుకోలేకుండావుంది తను. "ఒకవేళ ప్రతిమను ప్రేమిస్తున్నాడేమో! అప్పుడు నేనేం చేయాలి? చాలాకాలంనుండి నేనే అతన్ని ప్రేమిస్తున్నానని చెబితేనో? ఎలా చెప్పడం? ఒక స్త్రీ తనంతట తాను అలా బయల్పడితే, అతనేమనుకుంటాడు? అయినా, లోకువయిపోనూ? అయితే మనసులో వాంఛ తెలియజేయకుండా, నా ఆశల్ని చంపుకోడమేనా కర్తవ్యం? పోనీ నాన్నగారితో చెప్పిస్తే. అయ్యో! ముందు అసలాయనకు ఎలా చెప్పడం? పోనీ ఆయనే అడిగితే ఎంత బాగుండును?" ఈ సమస్యలతో హృదయంలో నే పోరాడేది అరవింద.

సుధాకర్ అందచందాలు, తెలివితేటలు చూసి ప్రతిమకూడ అతనంటే అభిమానం, అనురాగం ఏర్పరచుకుంది. తన అభిరుచులకు తగినవాడుగానే కనిపిస్తున్నాడామెకు. అతన్నే చేపడితే తన ఆశయం నెరవేరుతుందేమో అనే భావన కలిగింది.

ప్రతిమ తలిదండ్రులకు ఏకైక సంతానం, గారాలపట్టి; ఆమె మాటకు ఎదురులేదు. ఎంతంటే అంతే. ఆమె తల్లిదండ్రులు వివాహం చేసుకోమని చాలా రోజులనుండి ప్రాధేయపడుతున్నారు. ఆమె "ఊఁ" అంటే వేయిమంది వచ్చి వాలే పరిస్థితులున్నాయి. గానీ ఆమె "ఇప్పుడే కాదు" అని కాలం జరుపుతూంది. ఇప్పుడు తాను అడిగితే సుధాకర్ నిరాకరించడని ఆమెకు పూర్తి నమ్మకం కుదిరింది. ఈ విషయం అతనితో నిశ్చయించుకునే పెద్దలకు చెబుదామని ఉపక్రమించింది. ఆమె ఏదేనా తలుచుకుంటే, నిర్భయంగా, సూటిగా ప్రశ్నిస్తుంది. ఆ వేళ సాయంత్రం అతను రాగానే అంది.

"మీతో ఒక ముఖ్య విషయం మాట్లాడదలిచాను సుధాకర్."

"అంటే...", తెల్లబోయి అర్థోక్తిలో ఆగాడు.

"అంటే... పైకి రండి చెబుతాను," అంటూ డాబా పైకి తీసుకు వెళ్ళింది అతనిని.

అక్కడ, తను అనుకుంది సూటిగానే అడిగి అంది, "ఇందు కేమీ అభ్యంతరం లేదుగా? సమ్మతిమేనా?"

ఆ అమృతవాక్కులకు అతని సందేహాలన్నీ పటాపంచలైనాయి శశిబింబంలాంటి ఆమె ముఖం చూస్తూంటే మనస్సు పాలసముద్రమయి, కన్నులు విచ్చిన పూరేకులైనాయి. ఈ సంతోష తరంగాల్లో కొద్ది క్షణాలు మూగవాడయ్యాడు. అతని కంతా ఇంద్రజాలంలా వుంది తాను ప్రతిమతో కలసి. మెలసి వున్నా, అమాంతం ఇంత అదృష్టవంతుడవుతాననుకోలేదు. పెదవుల మీద చిన్న నవ్వుతో సమాధానం ఇచ్చాడు.

"నా హృదయం విప్పి తెలుసుకున్నట్లు నీవే అడిగావు ప్రతిమా! నీకే అభ్యంతరం వుంటుందేమో అని నేను అడిగేందుకు సంకోచించాను."

"దేనికి నా అభ్యంతరం?" నిష్కర్షగా అడిగింది, ప్రతిమ.

'ఇక్కడ నా విషయం, వివరాలు కొన్ని చెప్పాలి నీకు. నా స్థితిగతులు తెలుసుకుని

నీవు నిర్ణయించుకోవాల్సి ఉంటుంది. ఇది ఒకనాటి సంబంధం కాదుగా...."

"అంటే. సరిగ్గా చెప్పండి." అదేదో తక్షణం తెలుసుకోవాలన్న ఆత్రుతతో అడిగింది.

సుధాకర్ చెప్పుకుపోతున్నాడు.

"నాకు ఆస్తి పాస్తులేమీ లేవు. ఈ చదువే నా కాధారం. ముఖ్యంగా నీకు చెప్పాలిసింది. నేను హరిజన యువకుడిని. విద్యమీది వ్యామోహంచేత, ఎన్ని అవాంతరాలు వచ్చినా ఎదుర్కొని, కడతేరుతానని మా తల్లికి వాగ్దానం చేసి, పూనుకొనివచ్చాను. కొందరి పుణ్యాత్ముల దయకు పాత్రుడనై ఇప్పటికి ఇంతటివాడనవగలిగాను. ఇంతవరకూ ఈ సంగతిని గుప్తంగానే వుంచాను..."


ఒక లిప్తపాటు ప్రతిమ గంభీరత వహించింది. ఊర్ధ్వముఖంగా చూస్తూ వుండిపోయింది. కుటుంబ శ్రేయస్సు, వంశ గౌరవం మంటకలుపుతున్నావని ఘోషించింది ఆమె హృదయం! ఈ సంగతి ఇంటో తెలిస్తే, ఎంత రగడఅవుతుందో ఊహించుకోలేకపోయింది. అతనిపై ఒకవిధమైన ద్వేషభావం వుదయించింది. తనను నమ్ముకుని, తనమీద ఆశలుంచిన తల్లిదండ్రులను అన్యాయం చేసి ఇందుకు ఎలా సమ్మతించడం? అయినా ఆ మాట తనకే బాగా లేదు. ఇంకెలా సహకరించగలదు? ప్రతిమ ఈ తలపోతలనుండి ఒక ఒడ్డుకు చేరి అంది.

"సరే ఈ విషయం నాన్నవాళ్ళకు తెలియజేస్తే..." అంటూ అసంపూర్ణ వాక్యంలోనే తన సంశయాన్ని వ్యక్తపరిచింది.

ఆమెలోని కలవరపాటు గ్రహించిన సుధాకర్ అన్నాడు, "ఆ! బాగా ఆలోచించి నిర్ధారణ చేసుకో.

ఈమాటలు పైకిధైర్యంగాఅన్నాడేకాని, లోపల దిగులుగా నేవుంది. అసలు ఈసంగతి ఎందుకు బయటపెట్టానా? అనే భావం బయలుదేరింది. మళ్ళీ నిజం దాచడంకంటే, సత్యం చెప్పటమే మంచిదని ఇంకో మందలింపు కలిగింది

ఈచర్చ జరిగినతర్వాత, ప్రతిమ వద్దనుండి పిలుపు అందేవరకూ అటు వెళ్ళకూడదని నిశ్చయించుకున్నాడు సుధాకర్. ఆనాటి ఆమె ప్రవర్తన ముఖకవళికలనుబట్టి, కార్యం సానుకూలం కాదనే గ్రహించాడు. కాని ఎక్కడో ఆశారేఖలు పొడచూపుతున్నాయి. మొదటిచూపులోనే ప్రతిమను తన హృదయేశ్వరిని చేసుకోవాలని వాంఛించాడు. ఆ ప్రథమవీక్షణం ఎటువంటిదో కాని అప్పటినుండి ఆమెకు తనయెడలో చోటు చేసి అనురాగం పెంచుకున్నాడు. ఆమె



లేపాక్షి శిల్పసౌందర్యం

—ఫోటో: డా॥ ఆర్. ఆర్. కె. మూర్తి.

తప్ప తనకింకో లోకమే లేనట్లు అనుక్షణం కలలుకనేవాడు. నవీనవాతావరణం, నవీన పద్ధతులలో పెరిగి, విద్యాసంస్కారం గల ప్రతిమ, ఇలాంటి చిన్న విషయాలను ధైర్యంగా ఎదుర్కొని, ప్రేమకోసం నిలబడగలదని ఆశించాడు.

ఈసంఘటన అతడిని పూర్తిగా పిచ్చివాడిని చేసింది. కాలేజీ కూడా మానేసి తన రూం, కిటికీలో కూర్చుని సముద్రం కేసి వెర్రిగా చూసేవాడు. స్నేహితుల బలవంతాన కాలేజీకి వెళ్ళినా బుర్ర సరిగా పనిచేయక తిరిగీ రూం చేరేవాడు.

ఈ స్థితిలో కొంతకాలం గడిచింది. పరీక్షలు దగ్గరపడుతున్నాయి. సుధాకర్ టేబుల్ ముందు కుర్చీలో కూర్చుని, ఎంతకీ లొంగని మనస్సుని స్వాధీనంలోకి తెచ్చి పుస్తకం తీసి బలవంతంగా దృష్టి నిలిపి, చదవడానికి యత్నం చేస్తున్నాడు.

అంతలో అతనికి క్యారియర్ తెచ్చే కుర్రాడువచ్చి, "బాబూ! ఈ జాబు మీకివ్వమని ఎవరో ఇచ్చారు," అంటూ ఓ గులాబీరంగు కవరు అందించాడు. ఆ గుర్తుగా అందుకుని అడ్రసు చూశాడు సుధాకర్. తనకే. ప్రతిమదస్తూరి. హృదయం ఎగిరిగంతేసింది. అయినా అందులో ఏవార్త వుంటుందోనని ఆరాటపడ్డాడు. పరిపరివిధాల అనుమానాలు కలిగించే మనసుతో కవరు విప్పి చదువనారంభించాడు.

డియర్ సుధాకర్,

ఆరోజు సంఘటన మీకు అనుకోని పెద్ద విఘాతం కలిగించినందుకు ఎంతో చింతిస్తున్నా. నిమ్నజాతివారైన మీతో మన దాంపత్యానికి మా పెద్దలు అంగీకరించరని తెలిసి, ఆ విషయం వారితో ప్రస్తావించలేదు. మాది సనాతనాచారాలతో కూడిన కుటుంబం" నాకా పూర్వపద్ధతులూ, నమ్మకాలూ పూర్తిగా లేకపోయినా, అయినవారి మనస్సులు కష్టపెట్టడానికి సమ్మతించలేక పోతున్నాను. ఇందుకే, నా ప్రేమను త్యాగంచేసి నేను మెడికల్ పూర్తిచేసిన మా శాఖ వ్యక్తిని వివాహం ఆడేందుకు సిద్ధపడ్డాను. ఇందులో నా స్వార్థంతప్ప విశిష్టత ఏమీ

★ మారిన మనసు ★

లేదని మీ రూహించవచ్చు. అందుకు నేను బాధ్యురాలిని కాదు. ఈ నా చర్యను దయతో క్షమించి, సహృదయంతో ఆశీర్వదించమని కోరుతున్నాను. మంచి వేళ మనకు పరిచయమైంది. అలాగే స్నేహితులుగానే విడిపోగలమని ఆశిస్తున్నాను. త్వరలో శుభలేఖ పంపుతాను.

ప్రతిమ.

ఈ లేఖ చదివి అతను భారంగా నిట్టూర్చాడు. తనకిక జీవితంలో వెలుగు లేదని అనుకున్నాడు. తొందరపడి ఊహాసౌధాలు నిర్మించుకోడం వెర్రితన మనిపించింది. రెండుకళ్లూ గట్టిగా మూసి కుర్చీలో వెనక్కి జారపడ్డాడు.

"సుధా బాబూ" సన్ననికంఠం వినిపించి తలుపు చప్పుడయింది.

కానీ సమాధానం చెప్పే స్థితిలో లేడు. మళ్ళీ మళ్ళీ ఆ గొంతుకే సున్నితంగా వినిపిస్తోంది. ఈ సమయంలో తన ఏకాంతానికి భంగం కలిగిస్తున్నందుకు విసుగూ, కోపమూ జనించాయి. కానీ అదీ వ్యక్తపరచలేకపోయాడు. "తలుపు తీసేవుంది లోనికి రావొచ్చు" అనిమాత్రం అన్నాడు కదలకుండా.

"అలా వున్నావేం? వంట్లో బాగా లేదా?" అడిగిందా కంఠం.

భారంగా రెప్పలు మూస్తూ, తీస్తూ తెరిచాడు. సరిగా సర్దుకు కూర్చుని ప్రక్కన కుర్చీ చూపించి అన్నాడు కనుబొమలు పైకెత్తి.

"కూర్చో అరవిందా. ఏం? ఇలా వచ్చావు? ఒక్కదానివేనా?"

"ఆ! ఏం రాకూడదా?"

"అలా అనలేదు. ఎప్పుడూ లేంది....."

"ఇప్పుడొచ్చాను నీ రూముకి."

....

"నీవు చాలా మారిపోతున్నావు సుధాకర్!" తలదించి చీరకుచ్చెళ్లు చూసుకుంటూ అంది.

విషాదంగా నవ్వి అన్నాడు "అలా కనిపిస్తున్నానేమో!"

"ఏమో ఏంటి? స్పష్టంగా తెలుస్తూంటే. అన్నిట్లో పూర్తిగా మారిపోయావు. నీ తీరే వేరయింది. మనోవ్యాధితో సగమవుతున్నావు."

"నాకేం మనోవ్యాధి అరవిందా?"

"ఇంకా రహస్యంగా వుంచాలని వ్యర్థప్రయత్నం చేయకు సుధాకర్! నాకు అన్నీ తెలుసు. కుల గోత్రాల మీద నమ్మకమున్న ప్రతిమ నిన్ను కాదన్నదని, నీ భవిష్యత్తుని విషాదాంతం చేసుకోకు. చదువులో కూడా అశ్రద్ధవహిస్తున్నావని విన్నాను. నీ శ్రేయస్సుకోరి నీ మీద అభిమానముగలవారున్నారని తెలుసుకో."

తన చేతినుండి జారి క్రిందపడిన ఆ ఉత్తరాన్ని ఆమెకిస్తూ అన్నాడు సుధాకర్.

"నాలాగే తొందరపడి మాట్లాడుతున్నావు నీవు. నా పూర్తి వివరాలు తెలుసుకో. నీతల్లిదండ్రులు కూడా అంగీకరించలేరు."

ఉత్తరం చదివి బల్లమీదుంచుతూ అంది ఆమె.

"ఇందులో ఉన్నదానికంటే నాకు అన్నీ వివరంగా తెలిపింది ప్రతిమ. మావాళ్ల అనుమతిమీదనే, నేనిక్కడకు రాగలిగాను. నాన్నగారు నాయిష్టానికి అడ్డురారు. ఇన్నాళ్లు మీయిద్దరిమధ్య అడ్డురావడం తగదనే తొలగిపోయాను. కానీ పరిస్థితి నీకు వ్యతిరేకించింది. దీంతో నీవెంత వ్యథననుభవిస్తున్నావో నేను గ్రహించగలను. అందుకే స్త్రీనయివుండీ ధైర్యంతో స్వయంగా నీవద్దకు వచ్చాను."

"వద్దు, వద్దు, ఈ భేషజాలు నీకు. పిచ్చిదానివై పోకు అరవిందా" అన్నాడు సుధాకర్ దృఢంగా.

ఆ స్వరానికి బెదరి కళ్ళనీరు నించింది. పరధ్యాన్నంగావున్న అతడది గమనించలేదు.

ఆమె ఆలోచనలు ప్రతిమవైపు నడిచాయి "ఆ పేరులోనే సౌందర్యం ప్రస్ఫుటమవుతున్నది. ఆమె అతనికి హృదయాధికారిణి ఆమె ఎక్కడ? తానెక్కడ? ప్రతిమను ఎలా మరచిపోగలడు? అతన్ని ఆమె నుండి మరల్చడం తనతరంకాదేమో! ఈ విషయం ఇంత విస్పష్టంగా తెలుస్తున్నా ఆ ప్రయత్నం విరమించలేకుండావుంది తను. గద్గదకంఠంతో అంది:

"ప్రతిమలా నేను అందంగా లేననా సుధాకర్?" ఆమె కన్నీళ్లు చూసి బాధపడ్డాడు. ఆమె తలమీద మృదువుగా చేయివేసి అన్నాడు.

"ప్రతిమ సౌందర్యం నిరంధకుసుమంలాంటిదని తెలుసుకున్నాను. నాకు నీలాంటి స్త్రీయే కావాలి. నా కష్టసుఖాల్లో సమభాగినిగా వుండి, నన్ను ప్రేమించి; నాచేత ప్రేమించబడే అరవిందె నాకు కావాలి. నా సంతోషంలో ఐక్యమయే నీవే కావాలి. నిన్ను ఇంతకాలం అర్థంచేసుకోకుండా నీ కోమలహృదయంలో గాయం కలిగించిన మూర్ఖుణ్ణయాను. నన్ను క్షమించగలవా అరవిందా?" ఆమె రెండుచేతులూ పట్టుకుని తలవంచుకున్నాడు.

తృప్తిగా నవ్వి, మోమెత్తి అతని చూపులతో చూపులు కలిపింది అరవింద. ★

హంగరీ సాహితీపరుల తిరుగుబాటు

1955 వ సంవత్సరం ఉత్తరార్థంలో హంగేరీలో చెలరేగిన రచయితల విప్లవోద్యమానికనేక కారణాలున్నాయి. ఈ తిరుగుబాటు చాలా ముఖ్యమైనది. దీనిలో హంగరీలో ప్రముఖ రచయితలు చాలామంది పాల్గొన్నారు. వీరిలో కమ్యూనిస్టులు తదితరులు కూడా ఉన్నారు.

ఈ విప్లవంతో బాటు దీని పూర్వరంగం కూడా కొంచెం జాగ్రత్తగా పరిశీలించడం అవసరం. హంగరీలో ఏర్పడిన నాజీ ప్రభుత్వం 1945 లో క్రమక్రమంగా మంచు విడిపోయినట్లు విడిపోయింది.

1947-48 సంవత్సరాలలో హంగరీలో రష్యా ఆధ్వర్యంలో బలమైన కమ్యూనిస్టు ప్రభుత్వం ఏర్పడింది. ఈ కాలంలో హంగరీలో ఒక నూతన స్వాతంత్ర్య చైతన్యం వ్యాపించింది. హంగరీ కవి లాజోస్ కొసోక్ తన రచనలలో ఈ స్వాతంత్ర్యం బాగా వ్యక్తీకరించాడు


అయితే ఈ స్వాతంత్ర్యం ఆట్టే కాలం నిలబడలేదు. పూర్వం 1919 లో హంగరీలో ఒకమారు కమ్యూనిస్టు ప్రభుత్వం ఏర్పడింది. కాని అది ఆట్టే కాలం నిలబడలేదు. ఆనాటి హంగరియన్ కమ్యూనిస్టులంతా రష్యాలో తలదాచుకొన్నారు.

తిరిగి హంగరీలో రష్యా సైన్యాలు ప్రవేశించడంతో పూర్వపు కమ్యూనిస్టులంతా హంగరీలోకి తిరిగి వచ్చి అక్కడ కాళ్లు నిలవదొక్కుకొన్నారు.

1947 లో హంగరీలో ఇంకా రాజకీయ స్వాతంత్ర్యం అడుగంటిపోలేదు. అప్పటి ఎన్నికలలో కమ్యూనిస్టులకు వచ్చిన వోట్లు నూటికి 22 మాత్రమే. అయితే ఆ తరవాత కమ్యూనిస్టులు క్రమక్రమంగా రాజకీయాధికారం పూర్తిగా చేజిక్కించుకొన్నారు. క్రమంగా పాశ్చాత్య దేశాల సంస్కృతి అంటే ఏవగింపులు, రష్యా సంస్కృతి ప్రశంసలు ఎక్కువైపోయాయి.

ఈ సమయంలో కమ్యూనిస్టు రచయితలు సంఖ్యాబలంలో చాలా గొప్పవారే కాని వీరు శక్తిసామర్థ్యాలు శూన్యం. వీరంతా కమ్యూనిస్టుపార్టీ ఆదర్శాలాకాశానికెత్తి వెయ్యడం మొదలు పెట్టారు.

చాలామంది రచయితలీ సమయంలో వీరితో ఏకీభవించలేరు. కాని చిట్టచివరికి వీరికి కమ్యూనిస్టుపార్టీ ఆదర్శాలకు తలఒగ్గక తప్పలేదు. హంగరీ, రష్యా ప్రాభవచ్ఛాయల్లో అణిగిమణిగి ఉండడమే దీనికి కారణం.



హంగరీ, తదితర తూర్పుయూరప్ రాజ్యాలు.

ఇక హంగరీ రాజకీయ స్వాతంత్ర్యం నామమాత్రంగానే మిగిలింది. క్రమంగా రచయితలసంఘాలు కూడా కమ్యూనిస్టుపార్టీ అధికారానికి తలఒగ్గకతప్పలేదు. తరవాత తరవాత, కమ్యూనిస్టుపార్టీ సిద్ధాంతాలనుసరించే వారికే గాని మిగిలినవారికెవరికీ రచయితల సంఘంలో సభ్యత్వమే లభించలేదు.

పుస్తకం విక్రేతలకు కాగితాలు, ముద్రాయంత్రాలు సరఫరా చేసే అధికారం ప్రభుత్వము చేజిక్కించుకోడంతో కమ్యూనిస్టుపార్టీ అధినేతల కిష్టంలేని పుస్తకాలచ్చుపడడమే గగనమైపోయింది.

క్రమంగా కమ్యూనిస్టుపార్టీ అనేక మార్గాలద్వారా రచయితలపై సర్వాధికారం చలాయించింది. రచయితలపైన, రచనలపైన నిషేధాజ్ఞలు, బహిష్కారాలు ప్రారంభమైనాయి. గ్రంథాలయాలలోనుంచి నిషేధించిన పుస్తకాలన్నీ తొలగించివెయ్యడం ప్రారంభమైంది.

జోసఫ్ డార్వాస్ 1951 లో జరిగిన రచయితల సమావేశంలో ప్రసంగిస్తూ హంగరీ సారస్వతం ఈనాడు కమ్యూనిస్టు లక్ష్యాలు సంపూర్ణంగా ఆకళించుకొన్నదనీ, బూర్జువా ఆదర్శాలన్నీ పూర్తిగా తుడిచి పెట్టివెయ్యడం జరిగిందనీ సగర్వంగా ఎలుగెత్తి చాటాడు.

ఈ కాలంలో అభ్యుదయ రచయితలెలాంటి రచనలు చెయ్యాలి? అనే సమస్యపై పెద్దపెద్ద వాదోపవాదాలు సాగాయి.

(43-వ పేజీ చూడండి)

దౌ[illegible]ల

అల్లకల్లోలం చె[illegible]రే


ఇటీవల హంగరీలో చెలరేగిన అంతర్యుద్ధము ప్రపంచ ప్రజలను బహువిధాలుగా ఉద్రిక్తపరచినది. కమ్యూనిస్టు పరిపాలన పైన, సోవియట్ ప్రాబల్యంపైన హంగేరియన్ ప్రజలు తిరుగుబాటు చేశారని, సోవియెట్ రష్యా హంగరీమీద దురాక్రమణ జరిపి తిరుగుబాటును అణచివేస్తోందనీ పాశ్చాత్య ప్రజాస్వామిక రాజ్యాలు తీవ్రారోపణ చేశాయి. దాదాపు ఇదే అభిప్రాయాన్ని సమర్థిస్తూ సోవియెట్ సేనలు వెంటనే హంగరీనుంచి వెళ్లిపోవాలని, అక్కడ స్వేచ్ఛగా ఎన్నికలు జరిపించి తమ ఇష్టం వచ్చిన ప్రభుత్వాన్ని ఎన్నుకునే హక్కు హంగేరియనుల కివ్వాలనీ ఐక్యరాజ్యసమితి అధిక సంఖ్యాబలంతో తీర్మానించింది.

హంగరీమీద తాము దురాక్రమణ చేయలేదనీ, హంగరీ ప్రభుత్వం కోరినమీదటే తమ సేనలు అల్లరులలో కలుగజేసుకుని విప్లవ వ్యతిరేకులను అణచివేయడానికి తోడ్పడ్డాయనీ సోవియెట్ ప్రభుత్వం చెబుతున్నది. హంగరీ పరిస్థితిపై సోవియెట్ ప్రధాని మార్షల్ బుల్గానిన్ తమకు వ్రాసిన సుదీర్ఘ లేఖపై వ్యాఖ్యానిస్తూ భారత ప్రధాని నెహ్రూ ఇతర తూర్పు యూరప్ రాజ్యాలలో జరిగినట్లే హంగరీలో కూడా ప్రజాస్వామిక పద్ధతిని ప్రవేశపెట్టడానికి ప్రయత్నం జరిగిందనీ, కాని ముఖ్యంగా బలమైన నాయకత్వం లేని కారణంవల్ల ఈ మార్పు శాంతియుతంగా జరగలేదనీ, తత్ఫలితంగా అంతర్యుద్ధం జరిగినట్లు తనకు తోస్తోందనీ. అ. భా. కాంగ్రెసు సంఘ సమావేశంలో మొన్న 9 వ తేదీన వివరించారు.

ఈ పరిస్థితిలో హంగరీ పుట్టు పూర్వోత్తరాలను గూర్చి తెలుసుకోవాలనే ఆసక్తి జనించడం సహజం.

'హన్‌గరి' అంటే?


"హన్‌గరి" అనే పేరెందుకు వచ్చింది?



బుడాపెస్టు ఒకనగరం కాదు; డాన్యూబునది కటూ ఇటూ రెండునగరాలు (బుడా, పెస్టు) గా ఏర్పడినది. ఇది 'బుడా' దృశ్యం.

స్వైరవిహారం

న హంగరీ చరిత్ర



బుడాపెస్టులో హంగేరియన్ పార్లమెంటు భవనం. 870 అడుగుల పొడవు, 325 అడుగుల ఎత్తుగల ఈ భవనం ప్రపంచంలోని పెద్ద శాసనసభామందిరాలలో ఒకటి. దీన్ని 1893—1902 సం॥లో కట్టారు.

హూణజాతికి చెందిన కొన్ని తెగలవారు క్రీ. శ. 898 ప్రాంతంలో కార్పేథియన్ పర్వతాలను దాటి హంగరీలోకి ప్రవేశించి అక్కడ ఉన్న వివిధ జాతులవారితో ఏకమయ్యారు. హూణులు ఆక్రమించుకున్న దేశం గనుక 'హూన్‌గర్ద్' (హూణ గృహం) అనే పేరు వచ్చి ఉంటుంది హంగేరియనకు మద్యార్లు అనే పేరుకూడా ఉంది.

హంగరీ ప్రస్తుత వైశాల్యం 35 800 చ. మైళ్లు. జనాభా 90లక్షలు. రాజధాని బుడాపెస్టు. (హంగేరియన్ భాషలో మద్యారోర్ షాగ్)

1918 దాకా హంగరీ ఆస్ట్రోహంగేరియన్ సామ్రాజ్యంలో సగభాగంగా, అస్వతంత్రంగా ఉండేది. ఆస్ట్రియన్ చక్రవర్తి (హాప్స్‌బర్గు వంశీయుడు) హంగరీకి రాజుగా వ్యవహరించేవాడు సామ్రాజ్య విచ్ఛిత్తితో హంగరీ స్వతంత్రమైంది. ట్రయనాన్ సంధి ప్రకారం హంగరీ తన పూర్వపు భూభాగంలో నూటికి 75వంతులను, పూర్వపు జనాభాలో 60వంతులను కోల్పోయింది. స్లొవాకియా, రుతీనియాలు జెకొస్లొవాకియాకు, ట్రాన్సిల్ వేనియా, బానెట్‌లు రుమేనియాకు, బర్గెన్‌లాండ్ ఆస్ట్రియాకు, క్రోషియా, మరికొన్ని రాష్ట్రాలు యుగొస్లావియాకు పోయాయి. ఈ ప్రాంతాలలో హంగేరియన్లు కాని అల్ప సంఖ్యాకులు పలువురున్నారు. కాని హంగేరియన్లు మాత్రమే నివసించే ప్రాంతాలు కూడా పొరుగుదేశాలకు పోయాయి. దీనితో అల్పసంఖ్యాకుల సమస్య ప్రారంభమైంది. రుమేనియాలో 14,80,000 మంది, జెకొస్లొవాకియాలో 7 లక్షలమంది, యుగొస్లావియాలో 5లక్షల మంది హంగేరియను ఉన్నారు. ఆఖరికి అమెరికాలో కూడా 5 లక్షలమంది హంగేరియను ఉన్నారని అంచనా

హంగరీలో నివసించే ప్రజలలో ఎక్కువ మంది మద్యార్ జాతివారు. వీరి భాషను కూడా మద్యార్ భాష అనే అంటారు. మద్యార్లు నూటికి 90మంది ఉన్నారు. మిగతా వారిలో ఎక్కువ మంది జర్మనులు. నూటికి రెండు వంతులు మాత్రమే సొవాక్

హంగరీ చరిత్ర

జాతివారు.

మద్యార్ భాష

11వ శతాబ్దంలో హంగరీలో స్థిరపడిన కాథలిక్ మత గురువులు లాటిన్ భాషను ప్రవేశపెట్టి రాజభాష చేశారు. 18వ శతాబ్దాంతందాకా లాటిన్ భాషయే ప్రధాన సాహిత్య భాషగా ఉపయోగించబడేది. మద్యార్ భాషలో 12వ శతాబ్దానికి ముందు రచించిన గ్రంథాలేమీ దొరక్క పోవడం వల్ల ఆ భాష ప్రాచీన చరిత్ర మనకు తెలియడంలేదు. కాని జాతీయ వీరుల సాహసాలను కీర్తించే పాటలు, యుద్ధగీతాలు ఉండేవని తెలుస్తోంది. క్రైస్తవ మత సంస్కరణ (రిఫర్మేషన్) యుగంలో మద్యార్ భాష బాగా పుంజుకుని జాతీయ సాహిత్యాన్ని సృజించ సాగింది.

1830లో హంగేరియన్ అకాడమీ స్థాపించబడినది

ఈ అకాడమీ కృషి ఫలితంగా ఆ భాష అత్యంతాధునికంగా పరిణమించి సైన్సులో, సాహిత్యంలో, అనువాదాలలో ఉత్తమ గ్రంథాలు వెలువడినవి. ఆ కాలంలోని గొప్పకవులలో ఎన్నదగినవారు అలెగ్జాండర్ పెటోఫీ, జీన్ అరానీ. లిరికల్ కవితా ఇతిహాసిక కవితతో పాటు అనేకంగా ఉత్తమ శ్రేణి నవలలు, నాటకాలు కూడా ఆకాలంలో వెలువడినవి

వృత్తులు, పరిశ్రమలు

హంగరీలో ప్రధాన వృత్తి వ్యవసాయం దాదాపు నూటికి 60 వంతులమంది వ్యవసాయంమీద ఆధారపడి జీవిసారు. గోధుమ, రై, బార్లీ, ఓట్లు, మొక్కజొన్న, బంగాళదుంపలు, చెరకు ముఖ్యమైనపంటలు ద్రాక్షతోటలు, ఇతర ఫలవృక్షతోటలు, పొగాకు తోటలుకూడా హంగరీ ఆర్థిక వ్యవస్థలో ప్రాధాన్యం వహిస్తాయి. హంగరీలో ఖనిజసంపద ఎక్కువగా లేదు. తక్కువ జాతి బొగ్గు, లిగ్నైట్, ముడి ఇనుము కొద్దిగా దొరుకుతుంది. కాని బాక్సైట్ అధికంగా దొరికే దేశాలలో హంగరీ ఒకటి. పరిశ్రమలన్నీ ఎక్కువభాగం వ్యవసాయపు పంటల మీద ఆధారపడినవే. పంటలు దెబ్బతిన్న ఏడాది పరిశ్రమలు కూడా నష్టపోవడం కనిపిస్తుంది. బుడాపెస్టు పెద్ద పారిశ్రామిక కేంద్రం.

పూర్వ చరిత్ర

మొదట రోమను, తరవాత జర్మన్ జాతులు, ఆ తర్వాత 898 సం॥ ప్రాంతంలో హూణులు హంగరీని ఆక్రమించుకున్నారు.

(1896 లో హంగేరియను తమ జాతీయోద్యమానికి బలం చేకూర్చేందుకుగాను తమ దేశపు వెయ్యవ వార్షికోత్సవం జరుపుకున్నారు.)

14 వ శతాబ్ద ప్రారంభంలో హంగరీని అంజూ రాజవంశం స్వాధీనం చేసుకుంది. ఈ వంశంలో పేరెన్నికగన్న మొదటి చార్లెసు, మొదటి లూయీ హంగరీని పునర్నిర్మించి గొప్పరాజ్యంగా చేశారు. 1526 లో టర్కిష్ సుల్తాను సులేమాన్ హంగరీపై దండెత్తాడు. హంగరీలో సారవంతమైన మధ్య మైదానం దాదాపు 150 ఏళ్ళపాటు టర్కిష్ పాలనలో ఉన్నది. ఆ తరువాత ఆస్ట్రియన్ చక్రవర్తులు పాలించారు. వీరి పాలన 1918 వరకూ సాగింది. ఆ ఏడు నవంబరు 13 న నాల్గవ చార్లెసు హంగరీని త్యజించాడు. నవంబరు 16 న నేషనల్ కౌన్సిల్ "హంగేరియన్ పీపుల్స్ రిపబ్లిక్" ఏర్పడిందని ప్రకటించింది.

మొదటి కమ్యూనిస్టు ప్రభుత్వం

1918 నవంబరు 19 న బేలా కూన్ అనే హంగేరియన్ కమ్యూనిస్టు నాయకుడు రష్యానుంచి రహస్యంగా హంగరీ ప్రవేశించాడు. బోల్షివిక్కులపద్ధతిలో విప్లవం సాగించడం అతని లక్ష్యం. ప్రభుత్వానికి సరైన సైన్యాలు లేకపోవడం, బోల్షివిక్కుల పద్ధతులలో సుసంఘటితమైన సైనిక సంఘాలు తిరుగుబాటు చేయడం, బూర్జువా పార్టీలన్నీ బలహీనంగా ఉండడం ఈ కారణాలవల్ల బేలాకూన్ నడిపిన బోల్షివిక్ విప్లవం విజయవంతమైంది వీరికి సోషలిస్టులు కూడా తోడ్పడారు. 1919 మార్చిలో హంగేరియన్ సోవియెట్ రిపబ్లిక్ ఏర్పడింది. బేలాకూన్ విదేశాంగ మంత్రిగాను, నియంతగాను వ్యవహరించాడు. మొత్తం 11 గురు ప్రజామంత్రులలో 8 మంది యూదులు. శాసనసభలో కూడా ఎక్కువమంది యూదులే తరవాతకాలంలో యూదులపై జరిగినహింసాకాండకు ఇదొక కారణం కమ్యూనిజం స్థాపన కార్మికులకు ఉత్సాహం కలిగించినా, మిగతావర్గాలకు ద్వేషం కలిగించింది. హంగేరియన్ సోవియెట్ ప్రభుత్వం బయటినుండి, లోపలినుండి బయలుదేరిన ఒత్తిడికి తట్టుకోలేక ఆగస్టు 1 వ తేదీన రాజీనామా ఇచ్చింది. బేలాకూన్ వియన్నాకు, అక్కణ్ణించి జర్మనీ ద్వారా రష్యాకు పారిపోయాడు.

ఎక్కడికి?

పేకాటక్లబ్ లోంచి, ఒకాయన గంభీరంగా ఆలోచిస్తూ ఇవతలకువచ్చి టాక్సీ ఎక్కాడు.

"ఎక్కడికిసార్?" అన్నాడు టాక్సీవాడు.

"కాస్త ఎత్తుగావుండే కొండమీదకి వెళ్ళి అక్కణ్ణించి కిందికి దూకించెయ్యి కారుని ... నేను ఆత్మహత్య చేసుకోవాలనుకుంటున్నానులే"అన్నాడు జూదరి.

రెండవ ప్రపంచయుద్ధం ముందు

తరవాత అడ్మిరల్ హార్తీ హంగరీలో అధికారం చేజిక్కించుకున్నాడు. హంగరీకి రాజు లేకపోయినా, రాజప్రతినిధి బిరుదుతో వ్యవహరించాడు ఆస్ట్రియన్ రాజు చార్లెసును రాజుగా చెయ్యాలని జరిగిన ప్రయత్నాలను రెండుసార్లు అణచివేశాడు. హంగరీలో వయోజనులందరికీ ఓటింగ్ హక్కు 1913 నుంచీ ఉన్నది. కాని, హంగేరియన్ ఎన్నికలు ఎన్నడూ స్వేచ్ఛగా, పోలీసు పర్యవేక్షణ లేకుండా జరిగిన పాపాన పోలేదు హార్తీ ప్రభుత్వమూ, అతని నాయకత్వాన నేషనల్ యూనిటీ పార్టీ అనే ఎన్నికల పద్ధతిని అనుసరించింది కొన్ని చిన్న పార్టీలు, ముఖ్యంగా సోషల్ డెమొక్రాట్ పార్టీ స్మాల్ హోల్డర్స్ పార్టీ కూడా ఎన్నికల్లో పాలొని కొద్దిస్థానాలు సంపాదించుకున్నవి. అధికారం యావత్తూ భూస్వాముల చేతిలో ఉండేది. ఆరోజుల్లో హంగరీ భూస్వామ్య విధానానికి, అభివృద్ధి నిరోధకత్వానికి పెట్టని కోటగా ఉండేది. హిట్లర్ కంటే ముందే హంగరీలో యూదులపై హింసాకాండ ప్రారంభమైంది హంగరీ హిట్లర్ తో చేతులు కలిపినప్పటినుంచీ ఈ హింసాకాండ తీవ్రతరమైంది కాని జర్మనీనుంచి పారిపోయివచ్చిన యూదుల నెవరూ హంగరీలో తలదాచుకోవడం కూడా జరిగింది. 1944 లో హిట్లర్ హంగరీని ఆక్రమించుకున్న తరవాత యూదులకు ఈ రక్షణ కూడా పోయింది.

మొదటి, రెండవ ప్రపంచ సంగ్రామాల

(56-వ పేజీ చూడండి)

మంత్రాలు: నమ్మకాలు

దొంగలపై సమ్మోహన మంత్రప్రయోగం

ఇప్పటికి 70, 80 సంవత్సరాల క్రిందట కాళహస్తి సంస్థానాధిపతికి రాత్రి సమయాల్లో కడుపులో నొప్పి నిత్యమూ బాధిస్తూ ఉండేది. ఎంతమంది వైద్యులు ఔషధము లిచ్చినా తగ్గలేదు. ఒకప్పుడు ఆస్థానపండితులు రాజాగారితో మా తాతగారి మంత్రపాండిత్యము ఉగ్గడించి చెప్పి వారిని పిలిపించమని చెప్పారు. రాజాగారు కళత్తూరు గ్రామంనుంచి మా పితామహులైన షడంగవేదజ్ఞ శ్రీమాన్ కళత్తూరు విక్రాల రాఘవాచార్యులు గారిని పిలిపించి తమ వ్యాధిని ఉపశమింపజేయుమని కోరారు. మా తాతగారు అది కర్మవ్యాధి అని, కర్మవిపాకము చేసిన ఉపశమిస్తుందని చెప్పారు. తాము దగ్గరఉండి సంస్థాన పురోహితులచేత మహాశాంతి సక్రమముగ జరిపించారు ఆచార్యులవారు మహాశాంతి జరిపించినపిమ్మట, చాలకాలమునుండి పీడిస్తున్న కడుపునొప్పి ఆ రాత్రినుండి ఉపశమించి రాజాగారు యావజ్జీవము సుఖంగా గడిపారు. రాజాగారు ఆచార్యులవారిని సన్మానించి తమ సంస్థానంలో ప్రధాన విద్వాంసులుగా నియమించుకున్నారు మహాశాంతికి పది వేల రూపాయలు వ్యయమైనదని చరిత్రమువలన తెలుస్తున్నది.

మా తండ్రిగారి కాలములో మరొక విచిత్రసంఘటన జరిగినది. మా తండ్రిగారు విద్యారణ్య పంచానన విద్యా వాచస్పతి శ్రీమాన్ విక్రాల రామచంద్రాచార్యులవారు నెల్లూరుజిల్లా, ముత్యాలపాటి సంస్థానములో ప్రధాన విద్వాంసులుగా ఉండేవారు. ఒకప్పుడా సంస్థానాధీశ్వరులు వారి రాజధానిలోఉన్న శ్రీ వేణుగోపాలస్వామి వారికి సువర్ణాభరణములను, రజత పాత్రములను ఏర్పరుపదలచి మద్రాసులో తయారు చేయించమని ఒక ఉద్యోగిని పంపారు. తయారైన పిమ్మట ఆ అభరణాదికములు శుద్ధమైనవేనా, కల్తీ ఉన్నదా అని పరీక్షించిరమ్మని రాజాగారు మా తండ్రిగారిని మద్రాసు పంపారు. మా తండ్రిగారు ఆభరణాలను పరీక్షించడం పూర్తిచేశారు. దేవునికి నగలు సమర్పించవలసిన శుక్లవిదియ ముహూర్తము మర్నాడే. సువర్ణాభరణాలు, రజితపాత్రలు, విలువైన పట్టుబట్టలు అన్నీ తీసుకుని ఆచార్యులవారు రాజాగారి మనిషితోటి మద్రాసునుండి రైలులో బయల్దేరారు. కావలి వచ్చేసరికి రాత్రి పన్నెండు గంటలు దాటింది అమావాస్యకు ప్రక్క రాత్రి యేగాన కటికచీకటి దొంగ్రపొద్దు. స్టేషనునుంచి తమ గ్రామము పది పన్నెండు మైళ్ళదూరము. అడవిలో ప్రయాణము బండివాడితో కలిసి ముగ్గురు ప్రయాణికులు. అందుచేత బండివాడు, రాజాగారి మనిషి "స్వామికి మరొకరోజున సొమ్ములు సమర్పించవచ్చును. ఈ నడిరాత్రి ప్రయాణం వద్దు. తెల్లవారినపిదప బయలుదేరుద" మన్నారు. ఆచార్యులవారు "అలాకాదు. ఈ సొమ్ములు సంస్థానానికి సురక్షితంగా చేర్పించే భారం నాది. పదండి" అన్నారు. ఇద్దరూ బండిలో ఎక్కి కూర్చున్నారు. బండి సాగింది. నాలుగైదుమైళ్లు పోయేసరికి అరణ్యమధ్యంలో ఏడెనిమిదిమంది బడితకర్రలు పుచ్చుకునివచ్చి గుర్రాలను నిలిపారు. కొందరు బండిలోకెక్కారు. "అరిస్తే చంపేస్తా"మని బెదిరించారు. "ఏమిటివి" అని అడిగారు. "కాగితాలపెట్టె" లని రాజాగారి ఉద్యోగి అన్నాడు. "అబద్ధం చూస్తావా? చస్తావు" అని ఒక దొంగ పిడికిటితో తలమీదకొట్టాడు. ఆచార్యులవారిని "ఏమిటవి" అని అడగ్గా "పెట్టె"లని సమాధానమిచ్చారు. "అందులో ఏమున్నా"యని దొంగలడిగారు. "సొమ్ము" లని చెప్పారు. అప్పుడు వాళ్ళు "అరిస్తే చంపు"తామని బెదిరిస్తూ పెట్టెలు, బట్టల మూటలు గింపుకుని వెళ్లిపోయారు. ఆచార్యులవారు అప్పుడు మౌనంగా కొంతసేపు మంత్రపురశ్చరణచేసి దొంగలు పారిపోయిన దిక్కుగా ఉఫ్ మని ఊదారు.

ఇంతలో దొంగలు వెళ్లిన దిక్కునుంచి "బాపనోడా! మా చేతులొంచి మూటలూ పెట్టెలూ తీసుకుపోగలవా? బాపనోడివి, కొడితే చస్తావని చూస్తుంటే వదిలేట్టులేవే" అని ఇలా రకరకాలుగా మాటలు, దెబ్బలూ వినిపించాయి, అంతట ఆచార్యులవారు బండివాణ్ణి, ఉద్యోగిని "మన సామాను తీసుకొద్దాం, రం"డని వెంటపెట్టుకొని వెళ్లారు. వాళ్ళు భయపడుతుంటే 'మీకేమీ భయము లే'దని ధైర్యం చెప్పారు. దొంగలు తమలో తాము ఒకనినొకడు ఆచార్యులవారని భ్రమసి ఒకనినొకడు కొట్టుకుంటున్నారు. ఆచార్యులవారిని చూసి "పుల్లిగా! ఈ మూటలు, పెట్టెలు మీరెత్తుకెళ్లండి. ఈ బాపనోణ్ణి వదిలించుకోనివస్తా" నని చెప్పి మళ్లీ దొంగలు కొట్టుకోసాగారు. ఆచార్యులవారు తమ మనుష్యుల సాయంతో సామాను భద్రంగా తీసుకొని బండిలో

"మంత్రాలు-నమ్మకాలు" శీర్షిక పాఠక మహాశయులను అమితంగా ఆకర్షించింది రకరకాల అనుభవాలతో కూడిన లేఖలు కుప్పలు తెప్పలుగా చేరుతున్నాయి స్థలానుకూల్యాన్ని బట్టి వీలైనవాటిని ప్రచురిస్తున్నాము. వాటిని కొందరు నమ్ముతారు, కొందరు నమ్మరు. కేవలం అనుభవాలవే కాకుండా, మంత్రాల నిజస్వభావం ఏమిటి, వాటికెందుచేత ఆ ప్రభావం వచ్చింది, ఇత్యాది సమస్యలను సహేతుకంగా వివరించి హేతువాదులకుకూడా నచ్చేవిధంగా వ్రాయాలని లేఖకులను కోరుతున్నాము. ఎందరెన్ని అనుభవాలను ఉల్లేఖించినా కొందరు వాటిని త్రోసివేయవచ్చును. కనుక తార్కిక పద్ధతిలో వ్రాస్తే ప్రయోజనం ఉండగలదు. లేఖకులీ విజ్ఞప్తిని గమనించ ప్రార్థన.

★ మంత్రాలు, నమ్మకాలు ★

పెట్టించి ప్రయాణం సాగించారు. వారు ఆచార్యులవారి మంత్రమహిమకు ముగ్ధులై పోయారు తెల్లవారకుండా గ్రామం చేరుకున్నారు. సభలో ఆచార్యులవారి మహిమను సంస్థానోద్యోగి విన్నవించగా రాజాగారువిస్మితులై "త్రేతాయుగంలో శ్రీరామచంద్రుడు నిశాచరులమీద సమ్మోహనాస్త్రం ప్రయోగించినట్లు, మీరీయుగములో నిశాచరులమీద సమ్మోహనమంత్రం ప్రయోగించి విజయంపొందా"రని పొగడినారు. నిర్ణీతముహూర్తానికే భగవంతునికి సువర్ణాభరణాలు, రజతపాత్రములు, పట్టాంబరములు సమర్పితమైనవి

ఈ రెండు ఉదంతములవలన, మహామంత్రములచేత ప్రకృతిశక్తికి మించిన కార్యములు కూడ సుసాధ్యమవుతాయని తెలుస్తున్నది

విక్రాల శేషాచార్యులు
కలికివాయి
(నెల్లూరుజిల్లా)

‘కంఠసర్పి’ వ్యాధికి మంత్రం

నేను కాపురమునకు వెళ్లినది క్రొత్త. మావారు మంత్రాలు నేర్చుకొన్నదీ క్రొత్తే. వారు రోజూ వుదయము లేచి కాలకృత్యాలు తీర్చుకొని స్నానముచేసి 2, 3, గంటలు జపముచేస్తూ వుండేవారు. వాటి శక్తి సంపాదించుటకు బాగా జపము చెయ్యాలనేవారు. తరువాత మావారు మంత్రాలు వేస్తారని తెలిసినవాళ్లందరు, దేనికోదానికి మంత్రాలు పెట్టించుకొని వెళ్లేవారు. వచ్చినవాళ్లు బాధలతో వస్తూ వుండేవాళ్లు తర్వాత కులాసాగ, కనబడేవారు. మా ఆయన పెదిమలు కదుపుతూ, వేపమండ త్రిప్పుతూ వుంటే ఆయనకే పిచ్చెత్తిందేమో అనుకుంటే, వచ్చేవాళ్లకూడా మతిపోయిందా అనుకునేదాన్ని; ఇదంతా ఒక నాటకమనుకునేదాన్ని. ఆయన వూరికే పెదిమలాడించటమేకాని, అమహిమంతా ఆయనత్రిప్పే మండలో వుందేమో అనుకునేదాన్నొక్కొక్కప్పుడు. దీని విషయము తెలుసుకోవాలని, నాలో రాను, రాను, కుతూహలమెక్కువయింది.

ఒక రోజున కంఠసర్పి వచ్చి బాధపడుతూ వున్న ఒక అమ్మాయి మాయింటికి వచ్చింది. అప్పుడు మావారింటిలో లేరు. ఆయనకు బదులుగా నేనే ఒక వేపమండ తెప్పించి, మంత్రము వేసే దానిలాగా మావారు పెదిమలు కదిపినట్లుగనే నేనూ పెదిమలు కదుపుతూ వేపమండ త్రిప్పి పంపివేశాను. వచ్చినామె నేనుకూడా మంత్రము వేస్తాననుకొని తృప్తిపడి వెళిపోయింది. ఆ విధముగా రెండు రోజులు చేసి పంపాను. ఆ రెండు రోజులలో ఆమె ముఖము పరీక్ష చేస్తూనే యుండేదాన్ని.

మొదట నేను చూసినదానికంటే కంఠము వాచి, దవడలు వాచి, మూతి కోతిమూతిలాగా ముందుకు వచ్చేసింది. వాళ్లకు తెలుసు పాపం. రోజు, రోజూ, బాధ ఎక్కువౌతూందని వాళ్లు మావారి పేరు పెట్టి, లేరా, అని అడుగుతూ వుండే వాళ్లు కాని నేను ఆయన భార్య నగుటచే, మొహమాటము కొలది నాముందేమి అనలేకపోయారు. ఆమె ముఖం చూస్తే నాకే భయం వేసింది మతిపోయినట్టయింది. ఏది ఏమైతేయేమి, బాధ భరించేవాళ్లు యింకొకరు కాబట్టి కొంతసేపటకు విషయము మరచిపోయాను. మూడవరోజు కామెకు మాటలేదు, ధారకం లేదు. ఈలోగా అనేక మందులకూడా వాడారు; లాభములేకపోయింది. గాని వాళ్లకు మావారు మంత్రము వేస్తే తగ్గుతుందనే నమ్మకంమాత్రం పోలేదు

మూడవ రోజు నామె తాలూకు వాళ్లు గోలపెడుతూ మా యింటికి వచ్చారు. మా వారింట్లోనే వున్నారు. మావారిని చూచి వాళ్లు అంతా చెప్పటం మొదలుపెట్టారు. నాకు భయం వేసింది. మావారు నేచేసిన పనికి వాళ్లముందు ఏమంటారో అని అభిమానము కొలది ఏదో పనున్నట్టు, లోపలికి పిలిచి, జరిగిన వాస్తవము వారికి చెప్పి, పాపము తొందరగా వెళ్లి చూచి రండని బ్రతిమిలాడుకున్నాను. మావారికి నామీద కోపము వచ్చినా, ముందు జరగవలసిన పని, తొందర పని కాబట్టి కాస్త విసుగుదల కనబరుస్తూ ఆ వచ్చిన వారితో వారింటికి వెళ్లారు. కంఠసర్పి వచ్చిన ఆమెకు మంత్రం పెట్టి వచ్చారు

ఇంటికి వచ్చి యిటువంటి పని ఎప్పటికీ చేయకని, అనవసరముగా నిండు ప్రాణము నిలువునా తీసేదానవని నన్ను మందలించుతూ, ఆమెకు ఆయుర్దాయము ఉండబట్టి మూడవరోజుకైనా నిజమైన మంత్రం పడిందని, భగవంతుని అనుగ్రహము వల్ల, మా గురువుగారనుగ్రహము వల్ల నయమౌతుందని, కంఠసర్పిచాలా ప్రమాదమయిందని చెప్పారు మర్నాడు కూడా వాళ్లయింటికి వెళ్లి మంత్రం పెట్టి వచ్చారు మూడవరోజుకు ఆమెయే మా యింటికి వచ్చి మంత్రం పెట్టించుకు వెళ్లింది మళ్ళీ రాలేదు మళ్ళీ రాకపోవుటచే ఆమె ఏమయినట్లాయని అనుమానము కలుగవచ్చు కొన్నాళ్లకు నేను ఎవరియింటికో పేరంటానికి వెడితే, ఆమె అక్కడకు పేరంటమునకు వచ్చింది ఆమె, నేను, ఒకరి ముఖము, ఒకరు చూచుకొని నవ్వుకున్నాము

ఇది నా కండ్లారా చూచి గూడా మంత్రాలనేవి నాటకమని ఎల్లా అనుకోను

ఎ. జ్ఞానప్రసూనాంబ, మధురాపురం

* * *

“లోకోభిన్నరుచిః” అని ఎవరి అభిప్రాయాలు వారివి కాని ఒక్కమాట మాత్రం నిజము. మంత్రానికి శక్తివుంది

మా పెదనాన్నగారు (శ్రీఖాకోళపు సోమసుందర శాస్త్రిగారు) పురుగు ఊదుటచేత వచ్చే వాపులు, కాళ్ళు బరువెక్కుట, ఇత్యాదివాటికి “తురాయి” అని ఒక మూరెడు కొత్త తెల్లనిగుడ్డను మంత్రించి, ముళ్ళువేసి ఇస్తారు ఇచ్చిన ఒకటి, రెండు రోజులలో బాధతగ్గ సులువుగా తిరుగుతున్న వాళ్లెంతమందో వున్నారు.

వారిలో మా పాలికాపు వీరాస్వామి ఒకడు. పొలంనుంచి వస్తూంటే ఏదో కాలెక్కబోతే విదలించాడు ఇంటికొచ్చే లోపుగా కాలుబరువెక్కి, కాలులాగటం ప్రారంభిస్తే మా పెదనాన్నగారు ‘తురాయి’ మంత్రించి ఇచ్చారు. ఇచ్చిన రెండుమూడు గంటలలో బాధతగ్గి, తనపని తాను చూసుకొన్నాడు

అందుచేత మంత్రానికి ఎంతో శక్తి వున్నది “మంత్రాధీనం తుదైవతమ్” అని సాక్షాత్తు శ్రీకృష్ణపరమాత్మ చెప్పియున్నాడు, చిత్తశుద్ధితో పఠించిన ఏమంత్రమైనా దివ్యమైన ఫలితాన్నిస్తుందంటారు మా పెదనాన్నగారు.

చేబ్రోలు అప్పారావు.
—నిడదవోలు

★ మనిషి-మనిషి ★

చిరిగిన చెప్పులతో, చెదరిన ముంగురులతో, నీరసంతో వ్రేలాడుతూన్న మొహంతో ఇంటిదారి పట్టాడు, సీతారావు. అతనికి వెంటనే ఇంటికి చేరాలని లేదు. వెడితే, 'అది లేదు; ఇది లేదు' అని ఎప్పటి తీరేగదా! 'ఇంటికన్న గుడిపదిలం' అన్నది అతనికివర్తిస్తుంది, గుడికి "ఆఫీసు" అని అర్థం చేసుకుంటే అయినా, సాయంత్రం ఆయిదింటికే, ఆఫీసు తలుపులు మూతపడడంవల్ల విధిలేక ఇంటిదారిపట్టాడు సీతారావు. అడుగులో అడుగేసుకుంటూ ఎత్తుపల్ల నడకతో ముందుకుసాగుతున్నాడు.

ఇంటికి వెళ్ళగానే, పిల్లలు ఏవేవో తెమ్మంటారు. అక్కడికీ, కమల సత్యకాలం మనిషి కాబట్టి, సరిపోతూంది పాపం, ఆమె మాత్రం తనను కట్టుకుని ఏం సుఖపడింది? ఆమె తండ్రి చేయించిన నగలన్నీ సంసారసాగరంలో కప్పేసినా, ఎన్నడూ ఆ మాట ఎత్తలేదు! చిరిగిన చీరలే కట్టుకుని కాలం దొర్లించుకుంటూన్నా, ఎన్నడూ నోరువిప్పి గుడ్డముక్క కొనమనదు

ఇంతకీ సీతారావు తాను మాత్రం ఏం చేస్తాడు? నెలనెలా వస్తున్న నూరు రూపాయలలో, ఒక్కటకూడా ముందు నెల ఒకటో తారీకు చూడదు! సామాన్య మానవుడికి, అందులోనూ, కంపెనీ గుమాస్తాకి వుండే ఈతిబాధలన్నీ అతనికీ వున్నాయి. సీతారావు నడుస్తూ నడుస్తూ తనలో ఇలాగనుకున్నాడు "నేనూ ఓనాడు బాగా బ్రతికిన వాడినే పెళ్ళినాటికి బి ఏ చదువుతున్నాను గొర్రెతోకలాంటి ఈ వుద్యోగంలో చేరతానని కల్లోనైనా అనుకున్నానా? బి ఏ ప్యాసయిన వాళ్ళందరూ నాలాగే వున్నారా?"

సీతారావు మనస్సు తన అధికారి విభీషణరావు సతిమీదికి మరలింది. నిజమే, అయనా బి ఏ ప్యాసయ్యాడు ఆయన జీతం ప్రస్తుతం వెయ్యి. అంతమాత్రాన ఆయన తనకన్న పదిరెట్లు ఎక్కువపని చేస్తున్నాడా? పదిరెట్లు పెద్ద సంసారాన్ని భరిస్తున్నాడా?? పరిపరి విధాల ఆలోచిస్తూ సీతారావు నడక వేగం ఎక్కువ చేశాడు

సీతారావు ఇల్లు చేరుకునేసరికి చిరుచీకట అలముకుంటూంది అతడు గుమ్మంలో అడుగు పెట్టగానే లోనుండి మూలుగు వినిపించి ఆగిపోయాడు

"నాన్నగారు వస్తారమ్మా! బహుశా నీ మందు తేడానికి వెళ్ళివుంటారు. అందుకే ఆలస్యమయింది," అన్న కూతురు విమల మాటలు, అతని చెవులో దూసుకుపోయాయి అతడు ఒక్కక్షణం అలా నిలబడి, జేబులు తడుముకున్నాడు చేతికో చిన్న కాగితంముక్క తగిలింది సీతారావు దాన్ని చేతిలో గట్టిగా పట్టుకుని, చరచరా బజారువైపు నడిచిపోయాడు అతడికి కనబడిన మొదటి మందులషాపులో ఆ చీటి చూపగా, అరుమ్ముప్పావలా తెమ్మన్నాడు, షాపువాడు. సీతారావు జేబులో అణాకానులుకూడా లేవు! అయినా, సిగ్గువిడిచి, "అయ్యా! నేను, 'సీతారా కంపెనీ'లో పనిచేస్తున్నాను ఈబుడ్డి అరువిస్తే మీ ఋణం ఎన్నడూ మరచిపోను. సొమ్ము ఒకటో

"జయంతి"

తేదీని తెచ్చి ఇచ్చేస్తాను" అన్నాడు.

షాపువాడు అతడిని వింతజంతువుని చూసినట్లు చూసి, గోడమీద, "అరువు ఇవ్వబడదు" అనే బోర్డును చూపించేడు సీతారావు చేతులుజోడించి, "బాబూ నమ్మండి మీ సొమ్ము నేనేం కాజెయ్యను నాభార్య జబ్బుతో పడివుంది దయచూడండి," అన్నాడు

దుకాణదారు చీదరించుకుంటూ, "వెళ్లవయ్యా! దయచెయ్! మేమేం ధర్మాసుపత్రి పెట్టుకు కూర్చున్నామనుకున్నావా? అప్పట, అప్పు! ఆ మాత్రం అప్పు మీ ఆఫీసులో పుట్టదూ?" అంటూ చీటీ షోకేసు మీద గిరాటు వేశాడు.

సీతారావుకు తలకొట్టేసినట్లయింది. 'ఈ ప్రపంచంలో దయాదాక్షిణ్యాలు నిండుకున్నాయా!' అనుకున్నాడు చీటీ చేత పుచ్చుకుని తిన్నగా రోడ్డుమీదికి వచ్చేడు. ఆనాడు బజారంతా జనం ఇసకవేస్తే, రాలకుండా వున్నారు అతని కాళ్ళు వెనక్కి నడవడంలేదు

"అరుమూడైనా సరే, ఈరాత్రి మందు సీసా తీసుకునే ఇంటికి వెళ్లాలి," అని తీర్మానించుకున్నాడు అతని కాళ్ళు సరాసరి అధికారి ఇంటికి దారితీస్తున్నాయి.

ఆ ఇలు తనకేం కొత్తదికాదు ఇంచుమించు ప్రతి ఆదివారం కాగితాలమీద దొరగారి సంతకం పెట్టించుకుందుకు వెళుతూనే వుంటాడు. కాని, ఈనాడు ఆ యింటికి వెళ్ళడానికి కాళ్ళు తడబడుతున్నాయి. అయినా, ఎలాగో సమాయించుకుని, "చెడ్డకాపురానికి చెప్పేమిటి? ఇస్తాను, ఇవ్వనూ అంటాడుగాని, ప్రాణం తీసెయ్యడుగదా! నా భార్యకంటే ఎక్కువా ఈ ఉద్యోగం," అనుకుంటూ నడకవేగం హెచ్చించాడు

విభీషణరావు బంగాళా సమీపించి, లోపలికి వెళ్లడానికి సంకోచించాడు సీతారావు కాని ఇంతలోనే "ఎవరు వారు?" అంటూ ఓ జవాను బయటకి వచ్చాడు.

"నేను రాజన్నా," అనక తప్పింది కాదు

"ఎవరు? సీతారాంబాబుగారా! రండి. దొరగారు ఎక్కడికో వెళ్ళారు కూర్చోండి, ఇప్పుడేవస్తారు," అంటూ లోనికివెళ్ళి, సోఫాని తన భుజంమీది తుండుగుడ్డతో దులిపి, వినయంతో నిలబడ్డాడు రాజన్న ఆ అమాయకుని ఆదరణకి కరిగి, సోఫాలో కూర్చున్నాడు సీతారావు రాజన్న తన పని చూసుకుందుకు లోనికి వెళ్ళిపోయాడు.

సీతారావు ఒక్కడూ కూర్చుని తీవ్రంగా ఆలోచిస్తున్నాడు. "మనిషికీ మనిషికీ జీవితంలో ఎంత తేడా వుంది? ఈ ఇల్లూ, ఫర్నిచరూ, మెర్క్యురీ ఆర్క్ లైటూ, తెరలూ అబ్బా! ఇదేమి సాంఘిక న్యాయం? న్యాయం అనేది మనం చేసుకునే నిర్వచనంమీద ఆధారపడి వుంటుంది! నాలాటివాడు నూరురూపాయలు పుచ్చుకుంటే, ఇంకొకరు వెయ్యిరూపాయలు జీతం పుచ్చుకోడం న్యాయమా?" అనుకున్నాడు సీతారావు మనస్సులో మెరపుతీగలా ఒక ఆలోచన మెరసింది. ఆ ప్రదేశంలో జనసంచారం లేకపోవడంవల్ల, అతని ఊహకు ప్రోత్సాహం లభించింది వెంటనే లేచి నిలబడ్డాడు కాని, జీవితంలో ఎన్నడూ చెయ్యని పనికి చేతులాడడం లేదు ఇంతలో భార్య—మంచంమీద జబ్బుతో పడివున్న కమల—జ్ఞాపకం వచ్చింది. అతని కాళ్ళు ప్రక్కగదిలోకి దారితీశాయి. అది దొరగారి పడకగది. అందులో కూడా

★ మనిషి - మనిషి ★

సీతారావు దొరగారి సమక్షంలో, ఇదివరకు మసలివున్నందున వెంటనే పరుపు క్రింది తాళం చెవులు తీసి, డ్రాయరు తెరిచేడు. లోపల పర్సులోని నోట్లకట్టలో ఒక్క పది రూపాయలనోటు మాత్రం జేబులో కూరేసి, తాళంచెవులు ఎప్పటిలా వుంచేసి, సావిట్లోకి వచ్చి ఏమీ ఎరగనట్లు కూర్చున్నాడు

సీతారావుకింక ఆసావిట్లోనే కాదు, ఆ ఇంటి సమీపంలోనే వుండాలని లేదు. అందుకే రాజన్నకైనా చెప్పకుండా రోడ్డు ఎక్కేశాడు గబగబా, బజారుముఖం పట్టి జనసమూహంలో కలిసిపోయాక, అతనికి కాస్త ధైర్యం కలిగింది తిన్నగా మందుల షాపుకి వెళ్ళి జేబులోని చీటీ, పదిరూపాయల నోటూ పడేశాడు. దుకాణదారు మందు సీసా ప్యాకెట్టి, చిల్లరఇచ్చాడు సీతారావు చిరునవ్వుతో వానినిచూసి, బుడ్డి చేత పట్టుకుని ఇంటిదారిపట్టాడు అప్పటికి రాత్రి తొమ్మిదిదాటింది. ఇంట్లో కమల ఎలావుందో అనేఆత్రుత అతడిని ఇంచుమించు పరుగెత్తించింది ఇలు చేరుకునే సరికి, వీధిగుమ్మంలో కూతురు విమల నిలబడివుంది

"విమలా! అమ్మకెలావుంది?" అన్నాడు సీతారావు.

"ఉష్ గట్టిగా మాట్లాడకండి నిద్రపోతూంది. ఇప్పుడే డాక్టరు ఇంజక్షను ఇచ్చి వెళ్లారు" అంది విమల

"డాక్టరా? ఏ డాక్టరు? ఎవరుపిలిచారు?" అని నిర్ఘాంతపోయాడు తండ్రి

"మీ ఆఫీసరు విభీషణరావుగారు తీసుకు వచ్చారు."

"ఆఁ. ఆయనెలావచ్చారు?" అన్నాడు సీతారావు

"మీరు రావడం ఆలస్యమైతే, అక్కడున్నారేమో పిలవమని తమ్ముణ్ణి పంపించాను. వాడేం చెప్పేడో ఏమిటో ఆయనా, భార్యాకలిసి వాణ్ణితీసుకుని కారులోవచ్చారు అమ్మని చూసి, డాక్టర్ని తీసుకు మళ్ళీ వచ్చేరు. డాక్టరు పరీక్ష చేసి, ఇంజక్షను యిచ్చి, మందురాస్తే అబ్బాయికూడా డ్రైవరుచేత తెప్పించారు విభీషణరావుగారు వారంతా ఇప్పుడిప్పుడే డాక్టరుతో కలిసి కారులో వెళ్ళిపోయారు మీకు దారిలో ఎదురు పడలేదా?" అంది విమల.


సీతారావుకి ఆఖరిమాటలు వినబడలేదు చరచరా లోపలికి వెళ్లేడు. ఏమీ ఎరుగని కమల నిద్రపోతూంది. ఆమె మంచంపక్క గూట్లో మందుసీసా, అచ్చంగా తనచేతిలోనిదే, నిలబడి తననుచూసి పకపకా నవ్వుతున్నటనిపించింది. సీతారావు నివ్వెరపోయాడు! నిజంగా రావడము, దొరగారు అంత శ్రమతీసుకోవడమూ తాను కల్లోనైనా అనుకోని విషయాలు!!

ఆమరునాటికే కమల జబ్బు తిరుగుముఖం పట్టింది వరుసగా నాలుగురోజులు డాక్టరు వచ్చిచూసి ఇంజక్షనిచ్చాడు. విభీషణరావు కూడా ఇంకోమారు వచ్చిచూశాడు. తరువాత ఆఫీసులో సీతారావు అడిగి తెలుసుకునేవాడు ఆమె ఆరోగ్యం గురించి. డాక్టరు చేతిచలువవల్ల కమల ఎప్పటి మనిషయింది. సీతారావులో ఒక క్రొత్త ఆనందం పొడసూపింది అయినా అతని హృదయాంతర్గతమైన ఒకపశ్చాత్తాపపువిషాద చిహ్నం మాత్రం చెరగలేదు

ఒకటో తేదీన జీతంముట్టగానే, సీతారావు దొరగారివద్దకువెళ్ళి, తనభార్య విషయమై డాక్టరుకెంత ఇచ్చేరో చెప్పమన్నాడు విభీషణరావు చిరునవ్వుతో, "మీ కష్టకాలంలో సాయపడగలిగానన్న సంతృప్తి ఆసొమ్ముకు పదిరెట్లు విలువగలది," అన్నాడు సీతారావు కాదూకూడదని ఎన్ని చెప్పినా, అధికారి వినలేదు సీతారావు చాలాసిగ్గుపడ్డాడు తాను చేసినతప్పు—అధికారి గమనించాడో లేదోగాని, తనమట్టుకి తనకే తలవంపు కలిగించింది తాను స్వామిద్రోహినని పదేపదే నిందించుకున్నాడా సాయంత్రం.

ఆరాత్రి పదకొండు గంటలైనా, విభీషణరావు పడకగదిలో దీపం వెలుగుతూంది ఆయన ఆఫీసుపని చూసుకుంటూ కాగితాలు తిరగేస్తున్నాడు. ఇంతలో హఠాత్తుగా ఒక కాగితంపొట్లం అతని టేబులుమీద పడింది అతను తలెత్తి చూసేసరికి, తెరచిన కిటికీ పూచలముంగు మనిషికదిలిన అలికిడిఅయింది. విభీషణరావు పొట్లం విప్పి చూడగా, అందులో ఒకపదిరూపాయలనోటు మాత్రం వుంది ఆయన చిరునవ్వుతో తలపంకించి, తన ఆఫీసుపనిలో నిమగ్నుడయిపోయాడు.

ఆ సంవత్సరాంతంలో సీతారావుకి ప్రమోషన్‌వచ్చి జీతం రెండువందలయాభైకి పెరిగింది దానికి కారణమైన విభీషణరావు మీద సీతారావుకి భక్తికలిగింది. పరిచయమూ, చనువు ఎక్కువయాయి. కాని, ఆ పది రూపాయలనోటును గురించి క్షమాపణ చెప్పుకునే ధైర్యంమాత్రం అతడికిరాలేదు. ఆమాట ఆయనా ఎన్నడూ ఎత్తలేదు ఆఖరికి ఇద్దరూ మనుష్యులేకదా! ★



యోగిరాజు

అనంతం

అవతరించెనో యోగిరాజా,
మాయింట
ఆ చిన్నలే తోచు రోజా.

దూదిపరుపులపైని
దొరలియాడుటకంటె,
ధూళిలో పొరలుటకె
తూగాడు మాపాప
—అవతరించెనో...

జిలుగువలువలు తొడిగి
కులికియాడుటకంటె,
దిసమొలగ మెలగుటకె
వసియాడు మాపాప.
—అవతరించెనో...

కష్టసుఖముల మేము
కదలాడుచుండంగ,
చిఱునగవె యెల్లపుడు
కురిపించుమాపాప.
—అవతరించెనో...

అందఱూ మేలుకొన,
అపుడు నిద్దురవోవు
అందఱూ నిదురింప,
ఆడుకొను మాపాప!
—అవతరించెనో...

★

వావాయి నవ్వులు

కమ్మిశెట్టి వేంకటేశ్వరరావు

నీలి గగనపథాల
జలదాల పరదాల
చందురుడు ప్రసరించు
చలువ వెన్నెలవోలె
చిరునవ్వు లొలికింతువే!
నవ్వులో
విరులు సౌరభమివ్వగా

కొండకోనలమధ్య
మెలమెల్లగా సాగు
సెలయేటిబోటి చిరు
అలల గలగలల వలె
ముద్దుగా పలుకుతావే!
పలుకులో
ముత్తియములె దొరలగా

మావి చివురులను వే
మారు మెసవి ముదాన
కోకి లాలాపించు
కుహూ కుహూరవమువలె
హాయిగా పాడుతావే!
పాటలో
అమృతధారలె కురియగా.

దీక్షితుల వారి అల్లుడు

ఆ రోజుల్లో అనేక రాజాస్థానాలలో ఉన్న దిగ్గజాలవంటి పండితులంతా దీక్షితుల వారికి దాసోహమన్నవాళ్ళే. ఏ ఒక్క పండితుడుకూడా ఆయన పాండిత్య ప్రతిభముందు నిలువగలిగిన పాపాన పోలేదు. ఆయనకో కూతురుంది. ఆమె పేరు విద్యావతి. కుమార్తెకు పెట్టిన పేరు నిరర్థకం కాకుండా, పిన్న వయస్సులోనే ఆమెకు సకల శాస్త్రాలూ నేర్పి తనంతటిదాన్నిగా తయారు చేశాడు దీక్షితులు. క్రమేపీ విద్యావతి కీర్తికూడా రాజ్యవ్యాప్తం కాసాగింది.

యుక్తవయస్సు రాగానే విద్యావతికి పెళ్ళయింది. పెండ్లి లాంఛనాలూ, వేడుకలూ పూర్తయినాక, భార్యను తీసుకొని వూరికి ప్రయాణమైనాడు కొత్తల్లుడు. దీక్షితులుండే పట్టణంనుంచి పెళ్లికొడుకు వూరు చాలా దూరం. ఆ వూరికి వెళ్ళాలంటే మధ్యలో నాలుగైదు మజిలీలైనా చెయ్యాలి. అలాగే పెళ్ళివారుకూడా బండ్లలో ప్రయాణం చేస్తూ దారిలో ఒకవనంలో మజిలీ చేసి, విశ్రాంతి తీసుకున్నారు.

పెళ్ళికొడుకూ పెళ్లి కూతురూ ఒక మోదుగు చెట్టుకింద కూర్చుని కబుర్లు చెప్పుకుంటున్నారు అల్లుడు సుందరభట్టు మంచి అందమయిన యువకుడే. బంగారానికి పరిమళమబ్బినట్లు ఎంతో బుద్ధిమంతుడు కూడాను. అయితే, ఉన్నలోపమల్లా అతడు విద్యావంతుడు కాకపోవటమే. బొత్తిగా అక్షరాస్యతే లేదు పాపం! అతడు తనభార్య గొప్ప విద్వన్మూర్తి అయినందుకు ఓ చెంప మురిసిపోతూ, తన నిరక్షరాస్యతను తల్చుకొని ఓ చెంప కుమిలిపోతున్నాడు.

పణుతుల రామచంద్రయ్య

ఆ మాటా ఈ మాటా చెప్తున్న సుందరభట్టు ఒక్కసారి పైకిచూచి, "విద్యా! ఆ మోదుగుపూలు చూడు, ఎంత అందంగా వున్నాయో!" అన్నాడు భార్యతో. విద్యావతి మాట్లాడలేదు.

"ఏం విద్యా, మాట్లాడవు? నీకా పూలు అందంగా కనిపించటంలేదా? బహుశా వాటికి మంచి వాసన లేదని కాబోలు నీవుద్దేశ్యం! అయితేనేంగాక, నిండుగా విడిగి, పెద్దవైన ఎర్రటి రెక్కలతో, అవి చూడటానికి చాలా సొంపుగా లేవూ?" అన్నాడతడు.

ఈ మాటకు జవాబుగా విద్యావతి.

"రూపయౌవన సంపన్నం
విశాల కుల సంభవం
విద్యా సంస్కార సంహీనం
పలాశ కుసుమం వృథా"


అంది.

పాపం, బొత్తిగా విద్యాహీనుడయిన సుందరభట్టుకు ఈ శ్లోకానికి అర్థమేమిటో కూడా స్ఫురించక బుర్రగోక్కుంటూ వుండిపోయాడు. అది కనిపెట్టి విద్యావతి, "అంటే... మంచి రూపమూ, నిండు యౌవనమూ వున్నా, గొప్ప వంశంలో జన్మించినా, విద్యా, సంస్కారమూ లోపించి అవి నిరర్థకమైనట్లే. మోదుగు పూలు కూడా అంత సొంపుగా వున్నప్పటికీ నిరర్థకమే" అని విడమర్చి చెప్పింది.

విద్యావతి చెబుతున్న ఒక్కొక్కమాటా సుందరభట్టుకు వసాళాని కంటుతోంది. విద్యావతి శ్లోకం పూర్తి చెయ్యటమేమిటి, అతడు పై పంచె దులిపి బుజాన వేసుకుని లేచిపోవడ మేమిటి ఒకేసారి జరిగాయి. అతడు నేరుగా వెళ్ళి మరో చెట్టుకింద కూర్చోలేదు. వెనక్కి తిరక్కుండా నడక సాగించాడు. విద్యావతి మీద అతడి కేలాంటి కోపమూ లేదు. తన నిరక్షరాస్యతను చింటగించుకోగల శక్తి అతడికిప్పుడు కలిగింది.

కొన్ని దినాలకు సుందరభట్టు ఒక మహానగరం చేరుకున్నాడు. నగరంలోకి వెళ్ళాక కాని అది కాశీ అని అతనికి తెలియలేదు. తెలిశాక బ్రహ్మానందభరితుడయ్యాడు.

సుందరభట్టు కాశీలో ఒక పండితుడివద్ద శుశ్రూష మొదలుపెట్టాడు.



ఢిల్లీలో ఇటీవల జరిగిన "భారతదర్శనం" చిత్రకళా ప్రదర్శనం.

వివాహితుడైనా బ్రహ్మచారివలె నియమంగా వినయంగా నడుచు కొంటూ ఓం ప్రథమంగా చదువు ప్రారంభించాడు. ఆ నాటి నుంచీ మరో ధ్యాస లేకుండా తదేకదీక్షతో విద్యాభ్యాసం చేశాడు. భాష తెలుసుకున్నాడు. వ్యాకరణం పూర్తిచేశాడు. శతకాలు వల్లె వేశాడు. అన్ని శాస్త్రాలూ చదువు కొన్నాడు. ఈ విధంగా పది సంవత్సరాలు ఆ పండితుడివద్ద వుండి సకలమైన విద్యలూ గ్రహించాడు సుందరభట్టు. తుదకొక రోజున అతడు గురువుగారికి సాష్టాంగపడి, ఆయనకు వీడ్కోలు చెప్పి స్వగ్రామానికి బయలుదేరాడు.

బయలుదేరినవాడు సూటిగా వచ్చెయ్యలేదు. మార్గంలో వున్న ప్రతినగరంలోనూ 'విద్యావల్లభు' డనే పేరుతో విద్వత్ సభలు చేస్తున్నాడు. ఆయా నగరాల్లో, రాజాస్థానాల్లో వున్న పండితులందరినీ ఓడించి వారివద్ద విజయపత్రికలు తీసుకుంటూ వస్తున్నాడు. ఇలా, సుందరభట్టు స్వగ్రామానికి వచ్చేసరికి అతనికీర్తి 'విద్యావల్లభు'డనే పేరుతో అతనికంటె ముందే ఆ ఊరికి చేరుకొంది.

స్వగ్రామంలో కూడా సుందరభట్టు విద్వత్సభ ఏర్పాటుచేశాడు. భర్తకు దూరమయినప్పటినుంచీ అత్తవారింట్లోనే వుంటున్న విద్యావతి కూడా ఆ సభకు వచ్చింది. తన్నెదుర్కొన్న పండితులనందరినీ వాదంలో ఉక్కిరి బిక్కిరిచేసి ఓడించేశాడు సుందరభట్టు. చివరకి విద్యావతి వాదం చెయ్యటానికి నిలబడింది. సుందరభట్టు విద్యావతిని గుర్తించగలిగాడు. కాని అతనికి మునుపటికన్న గంభీరరూప మేర్పడి వుండటంవల్లా, ఇందుకుతోడు అతడు 'విద్యావల్లభు' డనే మారు పేరుతో వుండటంవల్లా విద్యావతి అతణ్ని గుర్తించలేకపోయింది.

ఏ పండితుడు కూడా వాదించ


★ దీక్షితులవారి అల్లుడు ★

సంత సేపు విద్యావతిసుందరభట్టుతో వాదించింది. కాని చివరకు ఆమె కూడా అతని వాదంముందు తల వంచక తప్పలేదు. సుందరభట్టుకు విజయ పత్రిక ఇవ్వబడిన తర్వాత ఆమె ఆయనను తనయింటికి వచ్చి ఆతిథ్యం స్వీకరించి పోవలసిందిగా ప్రార్థించింది. సుందరభట్టు ఒప్పుకున్నాడు.

తిరిగి ఇన్ని సంవత్సరాలకు — తన స్వంతయింటిలో, భార్య విద్యావతి స్వహస్తంతో వడ్డిస్తూంటే భోంచేస్తున్న సుందరభట్టుకు చారులో ఉప్పు తక్కువయింది. అతడు నంజుతూవుండటం గమనించి విద్యావతి "ఏం ఆచార్యా, నంజుతున్నారు? చారులో కొద్దిగా వుప్పు తక్కువగా వేసినట్టున్నాను—అదే కాబోలు!" అంది.

అందుకు జవాబుగా సుందరభట్టు తల పైకెత్తి, ఒక శ్లోకం చదివాడు. "సొంపుగావున్నా మోదుగుపూలు నిష్ప్రయోజనమైనట్లే; చారుపొడీ, ఇంగువా యిలాంటి వెన్ని వేసినా కొంచెం ఉప్పు తక్కువైతే చారు నిష్ప్రయోజనమే" అని ఆ శ్లోకానికి అర్థం. ఈ శ్లోకం వినగానే విద్యావతి భర్తను గుర్తించింది. వడ్డిస్తున్న పళ్లెం అక్కడే పెట్టేసి వచ్చి, ఆమె భర్త పాదాలమీద వాలింది.

(42 వ పేజీ చూడండి)



29

తప్పించుకుపోయే ప్రయత్నం

మేము మా అష్టపాద జంతువులతో చేసిన యుద్ధం అత్యద్భుతం! ఆ ప్రదేశం దాటిపోయినా మేము ఎవరము నాటి సంగతులేవీ మరిచిపోలేదు.

పాపం కెప్టెన్ నీమో తన జలాంతర్గామి నావికుని మృతికి లోలోపల ఎంతో కుమిలిపోయాడు. నాకు కూడ ఆ నావికుని దారుణాక్రందనాలు జ్ఞాపకం చేసుకున్నప్పుడల్లా గుండె బద్దలైపోయేది. అందులోను అతడు ఫ్రాన్సు దేశీయుడు! అది తలుచుకున్నప్పుడల్లా నా గుండె రెండు చెక్కలైపోయేది!

కెప్టెన్ నీమో పొద్దస్తమానము తనగదిలోనే ఉండేవాడు. ఎంత ప్రయత్నించినా నా కతని దర్శనమే కాలేదు. పాపం అతడు తన సరంగులలో ఒకవ్యక్తి చనిపోయినందుకెంతగా దుఃఖిస్తున్నాడో!

ఆవిధంగా పదిరోజులు గడిచిపోయాయి. జలాంతర్గామి క్రమంగా 'గల్ఫ్‌స్ట్రీమ్'లో ప్రవేశించింది.

నిజానికి 'గల్ఫ్‌స్ట్రీమ్' అట్లాంటిక్ సముద్రంలో ప్రవహించే పెద్ద నదిలాంటిది. ఆ నది నీరు, అట్లాంటిక్ సముద్రం నీరు ఒకదానితో ఒకటి కలిసి ప్రవహించవు. చుట్టూరా ఉండే సముద్రపు నీటి కన్నా నదిలో నీరు బాగా ఉప్పగా ఉంటుంది సామాన్యంగా దాని లోతు మూడు వేల అడుగులుంటుంది. వెడల్పు ఇంచుమించుగా 60 మైళ్లు. కొన్నిచోట్ల ఆ నది చాలా వేగంగా సాగిపోతూంటుంది.

అనువాదం: "వినాయక"

అది బిస్కే అఖాతంలోనించి బయలుదేరిన మహానది. అక్కడ దానినీళ్లు సామాన్యంగా చల్లగానే ఉంటాయి. క్రమక్రమంగా అది భూమధ్యరేఖగుండా ప్రవహిస్తుంది. అందుచేత దానినీరు బాగా వేడెక్కిపోతుంది. తరవాత అది అట్లాంటిక్ సముద్రంలో ప్రవేశించి బ్రెజీలు తీరం మీదుగా వెళ్ళిపోతుంది. అక్కడ అది రెండుగా చీలిపోతుంది. ఆ చీలికలలో ఒకటి ఆన్‌టిల్లస్ సముద్రంగుండా ప్రవహిస్తుంది. ప్రపంచంలోని నదుల నీరంతా ఏకమైనా గల్ఫ్‌స్ట్రీమ్ నీటి కన్నా తక్కువే.

మా జలాంతర్గామి ఆ నది గుండానే ప్రయాణం సాగిస్తూంది. మధ్యాహ్నంవేళ నేను జలాంతర్గామి టూపుమీద నిలబడి కొన్ని లతో 'గల్ఫ్‌స్ట్రీమ్'ను గురించి ప్రసంగిస్తున్నాను. ఆ ప్రాంతంలో

జరిగిన కథ :—

అది 1866 వ సంవత్సరం ప్రారంభం. సాగర గర్భంలో బ్రహ్మాండమైన జలజంతువేదో కనిపించిందనే వార్త ప్రపంచప్రజలను విభ్రాంతులను చేసింది. సముద్రంలో ప్రయాణంచేసే నౌకలకది ఇట్టే కనిపించి ఇట్టే మాయమయ్యేది. అమెరికా ప్రభుత్వం అబ్రహాం లింకన్ అనే యుద్ధనౌకను ఆ జలజంతువును వేటాడడానికి నియమించారు. అమెరికా ప్రభుత్వ నౌకాశాఖా కార్యదర్శి హాబ్సన్ ఫ్రెంచి ప్రకృతిశాస్త్రపరిశోధకుడు ప్రొఫెసర్ అరోనాను ఈ విజ్ఞానయాత్రలో పాల్గొనవలసిందని ప్రార్థిస్తాడు. అతడు వెంటనే దాని కంగీకరించి తన పరిచారకుడు కాన్సిల్ తో సహా ఓడ ఎక్కుతాడు. అబ్రహామ్‌లింకన్ క్రమక్రమంగా పసిఫిక్ ఆమహాసముద్రంలో ప్రవేశిస్తుంది. అది అలాగ కొంతదూరం ప్రయాణం చేసేసరికి కొంతిదూరంలో సముద్రతరంగాలమీద ఒక పెద్ద వెలుగుకనిపించింది. ఆ వెలుగు ఒక పెద్ద జలచరానికి సంబంధించినదై ఉండాలని నౌకాధికారులంతా ఊహించారు. నావ దానిదగ్గిరికి పట్టించి దానిమీద ఫిరంగిగుళ్లవర్షం కురిపించారు. అబ్రహామ్‌లింకన్ తరవాత జరిగిన పోరాటంలో ఎందుకు పనికిరానిదై పోతుంది. ప్రొఫెసర్ అరోనా, కాన్సెల్ నెడ్‌లాండులతో కలిసి ఒక జలాంతర్గామిలో ప్రవేశిస్తాడు. కొంతసేపటికి ఓడనావికులు వారికి సుష్టుగా భోజనం పెడతారు. కెప్టెన్‌నీమో ఇక ఆ ఓడలోనించి ఎవరు బైటపడలేరని చెప్పి ప్రొఫెసరు అరోనాకు జలాంతర్గామి యంత్రాల రహస్యాలు తెలియజేస్తాడు. కెప్టన్ నీమో జలాంతర్గామి నడిపించేపద్ధతి అంతా ప్రొఫెసర్ అరోనాకు తెలియజేస్తాడు. పిమ్మట జలాంతర్గామి కిరువైపులా తెరుచుకున్న అద్దాలలోనించి అద్భుతమైన సాగరగర్భ జలచరాలు కనిపిస్తాయి. ఆ తరవాత జలాంతర్గామి సాగరగర్భంలోని క్రెస్పో ద్వీపానికి బయలుదేరుతుంది. జలాంతర్గామి వానికోరో ద్వీపంమీదుగావెళ్ళి గిల్బోవాద్వీపానికి సమీపంలో నిలబడుతుంది. అరోనా అనుచరులతో కలిసి ఆ ద్వీపంలో ప్రవేశిస్తాడు. ముగ్గురు గిల్బొవా ద్వీపంలో వేటముగించుకొనివస్తూండగా హఠాత్తుగా ఒకరాయి వారిదగ్గర పడుతుంది. పిమ్మట కెప్టెన్ నీమో వజ్రాయుధంతో ఆటవికుల నందరినీ హతులగొట్టివేస్తాడు. క్రమంగా జలాంతర్గామి పగడాలదీవి జేరుకుంటుంది. చనిపోయిన నావికుని కొకనికి అక్కడ సమాధి ఏర్పాటుచేసారు. కెప్టెన్ నీమో మన్నారు సింధుశాఖలో ఒక పెద్దముత్యం సంపాదిస్తాడు. పిమ్మట ఎంతో చాకచక్యంతో ఒక బెస్తవాని ప్రాణాలు సంరక్షిస్తాడు. పిమ్మట జలాంతర్గామి మధ్యధరాసముద్రందాటి అట్లాంటిక్ మహాసముద్రంలో ప్రవేశిసుంది తరవాత జలాంతర్గామి నావికులు విగో అఖాతంలో మునిగి వెండిబంగారాలపోగులుసేకరిస్తారు. కెప్టెన్‌నీమో ప్రొఫెసర్ అరోనాకుఅట్లాంటిస్‌ఖండం చూపిస్తాడు. జలాంతర్గామి సముద్రం అట్టడుగున ఉన్న బొగ్గుగనులలోనించి బొగ్గు నింపుకుంటుంది. క్రమంగా దుర్భేద్యమైన మంచుకొండ అడుగునించి ప్రయాణంచేసి దక్షిణధ్రువం సమీపిస్తుంది తరవాత కెప్టెన్ నీమో దక్షిణధ్రువం కనిపెట్టి అక్కడ తన జండా ఎగరవేస్తాడు. జలాంతర్గామి దక్షిణధ్రువం దగ్గిరినించి మళ్ళీ తిరుగుప్రయాణం సాగిస్తుంది. అష్టపాద జంతువులతో చేసిన పోరాటంలో జలాంతర్గామి నావికు డొకడు మరణిస్తాడు.

★ సాగరగర్భంలో సాహసయాత్ర ★

నేనతనికి చిత్రవిచిత్రమైనచేపలెన్నో చూపించాను.

మా విద్యుద్దీపిక కాంతులలో గల్ఫ్‌స్ట్రీమ్ నీళ్లు తళతళా మెరిసిపోయాయి. నెడ్‌లాండ్ ప్రతిరోజు జలాంతర్గామిలోనించి పారిపోయితీరాలని విశ్వప్రయత్నాలు చేశాడు గాని చివరికేమీ కొనసాగలేదు. కాని అతడీ విషయంలో కెప్టెన్ నీమోతో మాట్లాడితీరాలని పట్టుబట్టాడు. కాని నాకుకూడా కెప్టెన్ నీమో దర్శనం కావడంలేదు. ఐతే నెడ్‌లాండ్ బాగా పట్టుపట్టడంవల్ల నేను కెప్టెన్ నీమోతో మాట్లాడతానని మాట ఇచ్చాను.

నేను నా గదిలోకి వెళ్ళాను కెప్టెన్ నీమో తన గదిలో అటూ ఇటూతచ్చాడుతున్నాడు. సమయం కనిపెట్టి నేనతన్ని సమీపించాను. కెప్టెన్ నీమో నన్ను చూస్తూనే బొమముడి విరిచాడు: మీరిక్కడి కెందుకు వచ్చారు?"

"మీతో మాట్లాడాలని."

"అయితే నేనిప్పుడు చాలా తొందరపనిలో మునిగిఉన్నానే!"

అయినా నేను నా పట్టు విడవలేదు.

"నేను మీతో ఇవ్వడొక అత్యవసర విషయాన్నిగురించి మాట్లాడలి."

"ఏమిటి చెప్తా అది?" అన్నాడు కెప్టెన్ నీమో బాగా వెటకారంగా.

తరవాత నేను వచ్చిన విషయం అతనికి తెలియజేశాను. అంతలో కెప్టెన్ నీమో తన పక్కనే ఉన్న ఒక వ్రాతప్రతికేసి వేలెత్తి చూపించాడు:

"దానిలో నాకు, జలాంతర్గామికి సంబంధించిన రహస్యాలన్నీ ఉన్నాయి. అయితే నాతోబాటది కూడా నశించిపోవలసిందే!"

"మీరు మా ముగ్గురికీ స్వాతంత్ర్యం ఇచ్చే పక్షంలో మేమది జాగ్రత్తచేస్తాము."

"ప్రొఫెసర్! మీకు నేనారు మాసాలకిందట ఇచ్చిన సమాధానమే మళ్ళీ ఇస్తున్నాను. నా జలాంతర్గామిలో ప్రవేశించినవారెవరు మళ్ళీ ఇక్కడినించి తిరిగివెళ్ళిపోడానికి వీలులేదు."

"అది కేవలం దాస్యమే!"

దానిని మీ రేపేరుతో పిలిచినా నాకభ్యంతరం లేదు. కాని ఉన్న విషయం అంతే!"

"కాని మాకు తిరిగీ మా స్వాతం

త్ర్యం సంపాదించుకు నేహక్కుంది" అన్నాను.

"నేనెప్పుడూ అది కాదనలేదే!" అని కెప్టెన్ నీమో అలాగే గట్టిగా దండ కట్టుకుని నిలబడ్డాడు.

నేనతనికి మళ్లీ ఎంతో మర్యాదగా మా స్వాతంత్ర్య విషయం తెలియజేశాను.

అయినా కెప్టెన్‌నీమో తన పట్టు విడువలేదు.

"ఎవరేమనుకున్నా సరే! నేనిక ఇందులో చెప్పవలసిన దేమీలేదు. ఇక ఈ విషయం మీరు నాతో ప్రసంగించి ప్రయోజనంలేదు. ఇదే నా ఆఖరిమాట."

నేనటుపిమ్మట మరి మాట్లాడలేదు. మాట్లాడితేమాత్రం ప్రయోజనం ఏమి ఉంది? అందుచేత తిరిగీ నాగదిలోకి వెళ్లిపోయాను. జరిగినదంతా నెడ్‌లాండ్‌తోను, కౌన్సెలుతోను పూసగుచ్చినట్లు చెప్పాను.

"నేను సరిగ్గా అదే జరుగుతుందని అనుకొన్నాను ఇక మనం కెప్టెన్ నీమోమీద ఆశపెట్టుకుంటే ఏమీ లాభంలేదు. జలాంతర్గామి నెమ్మదిగా లాంగ్‌ద్వీపం ప్రాంతానికి చేరుకుంటూంది. ఏది ఏమైనా సరే! మనం ఇందులోనించి పారిపోయితీరాలి. అంతే! దీనికిక తిరుగు లేదు."

కాని ఆకాశంలో అంతటా కారు మబ్బులు కమ్ముకొన్నాయి. ఏదో పెద్ద గాలివాన వీచేటట్లు కనబడింది. క్రమక్రమంగా అది చిలికి చిలికి గాలివానగా మారింది. ఆ గాలివాన ఇంకా కొంతసేపటికి బాగా పెనుప్రళయమై కూర్చుంది. అయినా కెప్టెన్ నీమో ఎక్కడా చెక్కు చెదరకుండా జలాంతర్గామి సముద్రం మీదనే నడిపించాడు. లోపలికి దిగిపోలేదు.

సముద్ర తరంగాలు కెప్టెన్ నీమో మీదిమీదికి విరుచుకు పడ్డాయి. అయినా అతడు చలించలేదు. ఒక చిన్నకొయ్యకు, తన శరీరానికి తాళ్లు బిగించమన్నాడు. కెరటాలు పరవళ్లు దొక్కుతూ అతని మీదిమీదికి విరుచుకు పడ్డాయి. తరవాత నేనుకూడా అలాగే తాళ్లు బిగించుకొని అతని పక్కనే నిలబడ్డాను కొన్ని కొన్ని తరంగాలు 45 అడుగుల ఎత్తు వరకు పైకిలేచాయి.

క్రమంగా గాలివాన జోరెక్కువైపోయింది. మా జలాంతర్గామి లాంగ్ ద్వీపానికి సమీపానికి వచ్చింది. లాంగ్‌ద్వీపం న్యూయార్కు నగరానికి కొన్ని మైళ్ళ దూరంలోనే ఉంది. కాని ఏమిలాభం?

నెడ్‌లాండ్ వేసుకున్న అంచనాలన్నీ తల్లకిందులైపోయాయి.

'గల్ఫ్ స్ట్రీమ్' గాలి వానలకు పెట్టినది పేరు. ఆ తరవాత ఇంకా భయంకరంగా ఉరుములు, మెరుపులు ప్రారంభమైనాయి. కొన్ని పిడుగులు మా జలాంతర్గామికి చాలా దగ్గరగా పడ్డాయి. అయినా కెప్టెన్ నీమో, అతనితోపాటు నేను అలాగే చెక్కుచెదరకుండా నిలబడ్డాము.

కాని ఎంతసేపని అలాగ నిలబడగలము! నేనిక నిలబడలేకపోయాను.' నెమ్మదిగా జలాంతర్గామి లోపలికి వెళ్లిపోయాను.

కెప్టెన్‌నీమో కూడా గాలివాన కొంచెం తగ్గేదాకా అలాగే నిలబడి ఆ తరవాత లోపలికి వచ్చేశాడు.

చెప్పడానికే ...

ఒక పెద్ద భవనం నిర్మించడానికి కావలసిన పనిముట్లూ అవీ దాచడంకోసం ముందర కట్టిన ఒక రేకుల షెడ్డు గబుక్కున కూలిపోయింది.

కూలివాళ్లు రేకులు, స్తంభాలూ మెల్లిగా ఓ పక్కకి మోస్తున్నారు

ఇంజనీరుగారొచ్చారు రుసరుసలాడుతూ—"మేస్త్రీ ఏడోయ్! మేస్త్రీకి చెప్పండి ముందు-తను కట్టించిన షెడ్డు యిలా అఘోరించిందని," అన్నారు.

"చిత్తం, మేస్త్రిరిగోరు-దీని అడుగున ఉన్నారండి. ఆయనకి సెబుదారనే, ఈ రేకులూ అయ్యీ, తీయిత్తున్నాం," అన్నాడు చిన్నకూలి.

ఆ తరవాత జలాంతర్గామి సముద్రంలో మునిగిపోయింది. లోపలికి మునిగిపోయిన తరవాత మాకంతా ప్రశాంతంగానే ఉంది. కాని పైపైన అతిభయంకరమైన అల్లకల్లోలం చెలరేగుతూనే ఉంది.

ఇక మాకా జలాంతర్గామినుండి తప్పించుకుపోయే అవకాశాలన్నీ పూర్తిగా అడుగంటిపోయాయి.

నెడ్‌లాండ్ ఆ దుఃఖంతో కుమిలిపోతూ ఇక మమ్మల్ని ఎవర్నీ చూడడమే మానివేశాడు. సముద్రం పైభాగంలో అంతటా దట్టమైన పొగమంచు కమ్ముకుంది. అందుచేత మా జలాంతర్గామి లోలోపలే ప్రయాణం సాగించింది.

★ సాగరగర్భంలో సాహసయాత్ర ★

ఆ ప్రదేశంలో సముద్రంలో మునిగిపోయిన ఓడలెన్నెన్నో మా కళ్లబడ్డాయి.

జలాంతర్గామి న్యూఫౌండ్‌లాండ్ తీరం సమీపించినకొద్దీ మాకెన్నెన్నో కాడ్ చేపలు కనిపించాయి. కౌన్సెలు వాటికేసి చూస్తూ:

"ఎన్ని వేల చేపలున్నాయో!" అన్నాడు.

"ఒక్కొక్క కాడ్ చేప కడుపులో ఎన్నెన్ని గుడ్లుంటాయో తెలుసునా?"

"అయిదు లక్షలు" అని సమాధానమిచ్చాడు కౌన్సెల్.

"కాదు! 1 కోటి పది లక్షలు!" అన్నాను.

"ఏమో! దగ్గరుండి లెక్కపెట్టేదాకా నేనది నమ్మలేను."

"ఒకసారి లెక్కపెట్టిచూస్తే నీకే తెలుస్తుంది." అన్నాను.

అనేక దేశాలనించి వచ్చిన ఓడలా ప్రాంతాలలో కాడ్ చేపలను వేటాడుతూంటాయి.

చిట్టచివరికి కౌన్సెలుకు నేను చెప్పినవన్నీ అంగీకరించక తప్పలేదు.

అలాగ కొంతసేపు గడిచేసరికి జలాంతర్గామి క్రమంగా ఆ ప్రాంతం విడిచిపెట్టి ఇంకా కొంత దూరం సాగిపోయింది.

తరవాత మా జలాంతర్గామి ఒక ప్రదేశానికి సమీపంగా వచ్చి దానిచుట్టూ ప్రదక్షిణం చెయ్యడం మొదలుపెట్టింది జలాంతర్గామి ఆ విధంగా ప్రదక్షిణం చెయ్యడానికి గల కారణమేమో నాకు తెలియలేదు. కెప్టెన్ నిమో స్వయంగా సముద్రపు లోతు మొదలైన విషయాలు పరిశీలిస్తున్నాడు.

ఆ మరునాడుకూడా మా జలాంతర్గామి అన్వేషణ యింకా అలాగే సాగింది.

దాన్నిబట్టి కెప్టెన్ నీమో ఏదో ప్రదేశం కోసం వెదుకుతున్నాడని అనుకొన్నాను.

అతడు కొంతసేపటికి జలాంతర్గామి టాపుమీదికి వచ్చాడు. చుట్టూ చూశాడు.

"అది సరీగా ఇక్కడే!" అన్నాడు.

తరవాత అతడు జలాంతర్గామి లోపలికి వెళ్లిపోయాడు. నామట్టుకు నాకు కెప్టెన్ నీమో చర్యల కంతు చిక్కలేదు.

నాటిలస్ క్రమక్రమంగా 418 నిలువుల లోతుకు దిగిపోయింది. విద్యుద్దీపాల కాంతులలో మా చుట్టూరా అరమైలు దూరందాకా అంతా విస్పష్టంగా కనిపించింది.

కొంతసేపటికి మా కా అఖాతంలో ఒకచోట నీడలాంటి ఓడ ఒకటి కనిపించింది. నెమ్మదిగా మా జలాంతర్గామి ఆ ఓడ దగ్గరికి వెళ్ళింది. కెప్టెన్ నీమో జలాంతర్గామి ఆ ఓడ దగ్గిరికి నడిపించుకుపోయాడు.

కెప్టెన్ రుద్ధకంఠంతో ఆ ఓడ చరిత్ర చెప్పడం మొదలుపెట్టారు. అందులోని నావికులు చాలారోజులపాటు యుద్ధం చేశారట!

పాపం ఆ ఓడకు నడిసముద్రంలో ఆంగ్లేయ నౌకాదళాన్నెదుర్కోవలసిన అవస్థ పట్టింది. అది ఒకే ఒక ఫ్రెంచి ఓడ.

అయినా చెక్కుచెదరకుండా అది అలాగే చాలాసేపు యుద్ధం సాగించింది దానిలో అప్పటికింకా 350 గురు నావికులున్నారు. వారెవరు ఆంగ్లశత్రువులకు దాసోహమనడాని కంగీకరించలేదు. అలాగే ఆ ఓడతోనే మునిగిపోయారట!

ఆనాడు జూన్ 1-వ తేదీ. సరీగా ఆ నాటితో ఆ ఓడ మునిగి 74 ఏండ్లయింది.

కెప్టెన్ నీమో ఎక్కడా తడుముకోకుండా ఆ ఓడచరిత్ర అంతా ఏకరువుపెడుతూంటే నాకు హఠాత్తుగా ఏదో స్ఫురించింది:

"నాకు జ్ఞాపకం వచ్చింది. ఆ నౌక పేరు "వాంగోర్" అదేనా దానిపేరు?" అన్నాను.

కెప్టెన్ నీమో ఆ ఓడకు సవినయంగా శాల్యూట్ చేశాడు.

"అవును! దాని పేరదే!" అన్నాడు. —ఇంకా ఉంది.

దీక్షితులవారి అల్లుడు

(38 వ పేజీ తరువాయి)

"మీ దీక్షా, సంకల్పశుద్ధీ నే నానాడే గ్రహించాను. ప్రేరేపణ లేక నవసిపోతున్న మీ శక్తిని తిరిగి పొంగించటానికే ఆ నాడు అలా అన్నాను. అలా అనటంలో నేను దేన్ని వాంఛించానో అది నెరవేరింది. సర్వజ్ఞులైన మీకు నేనేం చెప్పకోగలను? దాసురాలివల్ల ఏదేనా నేరముంటే క్షమించండి" అన్నది. సుందరభట్టు ... కాదు, విద్యావల్లభుడు ప్రసన్నుడై నవ్వుతూ ఆమెను లేవదీశాడు. ★

హంగరీ సాహితీపరుల తిరుగుబాటు

(27 వ పేజీ తరువాయి)

ఇంతకంటె ఈ కాలంలో చెప్పుకోదగ్గ సారస్వత రచనలేవీ పైకిరాలేదు

హంగరీ ప్రజాసంస్కృతి శాఖమంత్రి జోసఫ్ రెవై ఒకసారి హంగరీ రచయితల సమావేశంలో ప్రసంగిస్తూ ప్రేమ, భక్తి మొదలైన విషయాలు సారస్వతానికి తగిన విషయాలు కావని బహిరంగంగా ఖండించాడు.

ఇలాంటి పరిస్థితులలో 1953 లో అప్పటి కమ్యూనిస్టు ప్రధాని రాకోసి తన హంగరీ ప్రధాని పదవికి రాజీనామా ఇచ్చాడు అతని స్థానంలో ఇమ్రీ నాజ్ ప్రవేశించాడు. ఇతడు స్టాలిన్ కాలంలో ప్రవేశపెట్టిన కమ్యూనిస్టు సంప్రదాయాలన్నీ చాలావరకు తొలగించివేసి, వాటి స్థానంలో కొంచెం స్వాతంత్ర్య వాతావరణం కల్పించాడు. స్టాలిన్ తర్వాతియుగం ఇతనితోనే ప్రారంభమైనది. ఇతడు హంగరీ జాతీయ సంస్కృతియెడల కొంచెం ఎక్కువ భక్తిశ్రద్ధలే కనబరిచాడు.

ఈ సమయంలోనే సారస్వతరంగంలో కూడా కొంచెం స్వాతంత్ర్య సూచనలు కనిపించాయి. హంగరీ సారస్వత వారపత్రిక సిల్లాగ్ కమ్యూనిస్టుపార్టీ ధోరణిని మక్కీకి మక్కీగా అనుసరించే రచయితలను పట్టుకొని గట్టిగా దుయ్యబట్టింది ఈ ధోరణిలో రచించిన గ్రంథాలు పార్టీ అధినాయకుల అనుగ్రహం సంపాదించవచ్చునుగాని, చదవడానికీ, వినడానికీ చాలాచప్పగా, చప్పగా ఉన్నాయని నిశితంగా విమర్శించింది. సారస్వతరంగంలో ఒక క్రొత్త కేక వినిపించాలని ఈ పత్రిక ఎలుగెత్తి చాటింది

దీనితో తమ శృంఖలన్నీ విడిపోయాయని రచయితలెంతో సంతోషించారు. కుజ్ కో, బెంజమిన్ మొదలైనరచయితలు నిర్భయంగా 'ప్రేమ' మొదలైన సాంప్రదాయక విషయాలపై రచనలు సాగించారు. టిబోర్ డెరీ, తమాసీ, మెదలెట్ రచయితలు తమ నవలలోను చిన్నకథలలోను, కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతాలు నొక్కి వక్కాణించడం మానేశారు.

ఇంతేకాగ. కమ్యూనిస్టులు కాని రచయితలు, కమ్యూనిస్టు వ్యతిరేక రచయితలు కూడా నిర్భయంగా తమ రచనలు సాగించడం ప్రారంభించారు. వీరిలో లాజ్ లో నెమెత్, జోసఫ్ ఎర్కెలీ మొదలయినవారు ప్రముఖులు. ఇంతేకాక పూర్వం హంగరీలో ప్రాచీన రచయితలుగా పేరు పొందిన 6 వందలమంది గ్రంథాలపై నిషేధాజ్ఞ తొలగిపోయింది. క్రమంగా ఆ గ్రంథాలన్నీ తిరిగి గ్రంథాలయాలలోను, పుస్తక విక్రయశాలలోను ప్రవేశపెట్టారు. దీనితోబాటు ప్రసిద్ధ ప్రాచీన హంగరీ రచయితల గ్రంథాలను అభ్యుదయ ధోరణిలో అన్వయించడంకూడా ప్రారంభించారు.

కాని ఈ సారస్వత స్వాతంత్ర్య ధోరణి హంగరీ అధినేతల కంతగా రుచించలేదు కొంతమంది రచయితలు, నిర్భయంగా హంగరీ ప్రజాసామాన్య మెదుర్కొంటున్న దుర్భరపరిస్థితులు నిర్మొహమాటంగా వర్ణించడమే దీనికి కారణం.

కమ్యూనిస్టుపార్టీ ఈ పరిస్థితిని వెంటనే పడగొట్టివేసింది. 1954 మార్చిలో పార్టీపత్రిక రచయితలందరు ఈ స్వాతంత్ర్యానికి గల అవధులను గుర్తించాలని గట్టిగా హెచ్చరిక చేసింది. ప్రజా విరోధులు నూతనంగా హంగరీలో స్థాపించిన 'ప్రజా స్వామ్యానికి' నిప్పు తొడుతున్నారని దుమ్మెత్తిపోసింది. రచయితలందరు కొన్ని నియమాల కనుకూలంగా రచనలు సాగించాలని నిర్దేశించింది. ఆ నియమావళిని ఎవరూ అతిక్రమించరాదని శాసించింది. సారస్వతం, కమ్యూనిస్టుపార్టీ ఆదర్శాలకు అణిగి మణిగి ఉండితీరాలని బాహాటంగా ప్రకటించింది

కమ్యూనిస్టుపార్టీ రచయితలందరికి 'సామ్యవాద వాస్తవికత' చిత్రించవలసిన ఆవశ్యకత ఉన్నదని నిష్కర్షగా నియమించింది.

దీనితో రచయితలకు క్రమక్రమంగా స్వాతంత్ర్య భానూదయం కాగలదని ఆశించిన వారందరికీ బాగా ఆశాభంగం కలిగింది. ఈ ధోరణిరచయితలపై క్రమక్రమంగా అధికారుల నిఘా లెక్కువయ్యాయి. 1955 ప్రవేశించేసరికి ఈ నిఘాలింకా బాగా ఎక్కువైపోయాయి.

1955 మార్చి 22న కమ్యూనిస్టు రచయిత తామాసీ ఈ విషయం ప్రసంగిస్తూ, రచయితలంపెరు శ్రామికవర్గ నియంతృత్వ సిద్ధాంతం అంగీకరించి, వానికనుగుణంగా నడుచుకోవాలనీ, రచయితల ప్రత్యేక స్వాతంత్ర్య సిద్ధాంతం పనికిరాదని అన్నాడు.

కాని దీనివల్ల పరిస్థితులేమీ బాగుపడలేదు పీటర్ వీరాస్, యువరచయితలందరినీ తమ స్వాతంత్ర్య ధోరణి వదులుకోకూడదని హెచ్చరించాడు ఇతణ్ణి ఇటీవల ప్రభుత్వం బాగా ప్రోత్సహించింది. ఇతడు కమ్యూనిస్టు వర్గానికి చెందిన రచయిత కాడు. ఇతనితోబాటే టిబర్ డెరీకూడా ఈ తిరుగుబాటులో పాల్గొన్నాడు. కావడానికితడు కమ్యూనిస్టు రచయితే. కానీ పీటర్ వీరాస్ అడుగుజాడల్లోనే నడిచిపోయాడు. ఇతడు రచయితలంతా తమ ఆత్మప్రబోధానికి అనుగుణంగానే రచనలు సాగించాలని అన్నాడు. పిమ్మట ప్రసిద్ధ రచయిత 'గ్యూలాహే' కూడా ఈ మార్పులే అనుసరించాడు. గ్యూలాహే అధికారవర్గాలకు దాసోహమనే రచయిత అని అందరు అనుకొనేవారు.

ఇతడుకూడా అధికారవర్గాలపై ఎదురు తిరుగడంతో అధికారవర్గాల కిదంతా బాగా కన్నెర్రగా తయారయింది.

1955 అక్టోబరు 15 వ తేదీని కమ్యూనిస్టు పార్టీ అధికార దినపత్రిక ఈవిధంగా స్వాతంత్ర్యం అర్థించే రచయితలందరు తప్పుదారి తొక్కే అవకాశవాదులని దుమ్మెత్తిపోసింది.

ఆనాటినించీ మళ్ళీ హంగరీ రచయితల స్వాతంత్ర్యానికి గట్టి శృంఖలాలేర్పడ్డాయి.

వారి స్వాతంత్ర్యవాంఛ ఎంత బలంగా పైకుబికినా, చివరకి ఆ విషయం అధికారి కబంధహస్తాల్లోపడి సతమతమై ఛిన్నాభిన్నమైపోయింది. ★

వనితా లోకం

ఇద్దరు ప్రసిద్ధ భారత నారీమణులు

"మన దేశములో నేను గర్వించదగిన దేదయినా ఉన్నదనుకొంటే, అది స్త్రీలకు సంబంధించినదేనని చెప్పాలి. భారత రమణుల అందచందాలు, అణకువ, అభిమానము, మేధశ్శక్తి, స్వార్థత్యాగాలే నా గర్వకారణాలు. భారతదేశపు ఔన్నత్యాన్ని వ్యక్తీకరించగలగటము స్త్రీల చేతనే అవునుగాని, పురుషులవల్ల కాదు," అని ప్రధాని నెహ్రూ సందర్భము వచ్చినప్పుడంతా అంటూ ఉంటారు ప్రధానికి గర్వకారణములయిన భారతరమణుల పురోగమనము ఇతరదేశాలలోని స్త్రీలతో పోటీ చేయగలగటము ప్రశంసాపాత్రమైనది.

మన దేశములో ఈ శతాబ్దములో అనేక మంది స్త్రీలు ఉన్నతవిద్య సాధించారు; సాంఘిక, ఆర్థిక, రాజకీయ, విద్యా సాంస్కృతిక రంగాలలో కృషిచేసి కృతకృత్యులవుతున్నారు; ప్రసిద్ధి గాంచుతున్నారు. వారి సేవాసక్తి, కీర్తి మన దేశములోనే కాక, ఖండాంతరాలకుకూడా వ్యాపించి విదేశీయులను సంభ్రమాశ్చర్యాలలో ముంచుతున్నాయి.

ప్రసిద్ధిచెందిన, భారత నారీగణాన్ని పేర్కొనే అవకాశము లభించినప్పుడు, ముందుగా శ్రీమతి విజయలక్ష్మి పండిట్‌ను గురించి చెప్పుకోవాలి ఈమెఖ్యాతి ఖండాంతర వ్యాపచెందిన కారణము ఉన్నత కుటుంబములో జన్మించటము కాదు— భారతప్రధానికి ముద్దుచెల్లెలు అయినంత మాత్రంచేతకూడా కాదు; ఈమె స్వయం ప్రతిభ కలది; సర్వశక్తిమంతురాలు.

విజయలక్ష్మి

శ్రీమతి విజయలక్ష్మి పండిట్ 1900 ల సంవత్సరములో ఆగస్టు నెల 18 వ తేదీన నెహ్రూ వంశములో జన్మించారు. ఈమె కళాశాలలో ప్రవేశించి ఉన్నతవిద్యాభ్యాసము చేయలేదు. ఇంటివద్దనే ఉపాధ్యాయులవద్దచదువుకొన్నది. 1921లో రంజిత్ సీతారామ పండితునితో వివాహము జరిగింది. 1932 నుండీ రాజకీయ రంగములో ప్రవేశించి నిర్విరామముగా కృషిచేస్తున్నారు. 1935 లో ఎడ్యుకేషనల్ కమిటీకి చైర్‌మన్‌గా ఎన్నికైనారు. ఆ సంవత్సరములోనే, అలహాబాదు మునిసిపల్ బోర్డుకు కూడా చైర్‌మన్‌గా ఎన్నికయినారు. 1937 లో యు. పి. శాసనసభకు సభ్యురాలుగా ఎన్నుకొనబడ్డారు. 1940 నుండి 42 వరకు అఖిలభారత మహిళా మహాసభకు అధ్యక్షురాలయినారు. శాంతి స్వాతంత్ర్యాలకై కృషిచేస్తున్న అంతర్జాతీయ మహిళా సంఘానికి ఉపాధ్యక్షురాలయినారు. 1947 లోను 1948 లోను ఆమె ఐక్యరాజ్య సమితిలో భారత ప్రతినిధి వర్గానికి నాయకురాలిగా హాజరయినారు. 1953 లో ఐక్యరాజ్యసమితికి అధ్యక్షురాలిగా ఏకగ్రీవముగా ఎన్నికైనారు. ఈ అగ్రాసనాధిపత్యము స్త్రీలకు లభించటము అదే మొదటి పర్యాయము ఇంతటి గౌరవము ప్రప్రథమముగా ఒక భారత మహిళకు లభించటము ఆమె అదృష్టముచేతనే కాకుండా, అనేకమంది జ్ఞానులను, యోగులను, శూరులను, వీరులనూ గన్న పుణ్యభారతదేశానిది కూడా.

శ్రీమతి రామారావు

అంతర్జాతీయముగా ప్రఖ్యాతిగాంచిన భారత నారీమణులలో శ్రీమతి ధనవంతీ రామారావు ఒకరు. బొంబాయి రాష్ట్రము లోని హుబ్లీలో 1893 లో ఈమె జన్మించింది. మదరాసు నగరములోని క్వీన్ మేరీస్ కళాశాలలో ఆంగ్ల అధ్యాపకురాలిగా పనిచేస్తూ, మహిళా సంఘాలలో కృషిచేస్తూ ఉండేవారు. ఆసంఘాలద్వారా స్త్రీజనాభ్యుదయానికీ, స్త్రీలహక్కుల కొరకూ పాటుపడుతూ ఉండేవారు. ఈమె సాంఘిక సేవలో స్త్రీజనాభ్యుదయము, శిశు సంక్షేమము, వికలాంగుల సంక్షేమము, వాటికి సంబంధించిన కార్యకలాపాలు ఇమిడి ఉంటాయి

1927-28 లో అఖిల భారత బాల్య వివాహ నిషేధసంఘానికి కార్యదర్శినిగా ఎన్నుకొనబడి, ఈమె చేసినకృషి శ్లాఘనీయమయినది. 1929 లో ఈమె లండనులో ఉండగా, అఖిలభారత మహిళా సభకు అక్కడి ప్రతినిధిగా ఎన్నుకొనబడ్డారు భారతదేశములోని మహిళోద్యమాలను గురించి ఇంగ్లండు నాలుగుమూలలా ప్రచారము చేశారు ఆసంవత్సరము లోనే బర్లినులో జరిగిన అంతర్జాతీయ మహిళాసంఘానికి భారత ప్రతినిధిగా ఎన్నికయినారు. 1938, 1939 లలో ఈమె దక్షిణాఫ్రికాలో ఉన్నప్పుడు దర్బానులో ఒక మహిళా సంఘాన్ని స్థాపించారు 1941 లో భారత దేశానికి తిరిగి వచ్చేటప్పుడు, బొంబాయిలో జరిగిన అఖిలభారత మహిళా సంఘానికి అధ్యక్షురాలయినారు. 1943 44 లో బిజాపూర్ బెంగాలులోని ప్రజల క్షామ నివారణార్థమై అపారమయిన కృషిచేశారు. అఖిల భారత మహిళాసంఘ పక్షాన గ్రామాలలో ఆరోగ్యసముతులను స్థాపించారు. 1947 నుండి 1949 వరకు స్త్రీ సంక్షేమ కార్యక్రమాలను పర్యవేక్షించటానికి అమెరికా సంయుక్త రాష్ట్రాలలోనూ జపాను దేశములోనూ పర్యటించారు.


స్వతంత్రభారతములో దేశసౌభాగ్యము ప్రణాళికలచేత సాధింపబడుతున్నది సంఘ సంక్షేమ కార్యకలాపాలు పంచవర్ష

ఇద్దరు భారత నారీమణులు

ప్రణాళికలలోనివే. ఈ కార్యక్రమాలచేత ప్రజలు సాంఘిక ఆర్థిక రాజకీయ విద్యా వైజ్ఞానికముగా పురోగమించి జాతిని ఉత్తేజపరచగలరు. ఈ కార్యక్రమాలలో చేరినది కుటుంబనియంత్రణము. శ్రీమతి ధనవంతీ రామారావు ఈ శాఖలో కృషిచేయనారంభించారు. 1952 లో బొంబాయి నగరములో కుటుంబనియంత్రణ ప్రచారానికిగాను మూడవ అంతర్జాతీయ మహాసభను వ్యవస్థీకరించారు. దీని ఫలితముగా ఈమె ఆధ్వర్యముక్రింద అంతర్జాతీయ కుటుంబనియంత్రణ సంఘ స్థాపన జరిగింది. ఆ సంవత్సరములోనే అంతర్జాతీయ శిశు సంక్షేమ సంఘాన్ని నెలకొల్పారు.

భారత ప్రభుత్వ ఆరోగ్యశాఖ పక్షాన కుటుంబనియంత్రణకై ఏర్పడిన పరిశోధక సంఘములో, శ్రీమతి ధనవంతీ రామారావు నియమింపబడ్డారు. 1954 నుండీ కుటుంబనియంత్రణకై గ్రామాలలోకూడా కృషిచేయనారంభించారు ఈమె ప్రజల సాంఘిక నైతికారోగ్యములకొరకు ఏర్పడిన సలహా సంఘానికి అధ్యక్షురాలుగా కేంద్రసంఘ సంక్షేమసంఘముచేత నియమితులైనారు.

శ్రీమతి ధనవంతీ రామారావు సుప్రసిద్ధులయిన శ్రీ బెనగల్ రామారావుగారి తీసమణి అయినప్పటికీ సాంఘిక కార్యకలాపాలలో పాల్గొని, సంఘ సంక్షేమానికై కృషిచేసి భర్తహోదాకు తగినకీర్తి ప్రతిష్ఠలను స్వయముగా ఆర్జించుకున్నారు. చిరునవ్వులను చిందిస్తూ అనర్గళముగా ఉపన్యసించి సభ్యుల నాకర్షించగలగటమే ఈమె ప్రసంగ ధోరణిలోని ప్రత్యేకత. ఈమె పలుకులెంత మాధుర్యము కలవో, అంతకఠినమయినవి. ఎంతకఠినమయినవో, అంత ప్రజాహితకరముయినవి. పగలు పన్నెండు గంటలకాలము సేవచేస్తున్నప్పటికీ తృప్తిచెందని సంఘసేవిక శ్రీమతి ధనవంతీ రామారావు. ★



అద్దమూ, అందమూ

—ఫొటో: పి గురుమూర్తి.

విలువైన సలహాలు:

ఇంటింటికీ పుస్తకాలసరఫరా

నేను లోపలికి వచ్చేసరికి కల్లా, అన్నయ్య నానా హంగామా చేస్తున్నాడు. పరాగ్గా గోడ గడియారం వైపు చూశాను పది ఇరవయి అయింది అప్పటికి కాని అర్థమయింది కాదు. అన్నయ్య కోపానికి కారణం ఆరోజు ఉదయాన్నే "పాంటు గుండీలు ఊడిపోయాయి కొంచెం కుట్టిపెట్టు" అన్నాడు. పక్కవారి అమ్మాయితో మాట్లాడుతూ ఆవిషయం మరిచేను. ఆ మాటే అన్నయ్యతో అంటే తోక తొక్కిన త్రాచులా లేచేడు "ఏముంది మీ కబురుకి, ఎంతసేపూ, ఏంకూరొండేశు? ఏంచీర కొనుక్కున్నారనేగా" అన్నాడు.

వదినా మరదళ్ల గోష్ఠి ★★★ తీరిక సమయాలలో గృహ పరిశ్రమలు

ఆమ్లాజాం చేసే పద్ధతి

"ఎంతసేపు చెప్పినా ఆడవాళ్లు క్షణంసేపు కూడ ఖాళీగా ఉండకూడదనే అంటావు గదా. ఉదయం లేచింది లగాయతు అంతులేని చాకిరీతో సతమతమైపోతూ వున్నా గాని పురుషులతో పాటుగానే నీవు కూడా వంతపాట పాడుతూనే వుంటావు."

"నువ్వు అనేదానిలో కూడ సబబు లేకపోలేదు. నేను కూడా స్త్రీనే. మీ అందరి లాగానే చాకిరితో ఇదైపోతూ వున్నదాననే. ఇంకా చెప్పాలంటే, మీ అందరిలాగున పనిమనిషిని కూడా పెట్టుకోకుండా అన్ని పనులు స్వయంగా చేసుకుంటున్నాను. కాని మనంకూడ ఒక్క విషయం ఆలోచించాలి. ఆదరాబాదరా, ఉడికీ ఉడకని పదార్థాలు వేసి పెడితే తిని, ఆఫీసుకు వెళ్ళిమించి పోతూ వుండని పగుగత్తి, నెల ముప్ఫై

ఎ. మాణిక్యాంబ

చాకిరి చేసి, నీరసపడి ఇంటికి వచ్చిన ఆ జీతపుడబ్బులు ఈ రోజుల్లో చాలక నానా అవస్థలూపడే పురుషుల బాధల్లో మనంకూడ పాలు పంచుకోకపోతే ఎట్లా గడుస్తాయి రోజులు? మనకి చేతనైన పనులు మనంకూడా చేసి దన్నీళ్ళకు వసి నీళ్ళతో సన్నటు కాలక్షేపం చెయ్యొచ్చు. మన దేశంలో ముడిపదార్థాలకు కొదువలేదు. కావలసినదల్లా శ్రద్ధ, ఆసక్తిని. ఏమంటావు?"

"నిజమే వదినా! ఈ మధ్యన నువ్వు చెప్పిన విధంగా అనేక వస్తువులు తయారు చేశాను. వాటిని బజారునుంచి తెప్పించటం మానేటప్పటికి డబ్బులు వాల్గు వెనకేసుకోగలిగాను. మన ఇంటికి కావలసిన వస్తువులు మనమే సాధ్యమైనంత వరకు తయారు చేసుకుంటేనే చాలు మధ్య తరగతి కుటుంబాలకు ఎంతో ఆదా చేసినట్లుగా వుంటుంది. పండను నిలవచేయటం, పండ్లరసాలు తీసి వాటిని సీసాలలో పోసి నిల్వచేయటం, మార్మలేడ్‌లు, జామ్‌లు వగైరాలు తయారుచేసి అమ్మడం, సులభంగా చెయ్యవచ్చు. ఈ పూట ఏం తయారుచేద్దాం?"

"పాశ్చాత్యదేశాల్లో ముఖ్యంగా అమెరికా, ఇంగ్లండు, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా దేశాలలో పండ్లను నిలవచేయటం వాటితో జాం, మొదలైనవి చేయడం ఒక పరిశ్రమగా సాగిస్తారు. ముఖ్యంగా స్త్రీలు ఈ పరిశ్రమను అతి నైపుణ్యంగా కొనసాగించి, ఇతర దేశాలకు ఎగుమతి చేసి ఎంతో డబ్బు సంపాదిస్తున్నారు. కాని మన దేశంలో, అందులోను మన ఆంధ్రదేశంలో మాత్రం స్త్రీలకు ఆ శ్రద్ధగాని, ఆసక్తిగాని లేదు. ఇది ఒకవిధంగా మన దౌర్భాగ్యమే ననాలి"

★ ఇంటింటికీ పుస్తకాల సరఫరా ★

మా ఆడవాళ్ళకి ఎంతసేపూ తిండీ బట్టా తప్ప రెండో విషయం అక్కర లేదు. అంటాడు అన్నయ్య. అన్నయ్య మాటా కొంత వరకూ నిజమే అనిపిస్తుంది. మాట్లాడేందుకు, అంతకన్నా ఇతర విషయాలు లేకపోవడమే అందుకు కారణం అనిపిస్తుంది నాకు. మన స్త్రీలలో చాలమంది "మాకు పేపరు చదివే అలవాటు లేదమ్మా" అంటారు. అది ఎంత వరకు నిజం అన్నది వేరే విషయం. "అలవాటు" అన్నది అవకాశాలను బట్టి వుంటుందని నా అభిప్రాయం.

మధ్య తరగతి కుటుంబాలలో ఎందరికి పేపర్లూ, పుస్తకాలూ కొనుక్కునే తాహతు వుంటుంది? ఏదో కొద్ది అవకాశం వున్నవారిలో నైనా, మగవారికి అనవసరం అనిపిస్తే, ప్రత్యేకం స్త్రీల కోసం పత్రికలూ, పుస్తకాలూ కొని తెచ్చే పురుషు లెందరు? మగవారంటే ఏ లైబ్రరీలోనో, రీడింగురూములోనో చదువుకోగలరు. ఆడవారికి ఆ అవకాశం ఏదీ? కొన్ని వూళ్ళలో మహిళా గ్రంథాలయాలు. మహిళా సంఘాలు వున్నమాట నిజమే. కాని వాటిని అన్ని సమయాల్లోనూ తీసి వుంచరు కదా; ఆడవాళ్ళకి అనేకమైన పనులు. భార్యగా, తల్లిగా ఇంటి యజమానురాలుగా నిర్వర్తించ వలసిన విధులనంతం ఏదోరీతిగా వాటినన్నీ సరిదిద్దుకొని, ఇల్లు కదలబోతే, ఏ చుట్టమో, స్నేహితులో తయారు. ఇంక ఆ రోజుకి విద్యావ్యాసంగానికి స్వస్తే.

బజారునుంచి తెచ్చే సరుకులకు చుట్టబడే కాగితాలను కూడా అతిశ్రద్ధతో చదవందే వదిలి పెట్టని వారు చాలమంది వున్నారు. అలాంటి వారికి చదివే అలవాటు లేదనడం సాహసమే అవుతుంది వారికి లేనిది "అలవాటు" కాదు, అవకాశం.

ప్రస్తుతం ప్రభుత్వం చాలా గ్రంథాలయాలు ఏర్పాటు చేయిస్తున్నారు. గ్రంథాలయోద్యమం బాగా సాగుతోంది. వానినుంచి, చందాదారులు పుస్తకాలను ఇళ్లకు తెచ్చుకో వచ్చును. కాని, ఇక్కడా మళ్లా స్త్రీ, పురుష సమస్య. స్త్రీలు తమంతట తాము గ్రంథాలయాలకి వెళ్ళి పుస్తకాలు తెచ్చుకోరు. నేను చెప్పేది విద్యావతులయిన ఏకొద్దిమంది గూర్చో కాదు; భారత రాజ్యాంగం ప్రసాదించిన స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలను సవ్యంగా వుపయోగించుకోలేని సంఘభీరువులను గురించి. సాధారణంగా పట్టణాలలో ఇట్టి వారి సంఖ్య అధికం.

వీరికి చదువుకోవాలని ఆసక్తి ఎంతో వుంటుంది అవకాశం మాత్రం అత్యల్పం. ఇటువంటి వారి విద్యావ్యాసంగం చక్కగా సాగాలంటే వారికి పుస్తకాలు అందాలంటే గ్రంథాలయాలలోని పుస్తకాలను నౌకర్లచే చందాదారుల ఇళ్ళకు పంపే ఏర్పాటు బాగా చెయ్యాలి. అలా జరిగిననాడు మాత్రమే పబ్లిక్ లైబ్రరీల ఉపయోగాన్ని స్త్రీలందరూ, పొందగల్గుతారు. వచ్చిన కొద్దిపాటి చదువూ కృషిలేక, మరచిపోయే దుస్థితి స్త్రీలలో తొలగిపోతుంది అవిద్యా నిర్మూలనానికి ఒక విధంగా ఇది పరోక్ష కృషి అనవచ్చు. ★

—ద్వివేదుల విశాలాక్షి.

"ఉసిరికాయలతో జాం" తయారు చేద్దాం. ఇది ఎంతో రుచిగానూ, సువాసనగాను, బలవర్ధకమైన టానిక్ గానూ వుంటుంది

రాచవుసిరి కాయలతో నేనా? టాని క్కా గా వుంటుందని కూడా డాక్టరుకు మల్లే శెలవిస్తున్నావు గదా మరి రాచవుసిరి కాయలు తింటే జలుబు చేయును; గొంతుక బొంగురుపోవును; దగ్గు పడిశెంపట్టును.

అని డాక్టరు కమల అంటుందేం?"

నువ్వు చెప్పిన లక్షణాలు అన్నీ రాచ వుసిరికాయలకున్న మాట నిజమే కాని నేను చెప్పినది వాటిని గురించికాదు పెద్ద వుసిరి కాయలనుగురించి. "ఆమలకం అమృతతుల్యమైనది" అన్నారు.

అయితేసరే వదినా! ఈ వుసిరికాయలతోనే గదూ! భృంగామలకతైలం వగైరాలు చేసేది? "మనం ఊరుగాయకూడా పెట్టుకుంటాంగా. ఇదుగో వదినా! ఈ కాయలుతొక్కి గింజలు తీసి వేసి ఉప్పు వేసి మెత్తని ముద్దగానూరి బిళ్లలలాగా చేసి ఎండబెట్టి సంవత్సరం పొడుగునా పెరుగులో కలిపి తిరగమూతి పెట్టి తింటే ఆ పెరుగు పచ్చడి ఎంతరుచిగా వుంటుందనుకున్నావు! తింటే వదిలిపెట్టవు".

"నీ శెప్పేడూ తిండిరంధేగా. ప్రారంభం చేద్దామా?"

"లేడికి లేచిందే ప్రయాణ"మని ఇప్పటికిప్పుడేనా? ఇంట్లో నాలుగూ వున్నాయో లేదో చూచుకోవద్దూ?"

"దీనికోసం నాలుగూ అక్కర్లేదు. అయిదూ అక్కర్లేదు ఉసిరికాయలూ పంచదార ఉంటే చాలు. తయారైన తరువాత దాచేటందుకుమాత్రం నోరు వెడల్పు సీసాలు కావాలి"

ఇంతేనా? ఇంకేమేమి కావాలో అనుకున్నాను పంచదార ఏమాత్రం కావాలి?

కాయలగుజ్జు తూకానికి సమంగా పంచదార కావాలి.

ఊఁ అయితే చెప్పు ముందు ఏం చెయ్యాలి?"

"ముందుగా కాయలను డాగులేకుండా ఏరి వాటిని నీళ్లలో వేసి శుభ్రంగా కడగాలి. కడిగిన కాయల్ని ఒక —"

"రోటిలో వేసి రోకటిబండతో మెత్తగా పచ్చడిలాగున తొక్కాలి" అంతేనా?

"అది పచ్చడిచేసే పద్ధతి దీనికా పద్ధతి పనికిరాదు."

"కాదు వదినా! మనం గింజలు తీసి పారవెయ్యాలి గదూ. అందుకు రోటిలో వేసి గింజలు నలిగిపోకుండా తొక్కితే కాయలు తొనలు తొనలుగా విడిపోయి గింజలు విడిపోతాయి?

"ఆమాట నిజమే కాని ఇందుకు ఇంకో పద్ధతిని చెయ్యాలి కాయల్ని ఒక గుడ్డలో వేసి వదులుగా మూటకట్టి వేడి నీళ్ళలో వేసి ఉడకనివ్వాలి.

"ఎంతసేపు ఉడకాలి?"

"పదిలేక పదిహేను నిముషాలు చాలు. తరువాత కాయలమూటను వేడి నీటిలో నుంచి తీసి చల్లారనిచ్చి నలిచితే చక్కగా కాయలన్నీ తొనలు తొనలుగా విడిపోయి గింజలు వేరౌతాయి"

"చేతులు నొప్పి కలిగేటట్లుగా రోటిలో పోసి దంపకుండా ఈ పద్ధతి బాగానే వుంది. తరువాత?"

"తరువాత మెత్తగా ఉడికిన ఆకాయల ముక్కల్ని చేతితోగాని లేక రోటిలో వేసి గాని మెత్తగా గుజ్జు లాగున చెయ్యాలి. ఆ గుజ్జును త్రాసులో వేసి తూచాలి"

"ఊఁ తరువాత?"

"ఒక స్టెయిన్‌లెస్ స్టీలు గిన్నెగాని, ఎనామిలు గిన్నెగాని తెచ్చి దానిలో గుజ్జు తూకానికి సరిపడిన పంచదార వేసి పైన కొద్దిగా నీళ్ళు పోసి కుంపటి మీద వుంచి కాగబెట్టాలి. కొంతసేపటికి గిన్నెలోవున్న పంచదార నీళ్లలో కరిగి పాకం రావడం ప్రారంభిస్తుంది. అప్పుడు కాయల గుజ్జునుకూడ పంచదారతో కలిపి కాచటం ప్రారంభించాలి."

"ఎంతసేపు?"

"పాకం వచ్చేవరకూ కాచాలి. కాగుతూ వున్న పాకంలో ఒక కొయ్యగరిటను ముంచి పైకిఎత్తి చల్లారనిచ్చిన తరువాత, పాకం రానిపక్షంలో గరిటను వున్న పాకం అంతా క్రిందకు కారిపోతుంది. పాకం వచ్చినట్లుగా వుంటే గరిటను అంటుకొనివున్న పాకం గట్టిగా చిక్కగా తీగలాగున కారుతుంది. అవిధంగా వచ్చేవరకూ కాచాలి."

"తరువాత ఏం చెయ్యాలి?"

"మూతి వెడల్పుగల సీసాలు తెచ్చి వాటి శుభ్రంగా కడిగి వేడినీటిలో నుంచి తీసి తడిలేకుండా పూర్తిగా ఆరేవరకూ వుంచి వాటిలో వేడిగావున్న పాకంపోసి మూత పెట్టాలి. సీసాలకు మరమూతలు వుండాలి. వాటికి లోపలివైపున రబ్బరురింగు వున్నది చూచి తెచ్చుకుని వాడుకోవాలి."

"రబ్బరు రింగులవల్ల ఉపయోగం ఏమిటి?"

★ సబ్బులుచేసే పద్ధతి ★

ఏదుపు గట్టిగా పాటించతగినవాటిలో బట్టలు ముఖ్యమైనవి. సాధ్యమయినంత వరకూ ఇంట్లోనే ఉతికి శుభ్రంచేసుకుంటే, ఖర్చుకు ఖర్చూ తగుతుంది; ఇటు ఎక్కువ కాలం మన్ననూ మన్నుతాయి ఇంకోటి ఏమిటంటే, రంగులు వెలిసిపోకుండా ఉంటాయి చాకలి, సోడాలో రంగుచీరల్ని ఉడకేస్తే అవి గుర్తుపట్టడానికి కూడా వీల్లేకుండా తయారవడం అందరూ ఎరిగిన విషయమే.

ఇంక యీ బట్టలు ఉతకడానికి సబ్బు తయారుచేసుకోవడంకూడా చాలాసులభం. సబ్బుకూడా మనమే తయారుచేసి, మన వస్త్రాలు మనమే ఉతికి శుభ్రంచేసుకుంటే అప్పుడు ఎంతి ఆనందంగా ఉంటుందో,

> **అప్పుడప్పుడు**
>
> ఒక హాలీవుడ్ తార విదేశయాత్రకి వెళ్ళదలచి పాస్‌పోర్టుకోసం దరఖాస్తు పెట్టింది
>
> "మీరు అవివాహితులా?" అన్నాడు అక్కడి ఉద్యోగి.
>
> "అప్పుడప్పుడు అంతే" అంది తార

ఎంత గర్వంగా ఉంటుందో, అవి చేసి చూశాకనే పూర్తిగా తెలుస్తుంది. అందరూ సబ్బు చెయ్యవచ్చును. ఎటొచ్చీ కొంచెం జాగ్రత్తకావాలి.

కాస్టిక్ సోడా ... ఒక అరపౌను, (ఇది ఏ మెడికల్ స్టోర్సులో అడిగినా ఇస్తారు.) సుమారు ఒక అర్ధరూపాయ ఉంటుంది దీని ఖరీదు. చేత్తో ముట్టుకొంటే చేతులు కాలిపోతాయి. కాబట్టి మర్చిపోకుండా స్పూను నే వాడండి

కొబ్బరినూనె ¾ వీశ (స్వచ్ఛమయినది), నీళ్లు, కొబ్బరినూనె మూడు పవాశేర్లు ఒక గిన్నెలో పోల్చి, అంతేకొలతకి నీళ్లూ తీసుకోవాలి. కాస్టిక్ సోడా నీళ్లు నూనె మూడూ ఒక గిన్నెలోపోసి ఒక కఱ్ఱముక్కను తీసుకుని ఆ మిశ్రమమును కఱ్ఱతో గిలకొట్టాలి. అలా గిలకొట్టుతూవుంటే ఆ మిశ్రమము క్రమంగా వేడెక్కి ఉడకడం [illegible] పెడుతుంది. సుమారు గంట లేక గం[illegible] సేపు యిలా గిలకొట్టితే కొంతసేపటికి ఆ మిశ్రమము గట్టిపడుతుంది. బాగా చిక్కపడిన తరువాత ఒక కొయ్యచెక్కమీద మిశ్రమమును పోయాలి. ఇది బాగా ఆరిన తరువాత ముక్కలుగా కోసుకోవాలి. సుమారు ఒక వారంరోజులు వాటిని నీడను ఆరబెట్టాలి. ఇలా ఎండిన ముక్కలను దాచి జాగ్రత్తగా వాడుకొన్న చాలా రోజులుండును. దీనికేం పెద్ద ఖర్చుకాదు. బజారులో కొన్న సబ్బులకంటే ఖర్చుతక్కువే. శుభ్రముగా ఉంటుంది. పైగా మనము ఇంట్లో తయారుచేసుకున్నామనే తృప్తి ఉంటుంది. ప్రయత్నించి చూస్తారుకదూ?...... ★

కుమారి బాబ్జీ బేబీ,
—కపుతరం.

రబ్బరు రింగు మూతకు, సీసా మూతికి మధ్యలో వుంటుంది. మూతపెట్టి బాగా బిగిస్తే, గాలి లోపలికిపోకుండా కాపాడుతుంది. రబ్బరు రింగువున్న మూతపెట్టిన సీసాలో వున్న నీళ్లు కూడా కారవు. మామూలుగా ప్రతిమందు సీసా మూతిలోనూ రబ్బరు బిళ్ళ ఒకటి వుంటుంది చూడలా?

"జామ్" లో రంగుకాని, ఎస్సెన్సుగాని వెయ్యాలా?

"అక్కరలేదు. లేత పసుపు పచ్చరంగు దానంతటదే వస్తుంది. మంచిసువాసనగా వుంటుంది. గనుక ఎస్సెన్సు కూడ అక్కరలేదు.

"నిల్వవుండేటందుకు ఏమైనా కలపాలా?"

"అవసరంలేదు. కాని మూతలు మాత్రం గట్టిగా బిగిస్తే గాలి పోకుండా నిల్వవుంటుంది. మామూలుగా ఇంట్లో వాడకానికి కొద్దిగా చేసుకోవటం మంచిది కొంతకాలం నిల్వవుండాలంటే "జామ్" ను సీసాలో పోసిన కొంచెంసేపటికి అది చల్లారిన తరువాత పారాఫిన్ మైనం తెచ్చి ఒకగిన్నెలో వేసి కరిగించి చిన్నగరిటతో తీసి పాకం పైన పల్చగా పోసి అదిగట్టిపడే వరకూ ఆగి, తరువాత మూతలు గట్టిగా బిగించాలి. వాడుకొనుటకు ముందు చాకుతో ఒక ప్రక్కనుంచి మైనమును కొంచెం ఎత్తితే ఒకే బిళ్ళలాగున ఊడి వస్తుంది. దాని క్రిందనున్న "జామ్"నువాడుకోవచ్చు. సీసాలకు చక్కని లేబుల్సు అంటించి సెలోఫోన్ పేపర్లో చుట్టి ప్యాక్ చేసి అమ్మకానికి పంపవచ్చు ★

సినిమా

★ బొంబాయి సినిమా లేఖ ★

ఉభయకుశలోపరి

బొంబాయి ఫిలిం ప్రపంచ పరిభ్రమణం యథాప్రకారం సాగిపోతోంది. అదృష్టం సామర్థ్యం ఉన్నవాళ్లు ఒక అడుగు ముందుకు వేస్తున్నారు. అవి కొంచెం తక్కువ అయిన వాళ్లు ఉన్నచోట నిలదొక్కుకుంటున్నారు. లేనివాళ్లు ఓ అడుగు వెనక్కు వేస్తున్నారు.

పుకార్లు కల్పించేవాళ్లు కాయకష్టులా పాటుపడి పనిచేస్తున్నారు. రవాణా చేసేవాళ్ళు యథావిధిగా, తమ ధర్మాలను నిర్వర్తించుకుంటున్నారు

సౌదీ అరేబియా సావుకారు అబ్దుల్ వాహాబ్, నటి నదీరాల వివాహం విషయంలో బొంబాయి కల్పనా శిల్పులు అనల్పంగా కృషి చేశారు. హాహాలు హూహూలు లేవదీయబోయారు.

చివరికి కథ ముటుకు నిక్షేపంలా కంచి కెళ్ళింది. నాయకీ నాయకులు పెళ్ళి చేసుకుని కులాసాగా ఉన్నారు. విద్వేష పూరితులు కొద్దిమంది మినహా, యావన్మందీ అభినందించారు. ఆ సంగతి ప్రకటించారు.

పుకారు కాకపోయినా, నలుగురి నోటా నానుతున్న మాట, కొద్దిమంది నటీమణుల భవిష్యత్తు విషయం

మధుబాల కథ

మధుబాల వీరిలో ఒకర్తె

"మధుబాల దిలీప్‌ను ప్రేమించింది" అన్న ఈ విషయం రెండేళ్లుగా పుకారు లోకంలో పతాక శీర్షిక క్రింద వినబడుతోంది. ఈమధ్య అభిప్రాయ భేదాలలాటివి వచ్చాయన్నారు. ఇద్దరు కలసి నటించే కొన్ని చిత్రాల విషయంలో పేచీలుకూడా వచ్చాయి. వీటికి తోడు, మధుబాలకు ఏ క్షణాన తిక్క తిరుగుతుందో చెప్పలేమని, అందువల్ల ఆమెని తమ చిత్రాలలో బుక్ చేసుకోవడానికి తటాపటాయించవలసి వస్తూన్నదని, కొందరు నిర్మాతలు అంటున్నారు. ఈ కారణంవల్ల మధుబాల "హౌనీమూన్," "సవేరా" కాక మరి రెండు చిత్రాలనుండి తప్పుకోవలసి వచ్చినటు తెలియవచ్చింది. ఇది ఇలాగా, ఈమధ్య కొంత కాలంనుండి ఆమెకి కొత్తగా వచ్చిన కంట్రాక్టులు కూడా ఏవీ లేవు.

ఈ కారణంవల్ల ఆమె తీసుకునే డబ్బు రేటుకూడా పడిపోయింది.

మీనాకుమారి కూడా ..

డబ్బు విషయంలో, మీనాకుమారికూడా ఇదే స్థితిలో ఉంది. "నయా అందాజ్" వంటి కొన్ని చిత్రాలలో ఆమె నటన రాణించలేదు. చిత్రాలు కూడా రాణించలేదు. అందువల్ల ఇదివరకటంతగా ఆమె మాటకూడా అఖండంగా రాణించనట్టు కనబడుతుంది. దీనికితోడు ఆమెను బుక్ చేయవచ్చే నిర్మాతలకు, ఆమె భర్త కమల్ అమ్రోహీ పెట్టే షరతులను కొందరు హిరణ్యాక్ష వరాలు అని అభివర్ణిస్తున్నారు. ఇదికూడా, మీనాకుమారికి గిరాకీ తగ్గడానికి ఒక కారణం.

అలాగే "మోజానిరిగిప" బాక్సాఫీస్ పేర్లలో శంకర్ జైకిషన్‌లవికూడా వినబడుతున్నాయి.

న్యూఢిల్లీ, చోరీచోరీ చిత్రాలలో వీరి సంగీతం అఖండ ప్రజాదరణ నందుకుంటున్నా జాడలు గట్టిగా కనబడక పోవడంతో కొందరు పెదవులు చప్పరించారు.

తారాజువ్వల్లా...

కొందరికథ ఇలాఉంటే, కొందరికి అదృష్టం, పేరు, గిరాకీ తారాజువ్వల్లె పుంజుకుంటున్నాయి.

న్యూఢిల్లీ, దేవతచిత్రాల పేరు చెప్పి దక్షిణ భారత నాట్యతార వైజయంతిమాల పేరూ గిరాకీ మిన్నంటాయి. ఈనాడు దేశం మొత్తంమీద అందరికన్న ఎక్కువ డబ్బు తీసుకునేది ఆమే.

ముందడుగు వేసిన మహానటుడు దేవానంద్ పాకెట్‌మార్, సి. ఐ. డి. చిత్రాలతో ఇతగాడూ విశేష జనాదరణ పొందాడు



చేతన్ ఆనంద్ చిత్రం "అంజలి"లో చేతన్, నిమ్మీ.



"చోరీచోరీ" లో నర్గీస్.



పొన్నలూరి బ్రదర్స్ నిర్మిస్తున్న "భాగ్యరేఖ"లో జమున.

చలన చిత్ర కథ

ఇద్దరమ్మాయిలూ, ఇద్దరబ్బాయిలూ

ఇద్దరమ్మాయిలూ, ఇద్దరబ్బాయిలూ- -అయితే కథలేదు.

అయినా బోలెడుకథ ఉంది. అని బుజావు చెయ్యగలరు పి. జి. వోడ్‌హౌస్ లాంటి వాళ్లు. అటువంటివాళ్లు చెప్పిన కథలకు హాలీవుడ్ ఆస్థానకవులు ఎంతగా సినిమాటిక్ వైద్యం చేసినా, అవి బాగానే ఉన్నాయని పిస్తాయి.

"బోయ్ మీట్స్ గర్ల్ (అనగా ఓ పుత్రాడు ఓ పుత్రదాన్ని ప్రేమించడం అని తాత్పర్యం) అని కొట్టిపారేయడానికి వీలు లేదు. ఇలా అభ్యంతరం చెప్పడానికి కారణం, ఇందులో ఒకడుకాదు, ఇద్దరబ్బాయిలు ఇద్దరమ్మాయిలను కలుసుకుంటారు. కలుసుకున్నాక, లెక్క ప్రకారం ఏ జంట కాజంట హృదయాలు పరటా ఇచ్చుకో లేదు. చిక్కంతా అక్కడే.

అసలు, బిల్లీ బెన్సన్, టెడీఎడ్వర్డ్ అనే ఇద్దరు హీరోలూ ఒకేఒక్క హీరోయిన్ను బుక్ చెయ్యడంకోసం వేటకి బయలుదేరారు.

★ బొంబాయి సినిమా లేఖ ★

"భాయిభాయి," న్యూఢిల్లీ చిత్రాలవల కిశోర్ కుమార్ గిరాకీకూడా బాగా పెరిగింది. న్యూఢిల్లీ దర్శక నిర్మాత మోహన్ సైగాల్ ప్రతిష్ఠ హెచ్చింది. చాలామంది బొంబాయి నిర్మాతలేకాక, మదరాసువారు కూడా ఈయనను తమచిత్రాలకు దర్శకత్వం వహించమంటున్నారు.

అసహాయ శూరుడు

సంగీత దర్శకులలో యీ ఏడాది అగ్రతాంబూలం అనేకవిధాల ఓ. పి. నయ్యార్‌కు చెందుతుంది. సి. ఐ. డి, నయాఅందాజ్ లు విజయవంతం కావడానికి నయ్యార్ సంగీతం ప్రధానంగా దోహదం చేసింది. ఈ సంగతి నిర్మాతలకూ, నయ్యార్‌కూ తెలుసుకాబట్టి, నయ్యార్ గిరాకీ పెరిగిపోయింది.

నయ్యార్ ఒకవిధంగా అసహాయశూరుడు. ఇంతవరకూ అతడు సంగీతం కూర్చిన ఏచిత్రంలోనూ పాటలు వ్రాసినవారిలో రాజేంద్రకృష్ణ పేరూ, పాడినవారిలో లతా మంగేష్కర్ పేర్లూ కనబడవు.

"రాజేంద్రకృష్ణ రాసే పాటలకు నేను సంగీతం కూర్చను, నేను కూర్చిన పాటలు లతామంగేష్కర్ పాడడానికి వల్లకాదు" ఈ రెండూ, డబ్బుకన్న ముందరగా నయ్యార్ పెట్టే షరతులు.

నయ్యార్ మాట నమ్మిచెడినవారు లేరు కాని, నమ్మనివారివల్ల, నయ్యార్ రెండు లక్షల రూపాయల ఆర్జనను ఈ కారణంగా, బేఖాతిరిగా వదలిపెట్టాడు. ఇలా వదలేసినది పోయినా, అతని గిరాకీ నానాటికీ పెరుగుతోంది. సి. ఐ. డి. చిత్రానికి పూర్వం ఉన్నవాటికి రెట్టింపు చిత్రాలు ఈనాడు నయ్యార్ చేతిలో ఉన్నాయి ★

(ఆంధ్రవారపత్రిక బొంబాయి విలేఖరి)

బిల్లీ బెన్సన్ బ్రాడ్వేలో పెద్దపెద్ద బాక్సాఫీస్ దైవం. సంగీత నాటకాలలో మంచిపేరు తెచ్చుకున్నాడు.

చిన్నగా కొంచెం పొట్టిగా ఉంటే ఎడ్ కూడా ఉద్దండుడే.

ఒక శుభముహూర్తాన ఈ ఉద్దండు లిద్దరూ కలుసుకున్నారు. అప్పటికి బిల్లీ బెన్సన్ ఒక నాటకాన్ని, ఒక బ్రాడ్వే థియేటర్ లో మూడేళ్లనుంచిఆడుతున్నాడు. జనం అంతా తనివితీరా చూశారనీ ఇంక ఆ నాటకాన్ని హాలీవుడ్ కి బదలాయించవచ్చునని గ్రహించి, బిల్లీ, అతని ప్రొడ్యూసరూ కొత్తనాటకం వేస్తున్నారు. అది నిజానికి ఇద్దరబ్బాయిలూ ఒక అమ్మాయీ ఉంటే కథ.

ఎడ్ రావడంతో హీరోలు కుదిరారు తరవాయి హీరోయినే అందుకని, ఈ కొత్త నాటకానికి, నాయికను, అపురూప సౌందర్యరాశిని, అసమాన ప్రతిభావతిని, సంపాదించుకు రావలసి వచ్చింది. ఈ భారం హీరోలకే ఒప్పగించాడు ప్రొడ్యూసరు.

చలో పారిస్ అని వేటకి బయలుదేరారు. బ్రాడ్వే రాజకుమారులుబిల్లీ, ఎడ్డీ మాడో నాటికల్లా, ఇద్దరూ రెండు చేపలు పట్టారు.

బిల్లీ బుక్ చేసిన పిల్లపేరు బెట్సీ షేర్. చక్కని చుక్క అనుకున్నాడు బిల్లీ, ఒక థియేటర్ లో ఆమె నృత్యం చూస్తూ.

ప్రక్కన కూర్చున్న ఒక అమెరికన్ పలకరించాడు బిల్లీని.

"ఎవరో కొత్తపిల్ల. అయితేనేం బ్రహ్మాండంగా ఉంది నృత్యం" అన్నాడు అతనే కల్పించుకుని. బిల్లీ ఊకొట్టాడు. నృత్యం అయిపోయేలోగా, ఆ పక్కన ఉన్న అతడు, స్టేజిమీద అమ్మాయి ప్రతిభను తెగ పొగిడేశాడు. ఇతగాడి సర్టిఫికెట్లు ఎలా ఉన్నా, ఆ పిల్ల నచ్చింది బిల్లీకి.

అందుకని, నృత్యం పూర్తికాగానే, గ్రీన్ రూంకి వెళ్ళి కలుసుకున్నాడు. బిల్ బెన్సన్ అంతటివాడు తనని చూడవచ్చాడని వినగానే కొయ్యబారిపోయింది బెట్సీ.

బ్రాడ్వే నాటకంలో బుక్ చెయ్యడానికే వచ్చాడని వినగానే ఆనందంతో ఆశ్చర్యంతో మూర్ఛపోబోయి, బాగుండదని, కుర్చీలో కూర్చొని స్థిమితపడింది.

"మా నాన్న వస్తాడు ఉండండి" అంది. నాన్న వచ్చాడు.

ఆయన బిల్లీకి సుపరిచితుడే! థియేటర్ లో కూర్చుని, ఈ కొత్తపిల్ల ఎవరో చాలా బాగుందని బిల్లీకి నూరిపోసిన అపరిచితుడు ఇతడే.

"ఏం పనినాన్నా ఇది" అని మందలించింది బెట్సీ సంగతి తెలిసి.


"బావుంది. నాకేం తెలుసమ్మా. ఇతడింత అర్జంటుగా నిన్ను బుక్ చేస్తాడని. బిల్లీ బెన్సన్ పారిస్ వచ్చాడని తెలిసినప్పటి నించి, నిన్ను అతని దృష్టిలో పడెయ్యాలన్న ప్రయత్నంలో ఉన్నాను నేను. బ్రాడ్వే చాన్సంటే మాటలా?" అన్నాడు.

"మనం అమెరికాలో అడుగుపెట్టరాదన్నావుగా?"

"దానికేం ఫరవాలేదు. ఏర్పాట్లు చేస్తాగా" అన్నాడాయన.

సరే బిల్లీ, ఆ అమ్మాయిని బుక్ చేసి కాంట్రాక్టు రాయించుకున్నాడు. మర్నాడే న్యూయార్క్ ప్రయాణానికి ముహూర్తం పెట్టి.

ఇక, పారిస్ మహానగరంలో మరో వేట కెళ్లిన రెండో హీరో ఎడ్డీకి, ఒప్పల



ఎ. వి. ఎం. వారి "మిస్ మేరీ" లో మీనాకుమారి, జెమినీ ఆర్. గణేష్.

తప్ప వయారిభామ అనతగ్గ ఫ్రెంచిపిల్ల ఒకర్తె తటస్థపడింది. ఆమె పేరు గాబీ డుబ్యా వారే.

క్షేమంగా ఉంటుందనుకుని, ఆమెని బుక్ చేసేశాడు ఎడ్డీ

తీరా మోసి, ఈ హీరోలిద్దరూ కలుసుకుని పరస్పరం తమ తమ ఘనకార్యాలు తెలియచెప్పుకోవడంతో, కథకి కాసేపు మతిపోయింది.

"నువ్వు బుక్ చేసిన ఫ్రెంచిపిల్ల నాకేం క్షేమంగా కనబడలేదు" అన్నాడు బిల్లీ.

"ఏంచేస్తాం. జరిగిందేదో జరిగింది"

"అదేం లాభం లేదు. పైగా ఆ పిల్ల ఫ్రెంచి పిల్ల, మనకి పనికిరాదు."

"భేషుగ్గా పనికొస్తుంది. ఇద్దరు మగాళ్లు ఒక ఫ్రెంచి వనితను ప్రేమిస్తారనుకో"

"ప్రేమించరు. మన దగ్గరున్న కథలో వాళ్ళు అమెరికన్ అమ్మాయినే ప్రేమిస్తారు."

"పోనీ ఓ ఫ్రెంచి పిల్లని తరవాత ప్రేమించినట్టు మారిస్తే?"

"కుదరదు. ఇది ఇద్దరబ్బాయిలూ, ఒక అమ్మాయికథ"

"ఎలాగో ఇంకో అమ్మాయికి చోటు చేయలేము?"

"చెయ్యలేము"

సంప్రతింపులు విఫలమయ్యాయి. అందువల్ల ఫలితం వాయిదా పడింది. పంతాలు వేసుకుని ఇద్దరూ హీరోలూ తాము తాము బుక్ చేసిన హీరోయన్లు ఇద్దరినీ న్యూయార్క్ ఓడలో ఎక్కించారు.

ఓడమీద ఎక్కాక, వేడి చల్లారాక, చూస్తే సమస్య కొత్త చొక్కా తొడుక్కుంది.

బిలీ వెంట వచ్చిన హీరోయన్ బెట్సీ, బాగానే ఉంటుం దనిపించింది ఎడ్డీకి. అలాగే, ఎడ్డీ డిస్కవరీ అయిన ఫ్రెంచి నర్తకి గాబీ కంటికి, తన ఉద్ధారకుడుకన్న బిల్లీయే నదరుగా కనిపించాడు.

* * *

"మా వాడు, తెలీక పొరపాటున నిన్ను బుక్ చేశాడు. ఇప్పుడు నేను చెబుతున్నా కాంట్రాక్టు రద్దుచేసుకో" అని ఫ్రెంచి పిల గాబీతో నిష్కర్షగా చెప్పబోయిన బిల్లీ ఉపోద్ఘాతం సత్యంగానే ప్రారంభం అయినా ఉపసంహారం అనేది ప్రేమ గీతంతో జరిగింది.

"నీ పాట బావుంది గాని, ప్రేమ గీతాలకి, ఫ్రెంచి భాష పెటింది పేరు" అంది గాబీ. ఆ తరవాత బిల్లీ ఫ్రెంచి భాషలో ఆమెను ప్రేమించిన వైనాన్ని గానం చేశాడు.

అటు రెండో జంట ఫ్రెంచి భాష ప్రమేయం లేకుండా, అమెరికన్ గీతాలతోను, ఒక టాప్ డాన్సు సహాయంతోనూ ప్రేమ భావాన్ని పరస్పరం తెలుపుడు చేసుకుంది.

ఈ విధంగా హృదయాలు ఇచ్చి పుచ్చుకోవడం పూర్తి అయి, ప్రేమికులు చెరి రెండు ప్రేమగీతాలూ పాడే సరికి అపోహలూ, కయ్యాలు మొదలయ్యాయి.

ఎందుకంటే, బెట్సీని ప్రేమించిన ఎడ్డీకి ఫ్రెంచిపిల్ల గాబీ అనవసరం అని హఠాత్తుగా తోచింది. కేవలం తాను బుక్ చేయడమే ప్రధాన కారణంగా, పడుచుల మీద, ఆపిల్లని ఉంచి, తన ప్రియమిత్రుడిని ఇబ్బంది పెట్టడం తప్పు అని జ్ఞాపకం వచ్చింది. ఈ పాటికే బిల్లీ ఈ విషయం ఆమెకి చెప్పి ఉంటాడు. తనూ ఓసారి చెప్పేసి సానుభూతి తెలిపేస్తే సరి అనుకున్నాడు ఎడ్.

అలా అనుకుని, గాబీతో ఆసంగతి చెప్పే సరికి ఆపిల్ల విస్తుబోయింది. బిక్కమొహం పెట్టింది తరవాత కోపం తెచ్చుకుంది.

"బిలీ నిన్నరాత్రి నీతో ఈ సంగతి చెప్పలేదా?" అన్నాడు ఎడ్ ఆమె ధోరణి అంతు పట్టక.

"నిన్నరాత్రి బిల్లీ బెన్సన్ నాతో చాలా సంగతులు చెప్పాడు. నేను, వెన్నెల, సముద్రం, తన మనసు చాలా బాగుండటం, అతగాడు నన్ను ప్రేమించడం మొదలైనవి అనేకం చెప్పాడు" అంది గాబీ గిరుక్కున తిరిగి వెళ్లిపోతూ.

"బ్రదర్! కథ అడ్డంతిరిగింది కాబోలు!" అనుకున్నాడు ఎడ్డీ అనుకుని వెనక్కి తిరిగి. తన ప్రేయసిని కనబోయే సరికి ఆమెకూడా దిగాలుగా కనబడింది.

ఎడ్డీ నవ్వించి, కవ్వించచూశాడు గాని చిలుక పలకలేదు.

బెట్సీకి పట్టుకున్న బెంగ ప్రేమాయణానికి సంబంధించినదికాదు. వాళ్ళ నాన్న అమెరికా సంయుక్త రాష్ట్రాల ఆతిథ్యం పుచ్చుకొనక తప్పని పరిస్థితి ఏర్పడినందువల్ల.

వాళ్ళ నాన్న మంచివాడే. గుర్రప్పందాల లాటి జూదాలలో గట్టివాడు. ఎటొచ్చి ప్రభుత్వానికి రాబడిపన్ను కట్టలేదు అందువల్ల ప్రభుత్వానికి అతనంటే గిట్టలేదు. అందుకని, అతడు కూతుర్ని వెంటబెట్టుకుని యూరప్ వెళ్లి కాలక్షేపం చేస్తూవచ్చాడు. ఇప్పుడు, రాకరాక, తన ముద్దుబిడ్డకి బ్రాడ్వేస్టేజి ఎక్కే అవకాశం వచ్చిందని తెగించి, తిరిగి అమెరికాలో కాలు పెటబోతున్నాడు.

అమెరికామాట అలావుండగా అమెరికా వెళ్ళే ఓడలో కాలు పెట్టగానే, రాబడి పన్నుశాఖ తరఫున ప్రభుత్వాధికారులు పరామర్శచేసి యోగక్షేమాలు అడిగి ఆహ్వానం అందచేశారు. తనమూలాన తండ్రి ఖైదుకి వెళ్తున్నాడని దిగులు పట్టుకుంది బెట్సీకి. ఇంతా జరిగాక తీరాచూస్తే, ఇంకో ఫ్రెంచి అమ్మాయిని కూడా తను నటించబోయే వేషానికనే బుక్ చేశారనడంతో బెట్సీ మరింత బాధపడసాగింది.

ఈ కథారాజం సుఖంగా, ఓడలాగే అడంగి చేరడానికి హీరోలు చేసిన మామూలు ప్రయత్నాలు ఉపకరించలేకపోయాయి.

చివరికి, నికార్సయిన హీరోలు చాలా మందిలాగే వాళ్ళూ అసలు కథని గుర్తుపట్టడానికి వీల్లేకుండా మార్చి, అనువుగా కొత్తది అల్లారు.........

వాళ్ళు అల్లిన కొత్తకథలో ఇద్దరమ్మాయిలూ, ఇద్దరబ్బాయిలూ ఉంటారు. పన్నులు బకాయపడి, పశ్చాత్తప్తుడైన ఒక జూదరి ఉంటాడు. హీరోలిద్దరూ ఒక హీరోయన్ను బుక్ చెయ్యడానికి చెరో దారినా వెళ్లి చెరోపిల్లనూ బుక్ చేస్తారు. "నువ్వు తెచ్చిన పిల్ల వద్దంటే, నువ్వు తెచ్చినది వద్దంటారు"


ఇలా అనుకోవడంలో, ఆ గొడవలో ఒకడు బుక్ చేసిన పిల్లను మరొకడు ప్రేమిస్తాడు. ప్రేమించి పెళ్లి చేసుకుంటానంటాడు; కుంటాడు.........

ఈ కొత్త కథ వినేసరికి గాబీ, బెట్సీల కోపాలు మటుమాయమయ్యాయి. అపోహలు తొలగిపోయాయి చిరునవ్వులు వెలిగాయి.

కథ అనిపించని ఈ కథను పారమౌంట్ పిక్చర్స్ వారు "ఎనితింగ్ గోస్" అనే పేరుతో విస్టావిజన్లో టెక్నికలర్ చిత్రంగా నిర్మించారు. ఇందులో భారీ సెట్లు మంచి సంగీతం, నృత్యాలూ ఉన్నాయి. బిల్లీగా బింగ్ క్రాస్బీ, ఎడ్డీగా డోనాల్డ్ ఓ కానర్, బెట్సీగా మిట్జీ గయినర్, గాబీగా జీజీ మెరీ నటించారు. ★

సినిమా వార్తలు

నరసూవారు తెలుగు తమిళ భాషలలో నిర్మిస్తున్న చిత్రం "అక్కా చెల్లెలు" చాల వరకూ పూర్తిఅయింది. రెండిటికీ వేదాంతం రాఘవయ్య దర్శకత్వం నిర్వహిస్తున్నారు. సావిత్రి, గిరిజ, రెండింటిలోను అక్కచెల్లెళ్లుగా నటిస్తున్నారు. తెలుగు చిత్రంలో రామారావు, జగ్గయ్య, రేలంగి,





జోయావారి "బాలసన్యాసమ్మ"లో చలం.

మినర్వావారి "సారంగధర"లో ముక్కామల.

సి. ఎస్. ఆర్. బి. సీత మొదలగువారు పాల్గొంటున్నారు. సంగీతం రాజేశ్వరరావు, నిర్మాత వి. ఎల్ నరసు.

* * *

అంజలీపిక్చర్స్‌వారి జానపద చిత్రానికి "సువర్ణ సుందరి" అని పేరు పెట్టారు. భారీ సెట్స్‌తో, సంగీత నృత్యాలతో రూపొందుతున్న ఈ చిత్రంలో అంజలి, నాగేశ్వరరావు, రేలంగి, సి. ఎస్. ఆర్. ప్రభృతులు పాల్గొంటున్నారు. మాటలు మల్లాది రామకృష్ణశాస్త్రి, పాటలు సముద్రాల వ్రాస్తున్నారు. దర్శకుడు వేదాంతం రాఘవయ్య.

* * *

శారదా ఫిలింస్ అనే క్రొత్త సంస్థ "జయభేరి" అనే చిత్రం నిర్మిస్తున్నది. అంజలీ, నాగేశ్వరరావు, శాంతకుమారి, రేలంగి, సుమ్మడి పాల్గొంటున్న ఈ చిత్రానికి దర్శకుడు పి. పుల్లయ్య, రచన ఆత్రేయ, సంగీతం పెండ్యాల. నిర్మాత వాసిరెడ్డి నారాయణరావు.

* * *

సారథీవారి సాంఘిక చిత్రం "పెద్దరికాలు" జనవరి నాటికి పూర్తికావచ్చు. తాపీ చాణక్య దర్శకత్వాన తయారవుతున్న ఈ చిత్రంలో అంజలి, గిరిజ, హేమలత, రేలంగి, జగ్గయ్య, డా॥ గోవిందరాజుల సుబ్బారావు, సుమ్మడి, పెరుమాళ్లు పాల్గొంటున్నారు. ఆర్ల చిరంజీవి మాటలు, కొసరాజు, తాపీ ధర్మారావుగారలు పాటలూ వ్రాస్తున్నారు. సంగీత దర్శకుడు వేణు.



"ధరణికోట" నాటకంలో
అనవేమారెడ్డిగా డా॥ ఎం. వి. రావు

'ధరణికోట' నాటక ప్రదర్శన

మద్రాసు సుకృతలక్ష్మి విలాస సభకు చెందిన తెలుగు నాటకరంగ శాఖవారు అక్టోబరు మూడోవారంలో, "ధరణికోట" అనే చారిత్రక నాటకాన్ని ప్రదర్శించారు. రాజా అన్నామలై మందిరంలో జరిగిన ఈ ప్రదర్శనానికి ఆరోజు మద్రాసు తెలుగు పౌరులు చాలమంది వచ్చారు. నాటకంలో శ్రీయుతులు ఎ. వెంకటనారాయణ, డా॥ ఎం. వి. రావు, టి. రామప్రసాదరావు, శికశ్రీ, సి. పద్మనాథం, టి. గోవిందరాజ్, కుమారి కళావతి, రాజేశ్వరి, శారద మొదలగువారు పాల్గొన్నారు. పి. మోహనరంగం దర్శకత్వం వహించారు. బాబ్జీ సంగీతం సమకూర్చారు. ★

★ న్యూఢిల్లీ లేఖ ★

(11 వ పేజీ తరువాయి)

త్వభావం పెంపొందాయి. కనీసం ఈజిప్టుకు అండగా నిలబడానికి ముందుకొచ్చినట్లు అరబ్ రాజ్యాలు కనబడ్డాయి లేక ఈజిప్టును రక్షించింది "డాన్" పత్రిక దృష్టికి రెండు నాలుకలున్నట్లు కనిపించిన కాఫిరా?

భారత ప్రధాని మొదటినుంచీ ఈజిప్టును సమర్థిస్తూ నేఉన్నారు పాకిస్థాను చూడండి. బ్రిటిష్ వ్యతిరేక వైఖరి అవలంబించేముందు అమెరికా అభిప్రాయమేమిటో కనుక్కొని మరీ అవలంబించింది. ఒక్కటే చిక్కు. ఢక్కాలో బ్రిటిష్ ఇన్‌ఫర్మేషన్ కార్యాలయాన్ని ప్రదర్శకులు దగ్ధం చేయడాన్ని గూర్చి లండన్ "టైమ్సు" ఏమనుకొంటూందో ఇంకా తెలియలేదు.

ముస్లిమ్ రాజ్యమైన ఈజిప్టుపై పోలీసు చర్య పేరతో జరిగిన దురాక్రమణ మూలంగా 1939 తరవాత ఎన్నడూ లేనంత పెద్దకష్ట సమస్యలు బయలుదేరాయి భారతదేశంలోనే కాక ఇతర స్థలాలో కూడా ఇస్లాముకు ప్రమాదం రవచ్చని పాకిస్థానీలకు తెలిసి వచ్చింది. ఇంతా జరిగితే, టర్కీ, ఇరాక్‌లు ముసిం రాజ్యాలైన ఈజిప్టుపై అంత సానుభూతి చూపించనేలేదు.

లోగడ, సావుదీ అరేబియా రాజుగారు భారతదేశం వచ్చినప్పుడు 'మీ దేశమునందలి ముసల్మానులందరు క్షేమముగా నున్నారని తలంచెదను" అని కుశలప్రశ్నలు వేశారు. ఈ కుశలప్రశ్నలకు కారణం భారతీయ ముసల్మానుల కడగండ్లను గూర్చి పాకిస్థాన్ పెడుతున్న గావు కేకలే.

అంతర్జాతీయ ఆవశ్యకత ఇక్కడే వస్తుంది. ముస్లిమేతర అల్పసంఖ్యాకుల సంగతిని, ముఖ్యంగా తూర్పు పాకిస్థాన్‌లో హిందువుల దురవస్థను గూర్చి భారతదేశం వెలుపలి వాళ్ళెవళ్ళన్నా ఇంతవరకూ ఒక్కమాట గట్టిగా అన్నారా? పాకిస్తాన్‌లోని హిందువుల్ని గూర్చి పట్టించుకునేందుకు భారతదేశం కాక మరో హిందూ రాజ్యమూ, హిందూ ప్రభుత్వమూ లేకపోవడమే దీనికి కారణం. నేపాల్ ఒకవేళ ఏమన్నా అనదలచినా, మతాభిమానం గల రాజ్యమని అంతా తిటతారు అందుచేత మనం ఈజిప్టునుంచి నేర్చుకోదగిన గుణపాఠం ఒకటే ఉంది. భారతదేశం తన పొరుగురాజ్యాలైన పాకిస్థాన్, బర్మా, సింహళం, ఆఫ్ఘనిస్థాన్‌ల సంయుక్త బలం కంటే అధికమైన ఆయుధబలాన్ని సేకరించుకొని తన ఆధిక్యం నిలబెట్టుకోవాలి

రష్యా ఇందుకొక ఉదాహరణ. మధ్య ప్రాచ్యంలో దురాక్రమణను అణచివేస్తామని రష్యా బెదిరించగానే యుద్ధ విరమణ జరిగింది అంటే, గడచిన రెండుల ఏళ్ళవేలోనూ మానవ స్వభావం కాస్తయినా మారలేదన్న మాట ఆయుధబలానికే ఇంకా గౌరవం ఉందన్న మాట. సూయజ్ కాలవ ఈజిప్టుది కాక రష్యాదే అయితే, బ్రిటన్, ఫ్రాన్సులు 'పోలీసు చర్య' తీసుకునే ముందు అధమం రెండుసారయినా ముందూ వెనకా ఆలోచించి ఉండేవి

మరొక గుణపాఠం — సమిష్టి భద్రతకు ఏమేం చర్యలు తీసుకోవడం శ్రేయస్కరం? కాశ్మీర్ ఇందుకొక ఉదాహరణ. భారతదేశం చేసిన ఫిర్యాదును అమోఘంగా చర్చించినప్పటికీ, ఐక్యరాజ్యసమితి కాశ్మీరులో ఫలానా వాళ్ళది దురాక్రమణ అని ఖచ్చితంగా చెప్పడం తప్ప తతిమాహాం గామా అంతా చేసింది. ఈజిప్టు విషయంలో కూడా తమ దురాక్రమణను గూర్చి భద్రతా మండలి తీర్మానించడానికి వీల్లేకుండా బ్రిటన్ వీటో ప్రయోగించింది తీరా చేసి, సూయజ్ కాలవను ఆక్రమించుకోవడం దాకవరకూ పూర్తయ్యాక అప్పుడు యుద్ధ విరమణకు ఒప్పుకున్నది. ముందుముందు భారతదేశంమీద ఒకవేళ దురాక్రమణ జరిగితే, ఐక్యరాజ్యసమితి మన సహాయానికి వచ్చే ముందే భారతదేశం పరాక్రాంతమైపోవడానికి అవకాశం ఉందని మర్చిపోగూడదు. అంతేగాక మనమీదికి దండెత్తినవాడు నిజంగా దురాక్రమణ చేశాడా లేదా అనే విషయం తేలడానికి చాలా ఏళ్లు పట్టవచ్చు. రష్యా అడుగుజాడల్లో నడవదలిస్తే, దురాక్రమణదారుడు తాను ప్రజాస్వామ్య రక్షణకే భారతదేశానికి వచ్చాననో, లేక అభివృద్ధి నిరోధకులను అణచివేయడానికి వచ్చాననో, లేక ఎవడో "భారతదేశభక్తుడు" ఆహ్వానిస్తే దండెత్తి వచ్చాననో బుకాయించవచ్చు. బ్రిటిష్ వాళ్ళ అడుగుజాడల్లో నడవదలిస్తే తన దురాక్రమణకు పోలీసుచర్య అని ముద్దుపేరు పెట్టవచ్చు.

అందుచేత సమష్టి రక్షణ సమస్యను గూర్చి తీవ్రంగా పునః పునః ఆలోచించాల్సిన అగత్యం ఏర్పడింది.

బ్రిటిష్ ఫ్రెంచి దురాక్రమణ మూలంగా తూర్పు యూరప్‌లో, ముఖ్యంగా హంగరీలో జరుగుతున్న సంఘటనలకు రావలసినంత ప్రాముఖ్యం రావడం లేదు. కాని భారతీయ పత్రికలు ఈజిప్టుపై దురాక్రమణను ఖండించినంత తీవ్రంగానూ హంగరీపై సోవియెట్ దురాక్రమణను ఖండించడం మెచ్చుకోదగింది. కనీసం భారతదేశమైనా రెండు రకాల నీతులను అనుసరించడం లేదని దీనివలన స్పష్టమైంది.

"చిరంజీవి"

జూనియర్ పెరైరా అనే వ్యక్తి వయస్సు 167 సంవత్సరాల వరకు ఉండవచ్చునని నిశ్చయించారు. ఇతడు కొలంబియా దేశీయుడు.

చిరంజీవులను గురించి ప్రత్యేక పరిశోధనలు జరిపిన కొలంబియా శాస్త్రవేత్త ఇతన్ని జాగ్రత్తగా పరీక్ష చేశాడు ఇతని వయస్సు నూటఇరవై ఏళ్లకు తక్కువ ఉండదని నిర్ధారణ చేశాడు

మరికొందరు నిపుణులితని వయస్సు 167 సంవత్సరాలని అంటున్నారు ఇతనికి 130 సంవత్సరాలకు పూర్వం జరిగిన సంఘటనలు కొన్ని స్పష్టంగా జ్ఞాపకం ఉన్నాయి.

87 ఏళ్ళున్న ఒక వృద్ధురాలు, ఇతడు తన చిన్నతనంలోనే వయో వృద్ధుడని చెప్పింది

ఈ 'తాత' ఇంతకుపూర్వం 6 సార్లు పెళ్ళిచేసుకొన్నాడు. ఇంకా ఒక వివాహం చేసుకోవాలని ఉవ్విళ్ళూరుతున్నాడు ఆ కొత్త పెళ్లికూతురు లావుగా బొద్దుగా ఉండాలని కలలు గంటున్నాడు. ఆ అమ్మాయి అన్ని విధాలా ఇతని కొసరాగా ఉండాలట!

---

* * *

ఉర్దూ భాష

ఐక్యరాజ్య విద్యా, వైజ్ఞానిక, సాంస్కృతిక సంఘ సమావేశం ఇటీవల న్యూఢిల్లీలో మరొక చిన్న సైజు సంచలనం కలిగించింది మౌలానా అజాద్ మహాశయులు గమత్తు చేశారు ఆ సమావేశానికి తాము అధ్యక్షత వహించారు గదా; అందుచేత ఆ సంఘం వ్యవహారాలన్నీ ఉర్దూలోనే జరిపిస్తున్నారు. తెల్లారేసరికి ఉర్దూ అంతర్జాతీయ భాషైపోయి ఊరుకుంది. ★

★ మాటలెరుగని మమత ★

(8 వ పేజీ తరువాయి)

స్ట్రేటుగారు. ఏం చేయటానికీతోచక ఒక్క నమస్కారంచేశాడు. అదేగా ప్రస్తుతం తన దగ్గర ఉన్న అస్త్రం.

"ఏమయ్యా! లోకల్ సబ్ మేజస్ట్రేటు వేమిటి? స్ట్రేటులో ఉండి ఎన్నో జాగర్తలు చేయవలసిన వాడివి, ఇప్పుడు రావటం ఏమిటి. రావేమో ననుకున్నాం. వచ్చేవేం? ఉత్సవం ఆపు చేయటానికి వచ్చినట్లున్నావు కదూ" అని అనవలసిన మాటలన్నీ అనేశారు శ్రీ వారు.

"అది కాదండి..." అని అన్నాడే కాని తక్కినమాటలు నోరు పెగిలిరాలేదు. ఏమని చెప్పేటట్లు?

"నాకు తెలుసులేవోయి నీవు చెప్పే సంజాయిషి. ఏమని చెప్పుకోవాలో నీకే నోరు పెగిలిరాలేదు. నీలాంటి స్వార్థపరుడికి డికిలో మారు మూలలుగాని పనికిరావు పల్నాడు లాంటి ప్రదేశాలకు ట్రాన్స్‌ఫర్ చేస్తాను అని సెలవిచ్చారు.

ఈ మాటతో మేజస్ట్రేటుగారికి స్ట్రేటు స్ట్రేటు అంతా గిరగిరా తిరగటం మొదలు పెట్టింది. ముఖం ఆముదంతాగిన వాడిలాగా అయిపోయి నోట్లో మాటలు నోట్లోనే నిలిచిపోయినవి.

అందరూ ఉత్సవానికి ఇంత ఖుషీగా ఉంటే పాపం ఈ మేజిస్ట్రేటు మీద ఈ ముసుగు ఎందుకేయటం తీద్దాం అనుకొని సరే మీ ట్రన్స్‌ఫరు మాఫీ చేస్తాను. కానీ మీరు నేచెప్పినట్లు చేయండి" అన్నారు జిల్లా కలెక్టరయిన పల్లె దొరగారు.

ఈమాటకి మేజస్ట్రేటుగారి ముఖం వికసించి నోట్లోనే ఆగిపోయిన మాటలు ఊడి పడినవి "చిత్తం" అనే శబ్దంతో.

"మీ అమ్మాయిని ద్వారపాలకుడికి ఇచ్చివివాహం చేయండి" అన్నారు కలెక్టరుగారు.

ఈ మాటలు అనేటప్పటికి కలెక్టరుగారు తీసేశారనుకున్న ముసుగు ఆయనకు తెలియకుండా మేజిస్ట్రేటు గారి మీద పడి స్ట్రేటంతా కనిపించకుండా చేసినది.

ఈకండిషనుకు ఒప్పుకునే దానికంటె ట్రాన్స్‌ఫర్ నయమనిపించింది. ఈసంగతి కనిపెట్టిన కలెక్టరుగారు "అయ్యా! దీనికి మీరు యస్ అనండి. అంతా నాకు తెలుసు, నేనేం అంత అవ్యక్తంగా మాట్లాడటం లేదు. ద్వారాపాలకుడని సంకోచిస్తున్నారేమో. మీ కెంత ప్రయాసపడినా ఇంత కన్నా మంచిసంబంధం తేలేరు." కాస్త ఉపశాంతి కలిగించారు.

తరువాత ఏముంది యస్ అనటం, వివాహం జరగటం అయిపోయింది.

ఈ కాంగోపాంగా లాంటి కలెక్టరుగారు కుదిర్చిన వివాహంవలన ధర్మకర్త స్వరూపుడయిన ప్లీడరు గారూ మేజిస్ట్రేటు గారూ స్ట్రేటులో ఊరేగి వియ్యంకులయి కూర్చున్నారు.

ఈ పెళ్లికి అందరూ సంతోషించారు. కానీ ఈ పెళ్ళికొడుక్కి తనకూతుర్ని ఇద్దామనుకున్న పల్లెమామయ్యకు పెళ్ళి విందులు పయించలా. ఈ పెళ్లి ఇట్లా ఎందుకు ఎట్లా జరిగిందా అని డిటెక్టివ్ చేశాడు. ఎంతకూ తేలకపోయేటప్పటికి వెళ్లి పెళ్లికొడుకూ, పెళ్లికూతుర్నే అడిగేశాడు.

"ఏమిరా అయి ఉండవలసిన అల్లుడూ! ఈ పెళ్లి జరగటానికి కారణం ఎట్లాంటిది? దానికి బాధ్యులెవరు?" అని అడిగాడు పల్లె మామయ్య.

"దీనికంతటికీ ఒక సిగరెట్ ముక్క కారణం మామయ్యా! సిగరెట్ తెమ్మని గుళ్లో ద్వారం దగ్గర ఉండే బంట్రోతుని పంపించి, నేను వాడు ఉండేచోట నుంచోటంవలన ఇంత ప్రమాదం నీకొచ్చిపడింది." అని ఈ పల్లెమామయ్య పల్లెకూతురు తనకు తప్పిందిగా అనుకుంటూ సంతోషంగా చెప్పాడు.

"నీవు చెప్పేదేమిటమ్మా?" అని ఆ అమ్మాయిని అడిగితే ఏంమాట్లాడలేదు.

"ఏంరా పెళ్లికొడుకూ నీ భార్య మాట్లాడదేంరా?" అని పెళ్లికొడుకుని మళ్ళీ అడిగాడు పల్లెమామయ్య.

"అదా ఇంకా నీకు తెలియదా. ఆనాడు ఒకేఒక మాట గనక మాట్లాడినట్లయితే ఇంత గందరగోళం జరిగేదిగాదు. మా ఆవిడది మాట తెరుగని మమతలే మామయ్యా!" అన్నాడు ఫ్రెంచికట్ పెళ్ళికొడుకు. ఇంతలో ఈ పల్లెమామయ్య పల్లెకూతురిని తన మనుమడికి చేసుకోవటం ఇష్టంలేని బామ్మగారువచ్చి "ఇదుగో నేను చెప్తావిను. నీ పల్లెపిల్లను మా మనుమడికి చేయటం దేముడికి గూడా ఇష్టంలేదు. పెళ్ళి అనేది బ్రహ్మరాసిపెడ్తే అవుతుందిగాని, నీవూ నేనూ అనుకుంటే అవుతుందా!" అంది. అందరూ పకపక నవ్వారు. దీనితో పల్లెమామయ్య ముఖం పల్లబడింది. కానీ ఆ నలుపు నలుపులో కలిసిపోయి ఎవరికీ కనిపించలా. ★

★ హంగరి చరిత్ర ★

[30 వ పేజీ తరువాయి]

మధ్య కాలంలో హంగరీ కోల్పోయిన ప్రాంతాలను తిరిగి సంపాదించుకోవడానికి చాలా ప్రయత్నించింది. మొదట బ్రిటిష్ సహాయం కోరింది. తరవాత జర్మనీ, ఇటలీల సహాయం కోరింది. జర్మనీ సహాయంతో కొంత కొంతగా సాధిస్తూనే వచ్చింది. 1938, 1939 లలో జెకోస్లోవాకియా విభజన జరిగినప్పుడు, హంగరీ స్లోవాకియాలో కొంత భాగం, రుతీనియా తిరిగి సంపాదించుకుంది. 1940 లో ట్రాన్సిల్వేనియాలో సగభాగం రుమేనియానుండి సంపాదించింది. యుగోస్లావియానుండి పూర్వపు ప్రాంతాలను తిరిగి సంపాదించడానికి హంగరీ జర్మన్ దాడిలో పాల్గొన్నది. తర్వాత జర్మనీతో కలిసి రష్యాపై దండయాత్రలో పాల్గొన్నది. 1944 మార్చి 22 న హిట్లరు హంగరీని కూడా ఆక్రమించుకుని హోర్తీని అధికారంనుంచి తొలగించాడు. హంగేరియన్ నాజీపార్టీ నాయకుడైన షలాసీని ప్రధానిగా నియమించాడు. ఈ కొత్త ప్రభుత్వం అప్పట్లో హంగరీలో ఉన్న 10 లక్షల మంది యూదులను పోలెండులోని నాజీ హత్యాకేంద్రాలకు పంపి హత్య చేయించింది.

రెండవ యుద్ధం తరవాత

తరవాత రష్యా హంగరిలో సగం దాకా జయించి ఆక్రమించుకుంది. హంగేరియన్ ప్రధాన సేనాధిపతి జనరల్ మిక్లోష్ కొత్త ప్రభుత్వాన్ని ఏర్పరచి 1945 జనవరి 20 న మిత్రరాజ్యాలతో సంధి చేసుకున్నాడు. ఈ సంధిప్రకారం హంగరీని పూర్వపు సరిహద్దులకే పరిమితం చేశారు. హంగరీ 20కోట్ల డాలర్లు నష్టపరిహారం చెల్లించడానికి తన సైన్యాన్ని 65000 కు, విమానాలను 90 కి మించకుండా చేయడానికి ఒప్పుకున్నది. 1947 సెప్టెంబరు 15 న సంధి ఆమోదింప బడినది. తరవాత 90 రోజులలో హంగరీని ఖాళీ చేస్తామని రష్యను ఒప్పుకున్నారు. కాని ఆస్ట్రియాలో ఉన్న రష్యన్ ఆక్రమణసేనలతో రాకపోకల సంబంధం ఏర్పాటు చేయడానికి హంగరీలో కొన్ని రష్యన్ సేనలను ఉంచేట్లు ఒప్పందం జరిగింది.

క్రమంగా హంగరీలో కమ్యూనిస్టు ప్రాబల్యం అధికమైంది. కాని 1945 లో శాసన సభకు జరిగిన ఎన్నికలలో కమ్యూనిస్టులకు 70 స్థానాలు మాత్రమే వచ్చాయి. స్మాల్ హోల్డర్స్ పార్టీకి మొత్తం 405 స్థానాలలోను 245 వచ్చాయి. సోషల్ డెమొక్రాట్లకు 69, రైతుల పార్టీకి 23, లిబరల్ పార్టీకి 2 వచ్చాయి. 9 మంది స్మాల్ హోల్డర్లతో, నలుగురు కమ్యూనిస్టులు, నలుగురు సోషల్ డెమొక్రాట్లతో, ఒక రైతుల ప్రతినిధితో మిశ్రమ ప్రభుత్వం ఏర్పడింది.

స్మాల్ హోల్డర్స్ పార్టీకి చెందిన డా॥ జోల్టన్ టిల్డీ 1946 ఫిబ్రవరిలో హంగరీ అధ్యక్షుడయ్యాడు. క్రమంగా కమ్యూనిస్టులు ప్రభుత్వంలో తమ అధికారం బలీయం చేసుకున్నారు. భూమి సంస్కరణలను తీవ్ర పద్ధతిలో అమలు జరిపారు. భూస్వాముల అధికారాలను రద్దు చేశారు. బ్యాంకులను, ఇతర పరిశ్రమలను జాతీయం చేశారు. 1947 జూన్ 1 వ తేదీన స్మాల్ హోల్డర్ పార్టీకి చెందిన ప్రధాని ఫెరెంక్ నాజ్ దేశంనుండి పారిపోయాడు. తరవాత జనరల్ దిన్‌యెస్ ప్రధానిగా నియమితుడయ్యాడు. స్మాల్ హోల్డర్ పార్టీ నాయకత్వం కమ్యూనిస్టు అభిమానులచేతిలో పడింది. 1947 సెప్టెంబరు 1 వ జరిగిన ఎన్నికలలో కమ్యూనిస్టులకు 100, స్మాల్ హోల్డర్ పార్టీకి 68, సోషల్ డెమొక్రాట్లకు 67, జాతీయ కర్షక పక్షానికి 36 స్థానాలు వచ్చాయి. కాథలిక్ డెమొక్రాటిక్ పీపుల్స్ పార్టీకి 60, హంగేరియన్ ఇండిపెండెన్స్ (రష్యన్ వ్యతిరేక పక్షం) పార్టీకి 49, ఇండిపెండెంట్ డెమొక్రాటిక్ పార్టీకి 16, రాడికల్ పార్టీకి 6 స్థానాలు వచ్చాయి. 1948 జూన్‌లో కమ్యూనిస్టు, సోషలిస్టుపార్టీలు కమ్యూనిస్టు నాయకత్వాన యునైటెడ్ వర్కర్స్ పార్టీగా లీనమైనాయి. జూలైలో అధ్యక్షుడు డా॥ టిల్డీ రాజీనామా ఇచ్చాడు. యునైటెడ్ పార్టీ అధ్యక్షుడు ఎ. షకాసిట్స్ హంగరీ అధ్యక్షుడయ్యాడు. డిసెంబరులో జనరల్ దిన్‌యస్ స్థానంలో స్మాల్ హోల్డర్స్ పార్టీ నాయకుడు దోబీ ప్రధానిగా నియమితుడైనాడు.

1949 లో కార్డినల్ మిండ్‌జెంటీని దేశద్రోహ నేరం ఆరోపించి ప్రభుత్వం అరెస్టు చేసింది. ఇది పశ్చిమదేశాల్లో పెద్ద సంచలనం కలిగించినది.

1949 లో యునైటెడ్ వర్కర్స్ పార్టీ, మరికొన్ని పార్టీలు, సంఘాలు కలిసి నేషనల్ ఇండిపెండెన్స్ ఫ్రంట్ గా సంఘటితమయ్యాయి. 1949 మే 15 న జరిగిన ఎన్నికలలో ఈ ఫ్రంట్ ప్రతినిధులకు మాత్రమే పాల్గొననిచ్చారు. 1949 ఆగస్టులో ఎన్నిక అయిన పార్లమెంటు సోషలిస్టు రాజ్యాంగాన్ని ఆమోదించింది. హంగేరియన్ పీపుల్స్ రిపబ్లిక్ అని దేశానికి నామకరణం జరిగింది. పరిశ్రమలను జాతీయం చేయడం, వ్యవసాయాన్ని సమిష్టి క్షేత్రాలలో సాగించడం ఆ రాజ్యాంగ లక్ష్యం.

1953 మార్చిలో స్టాలిన్ చనిపోయినప్పటినుంచీ, రష్యాలోను, తూర్పు యూరప్ రాజ్యాలలోనూ పూర్వపు నియంతృత్వ పరిపాలన క్రమంగా సడలించబడుతూ వచ్చింది. ఈసంవత్సరం ప్రారంభంలో రష్యాలో 20 వ కమ్యూనిస్టు పార్టీ మహాసభ నియంతృత్వ విధానాన్ని ముఖ్యంగా స్టాలిన్ దురాగతాలను తీవ్రంగా ఖండించింది. ఈచర్యతో తూర్పు యూరప్ రాజ్యాలలో కొంత సంచలనం చెలరేగింది. అన్నిచోట్లా పాత స్టాలినిస్టు నాయకత్వాలు పోయి, కొత్త నాయకత్వాలు వచ్చాయి. యుగోస్లావియాపై స్టాలిన్ విధించిన ఆంక్షలు తొలగిపోయి, టిటో పరపతి పెరిగింది. సోషలిజం సాధించడానికి ఒక్కొక్క దేశంలో ఒక్కొక్క మార్గం అనుసరించడానికి వీలుందనే భావం బాహాటంగా ప్రచారమైంది. ఈ మార్పులన్నిటి ఫలితంగాను, హంగరీలో ప్రధాని నెహ్రూ చెప్పినట్లు జాతీయతా భావం బలీయమై, సమర్థమైన నాయకత్వం లేకపోవడం వలన హింసాత్మకంగా, అంతర్యుద్ధ రూపంలో బయల్పడినది. ★

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna at The Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1. Editor S. Sambhu Prasad.

